
జన్మభూమి ప్రారంభం



భీమిలి మండలం కాపులుప్పాడ సభలో అంగన్వాడీ ఉపాధ్యాయులకు సెల్‌ఫోన్లు అందజేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు. చిత్రంలో జన్మభూమి ప్రత్యేక అధికారిణి వై.వి.అనూరాధ కూడా వున్నారు

- గ్రామాల అభివృద్ధే ధ్యేయం
- కాపులుప్పాడ సభలో మంత్రి గంటా శ్రీనివాసరావు
- కొత్తగా మండలానికి 850 పింఛన్లు
- పేదలకు ఇళ్ల పట్టాల కోసం వైసీపీ, జనసేన నేతల డిమాండ్ - 6వ పేజీలో
- వేదిక వద్దకు వెళ్లేందుకు యత్నం

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



విశాఖ సిటీ
16
బుధవారం 3 జనవరి 2018

సీఎం రాక రేపు

విమానాశ్రయం నుంచి నేరుగా శ్రీకాకుళం జిల్లా పర్యటనకు చంద్రబాబు



- ఆ రోజు రాత్రి నగరంలో బస
- 5న నర్సీపట్నం మండలం ధర్మసాగరంలో జన్మభూమి సభకు హాజరు 6

శవాలపై కాసులు



చచ్చినా చావే

- కేజీహెచ్ మార్చురీలో డబ్బు పిశాచులు
- పోస్టుమార్టానికి రూ.4000 డిమాండ్
- వెంటనే అయిపోవాలనుకుంటే రూ.7000
- డాక్టర్, తోటీ.. ఎవరి వాటా వారిదే
- డబ్బివ్వకుంటే కావాలని జాప్యం
- మరుసటి రోజుకు వాయిదా
- నిరుపేదలనూ వదలని వైనం

(ఆంధ్రజ్యోతి-విశాఖపట్నం/మహారాణిపేట)

'శవ పంచనామా నిర్వహించాలంటే కనీసం రూ.4000 వరకు ఖర్చు అవుతుంది. వెంటనే రెడీ చేసుకుంటే ఇప్పుడు చేద్దాం. కాదు...కూడదు అంటే సమయం పడుతుంది. తరువాత మీ ఇష్టం. ప్యాకింగ్‌కు, వాహనంలో తీసుకువెళ్లేందుకు ఇంకొంచెం ఖర్చవుతుంది. అది కూడా రెడీ చేసుకోండి. మీరు ఓకే అంటే డాక్టర్ గారికి చెప్పి పంచనామాకు ఏర్పాట్లు చేస్తాం'

...ఇవీ కింగ్‌జార్జ్ ఆస్పత్రిలోని మార్చురీ వద్ద మృతుల కుటుంబాలకు వినిపించే మాటలు. వీటిని బట్టి మార్చురీలో జరిగే దందా ఇట్టే అర్థమవుతుంది. కాసులు చెల్లిస్తేనే... ఫోరెన్సిక్ విభాగంలోని వైద్యులు, సిబ్బంది కత్తి పడతారని, పోస్టుమార్టం నిర్వహిస్తారని ఆస్పత్రిలో బహిరంగంగానే చెప్పుకుంటుంటారు. ... మిగతా 14వ పేజీలో

డబ్బివ్వకుంటే మరుసటి రోజుకు వాయిదా



పోస్టుమార్టం చేయడానికి రూ.3500 అడిగారు. అంత డబ్బు చెల్లించలేమని అంటే సైలెంట్‌గా వెళ్లిపోయారు. మళ్లీ పోస్టుమార్టం పూర్తి చేయండి సార్ ఇప్పటికే చాలా సమయం అయిందని అడిగితే ఖాళీ లేదు....రేపు చేస్తామని చెప్పారు. తరువాత తోటీ దగ్గరకు వెళ్లి మాట్లాడితే డబ్బులు ఇవ్వాలని చెప్పాడు. డబ్బులు ఇస్తే వెంటనే పని పూర్తవుతుందన్నాడు. మా బంధువులు దగ్గర తీసుకుని వారికి చెల్లించాం. ఇంత దారుణంగా ఉంటే చావు కూడా మాలాంటి నిరుపేదలకు నరకంగానే కనిపిస్తోంది.

- టీవీ రమణ, పార్వతీపురం

ప్లేస్ తగ్గింది



- ఏయూలో తగ్గిన ప్లేస్‌మెంట్స్
- సాఫ్ట్‌వేర్ కంపెనీల ఆచితూచి నియామకాలు
- క్యాంపస్ ఇంటర్వ్యూలపై అంతర్జాతీయ ప్రభావం

... సెంటర్‌స్ప్రెడ్‌లో

మూగ బాలికపై అత్యాచారం

- ఘాతుకానికి పాల్పడ్డ బస్సు డ్రైవర్ ... మెయిన్‌లో



ఈ బస్సులోనే అత్యాచారానికి పాల్పడింది

హైస్కూలు హెచ్ఎంకు
దేహశుద్ధి 10

మధురవాడకు మహర్దశ

- 240 ఎకరాల్లో పర్యాటక ప్రాజెక్టు
- ఫైవ్ స్టార్ హోటల్, కన్వెన్షన్ సెంటర్
- మౌలిక సదుపాయాల అభివృద్ధి
- రిసార్ట్సు, గోల్ఫ్‌కోర్సు, హెలీప్యాడ్ ఏర్పాటు 14



వార్తలు



వామనావతారంలో అప్పన్న స్వామి


సింహాచలం, జనవరి 2: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు వరాహ లక్ష్మీనృసింహస్వామి భక్తులకు వామనావతారంలో దర్శనమిచ్చారు. వైకుంఠ ఏకాదశి నుంచి ప్రారంభమైన వార్షిక ఉత్సవాలైన రాపత్తు వేడుకల్లో భాగంగా మంగళవారం స్వామివారి ఉత్సవమూర్తి గోవింద రాజస్వామిని ఒక చేతిలో కమండలం, మరొక చేతిలో ఛత్రం ధరించిన వామనుడిగా అలంకరించిన తీరు భక్తులను మంత్రముగ్ధులను చేసింది. ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆస్థాన విద్వాంసుల సన్నాయి వాయిద్యాలు మోగుచుండగా, చతుర్వేదాల పారాయణల నడుమ సింహగిరి మాడవీధుల్లో ముత్యాల పల్లకిలో సాయంత్రం వైభవంగా తిరువీధి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరిపోడవునా పలువురు భక్తులు కర్పూర నీరాజనాలతో స్వామివారికి ఆహ్వానం పలికారు.

ఉత్తమ మహిళా టీచర్లకు అవార్డులు నేడు

విశాఖపట్నం, జనవరి 2, (ఆంధ్రజ్యోతి): సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని రాష్ట్రంలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదాన కార్యక్రమాన్ని బుధవారం ఉదయం పది గంటలకు ఏయూ స్నాతకోత్సవ మందిరంలో నిర్వహించనున్నట్టు సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి టి.శివరామ్‌ప్రసాద్ తెలిపారు. 13 జిల్లాల నుంచి ఉత్తమ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. సర్వశిక్షా అభియాన్ ప్రధాన కార్యాలయం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి మంత్రి గంటా శ్రీనివాసరావు హాజరవుతారని పేర్కొన్నారు.


ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన రేపు

విశాఖపట్నం, జనవరి 2, (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, తెగల కమిషన్ చైర్మన్ కారెం శివాజీ ఈ నెల నాలుగున విశాఖలో పర్యటించనున్నారు. ఆ రోజు ఉదయం పది నుంచి 11.30 గంటల వరకు సర్క్యూట్ హౌస్‌లో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్లు, ప్రతినిధుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారు. 11.30 నుంచి 12 గంటల వరకు పెందుర్తికి సంబంధించిన అట్రాసిటీ కేసులపై ఆర్డీవో, ఏసీపీతో చరించనున్నారు.



తెలుగులో పదవ తరగతి విద్యార్థులు వెనుకబాటు

- ఎన్‌సీఈఆర్‌టీ సర్వేలో తేటతెల్లం
- తల్లిదండ్రుల వైఖరే సమస్యకు ప్రధాన కారణం
- భాషా పండితుల కొరత
- ప్రాథమిక స్థాయి నుంచి దృష్టిసారించాలి
- పాఠశాలల్లో పీరియడ్‌లు పెంచాలి



అమ్మభాషపై అనాసక్తి!

భీమునిపట్నం (రూరల్), జనవరి 2: 'దేశభాషలందు తెలుగు లెస్స' అని అందరూ కీర్తిస్తుండగా పాఠశాలల్లో చాలామంది విద్యార్థులు తెలుగులో వెనుకబడుతున్నారన్న విషయం ఆందోళన కలిగి స్తోంది ఆంగ్లభాషపై తల్లిదండ్రులలో మోజు పెరిగిపోవడంతో ఎల్‌కెజీ నుంచి ఆంగ్ల మాధ్యమాల్లో తమ పిల్లలను చేర్పిస్తున్నారు మమ్మీ డాడీ అనే వారి పలకరింపులకు మురిసిపోతున్నారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా తెలుగుభాష పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విషయం అనేక సర్వేలలో వెల్లడైంది. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) రాష్ట్రంలో నిర్వహించిన సర్వేలో పదవ తరగతి విద్యార్థుల్లో అత్యధికులు తమ మాతృభాష తెలుగులోనే తక్కువ మార్కులు తెచ్చుకుంటున్నారన్న విషయం వెల్లడైంది. లెక్కలు, సైన్సు వంటి పాఠ్యాంశాలలో ఎక్కువ మార్కులు సంపాదిస్తుండగా తెలుగులో మాత్రం అత్తెసరు మార్కులను మాత్రమే సాధిస్తున్నారు ఈ విధంగా తక్కువ మార్కులు వచ్చే విద్యార్థుల శాతం పాఠశాలల్లో ఎక్కువగా ఉందన్న విషయం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన తెలుగు మహాసభల్లో కూడా ఎంతో మంది తెలుగుప్రాధాన్యతను నొక్కి చెప్పారు. ఈ నేపథ్యంలో అందరూ ప్రాథమిక స్థాయి నుంచి తెలుగు భాష పట్ల పట్టు సాధించడానికి ప్రయత్నాలు చేయవలసి ఉందని అంటున్నారు.

కారణాలు అనేకం

తెలుగు పట్ల విద్యార్థులకు తక్కువ మార్కులు రావడం వెనుక అనేక కారణాలు ఉన్నాయని విద్యావేత్తలు అంటున్నారు.

- చాలా పాఠశాలల్లో అన్ని సబ్జెక్టులకు ఇద్దరేసి ఉపాధ్యాయులు ఉండగా తెలుగుకు మాత్రం ఒక్కరే ఉంటున్నారు. ఈ ఉపాధ్యాయులు ఆరు నుంచి పది తరగతుల వరకు బోధించడం చాలా కష్టంగా ఉండటం వల్ల విద్యార్థులకు సరిగా అవగాహన కావడం లేదని అంటున్నారు
- తెలుగులో ఉపవాచకాలు, ఇతర కథలు గతంలో ఎక్కువగా ఉండేవి. ఇప్పుడు మారిన సిలబస్ ప్రకారం పాఠ్య పుస్తకంలో కనీసం నాలుగు పద్య భాగాలు ఖచ్చితంగా ఉంటున్నాయి. అంతే కాకుండా వ్యాకరణానికి సంబంధించిన ప్రశ్నలకే ఎక్కువ మార్కులు కేటాయించడం వల్ల వాటిని నేర్చుకోలేక విద్యార్థులు వెనుకబడుతున్నారు
- ఆరు, ఏడు తరగతులకు గ్రేడ్ 2 ఉపాధ్యాయులు ఉండేవారు అటువంటి వారికి పదోన్నతులు కల్పించడం వల్ల ఈ తరగతులకు బోధించేవారు కరువయ్యారు. ఈ తరగతులకు కూడా గ్రేడ్ వన్ తెలుగు పండితులే బోధిస్తున్నారు
- ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు లెక్కలు, ఇంగ్లీషు, సైన్సు వంటి సబ్జెక్టులకే ట్యూషన్లు పెట్టించుకుంటున్నారు. తెలుగుకు ఎందుకులే అనే నిర్లక్ష్యం కారణంగా కూడా ఈ సబ్జెక్టులో తక్కువ మార్కులు సంపాదిస్తున్నారు.
- ఆంగ్ల మాధ్యమం పాఠశాలల్లో తెలుగు ఉపాధ్యాయుల కొరత ఉండటం ఆ పాఠశాలల యాజమాన్యాలు తెలుగును ఒక సబ్జెక్టుగా కూడా చూడకపోవడం వల్ల వారిలో చాలామందికి తెలుగులో తక్కువ మార్కులు వస్తున్నాయి
- అధికారులు తనిఖీకి వచ్చిన సమయంలో లెక్కలు, ఆంగ్లం వంటి విషయాలలో మాత్రమే ప్రశ్నలు అడగడం వల్ల ఆ సబ్జెక్టులపై ఉపాధ్యాయులు ఎక్కువ దృష్టి పెడుతున్నారు ఈ కారణంగా కూడా తెలుగులో విద్యార్థులు వెనుకబడుతున్నారు
- ప్రాథమిక స్థాయి నుంచి తెలుగు మాతృభాష అనే విధంగా ఉపాధ్యాయులు కూడా నిర్లక్ష్యం వహించడదం వల్ల అత్తెసరు మార్కులతో పాసై ఉన్నత పాఠశాలల్లో చేరుతున్నారు. వీరి విషయంలో ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవడానికి ప్రయత్నాలు చేయడం లేదు.

తెలుగులో వెనుకబాటు



తెలుగుభాషలో చాలామంది విద్యార్థులు వెనుకబడుతున్నారు ముఖ్యంగా ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్న విద్యార్థులలో ఈ సంఖ్య ఎక్కువగా ఉంటోంది జిల్లాలో గత విద్యా సంవత్సరంలో ఉన్న 16 ఆంగ్ల మాధ్యమం పాఠశాలల్లో 2,432 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా వారిలో ఎక్కువమంది తెలుగులో తక్కువ మార్కులు సాధించారు. వారి మార్కుల జాబితాల్లో లెక్కల్లో ఎక్కువ మార్కులు లభించగా కింది స్థాయిలో తెలుగు, హిందీ ఉండటం విశేషం. ఈ పాఠశాలల్లో 14 మంది తెలుగు పరీక్షలో ఫెయిల్ అయిన విషయాన్ని విద్యాశాఖాధికారులు ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు. చిన్నతనం నుంచి విద్యార్థులు తెలుగు పట్ల నిర్లక్ష్యం వహించడం వల్ల ఈ పరిస్థితి ఎదురైందని తల్లిదండ్రులు కూడా అంగీకరిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల విషయానికి వస్తే 162 జిల్లా పరిషత్ పాఠశాలల్లో గత సంవత్సరం ఫలితాల్లో పాస్ అయిన విద్యార్థుల్లో అత్యధికులకు తెలుగులో రెండు, మూడవ స్థానంలో మార్కులు వచ్చాయి. పదిశాతం మంది విద్యార్థులు మాత్రం ఇతర సబ్జెక్టుల కన్నా తెలుగులో తక్కువ మార్కులు సాధించారని అధికారులు వెల్లడించారు ఎయిడెడ్ పాఠశాల్లో పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. విశాఖపట్నంలో ఉన్న రెండు ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులు మురికివాడలకు చెందినవారు కావడంతో వారికి తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండటం లేదు. వీరు తెలుగును పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల ఇక్కడ కూడా తెలుగులో అత్యల్పంగా ఫలితాలు వచ్చాయి.

వర్తమానం

తెలుగు పట్ల శ్రద్ధ చూపించాలి



ఉన్నత పాఠశాలల్లో తెలుగు కోసం విద్యార్థులతో సంబంధం లేకుండా ఇద్దరు తెలుగు పండితులను నియమించాలి. ఆరు, ఏడు తరగతులకు గ్రేడ్ టు పండితులను కొనసాగించాలి. గత సంవత్సరం వరకు చాలా పాఠశాలల్లో విద్యార్థులకు తగిన విధంగా తెలుగు ఉపాధ్యాయులు లేనందువల్ల ఫలితాలు సరిగా ఉండటం లేదు. రానున్న కాలంలో ఈ పరిస్థితి మెరుగుపరచడానికి అధికారులు ప్రయత్నాలు చేయాలి

-పి.రమాదేవి, తెలుగు పండితురాలు, జడ్‌పి హైస్కూల్, తాళ్లవలస (భీమిలి మండలం)

విద్యార్థులకు పద్యాలను నేర్పించాలి



ప్రతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గేయాలు, పద్యాలను నేర్పించాలి. గతంలో తెలుగు ఉపాధ్యాయులు వీటి మీద దృష్టి పెట్టేవారు. ముఖ్యంగా తెలుగులో మార్కులను సంపాదించి పెట్టే వ్యాకరణాన్ని నేర్పించాలి. పద్యాన్ని చదివించేటప్పుడు దానిని ఎక్కడ ఏ విధంగా చదవాలి వాటి అర్థాలు ఏమిటన్న విషయాలను కూడా తెలియజేస్తే విద్యార్థులు మరిచిపోకుండా గుర్తుంచుకుంటారు.

-ఎ.కల్యాణి, తెలుగుపండితురాలు, జడ్‌పి హైస్కూల్, బాపిరాజుతాళ్లవలస (పద్మనాభం మండలం)

తెలుగు పీరియడ్లు పెంచాలి



ప్రస్తుతం ఉన్నత పాఠశాలల్లో తెలుగు సబ్జెక్టుకు తక్కువ పీరియడ్లు కేటాయిస్తున్నారు. అది కూడా మధ్యాహ్నం పూట ఉండటం వల్ల చాలామంది విద్యార్థులు ఈ సబ్జెక్టును కాలక్షేప సబ్జెక్టుగా తీసుకుంటున్నారు. ఈ పరిస్థితిని మార్పు చేయాలి. తెలుగుకు సంబంధించి ఉదయం పూట మొదటి పీరియడ్‌ను కేటాయించాలి. తెలుగు ఉపాధ్యాయులకు పాఠశాలలో బోధనేతర పనులను వినియోగించకుండా భాషా బోధన పట్ల శ్రద్ధ వహించేలా చూడాలి.

-వి.శారద, తెలుగు పండితురాలు (అనకాపల్లి)

విద్యార్థుల్లో ఆసక్తి కలిగించాలి



తెలుగుకు ఇటీవల కాలంలో ఎంతో ప్రాధాన్యం పెరిగింది. ప్రభుత్వపరంగా పాఠశాలల్లో తెలుగుసదస్సులు, పద్యపఠనాలు కవితా గోష్ఠులను ఏర్పాటు చేయాలి. తెలుగు భాషకు ఉన్న మాధుర్యాన్ని పండితులను రప్పించి విద్యార్థులకు తెలియజేయాలి. ఈ భాష అవసరం లేదని పాసైతే చాలని అనుకునే విద్యార్థుల మనస్తత్వాలను మార్చాల్సి ఉంది.

-పి.సూరిబాబు, తెలుగునాడు ఉపాధ్యాయసంఘం రాష్ట్ర కార్యదర్శి, జడ్‌పీ హైస్కూల్, శిర్లపాలెం (ఆనందపురం మండలం)

పదవ తరగతి విద్యార్థులపై దృష్టి



టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. తరగతుల వారీగా హెచ్‌ఎంలు బాధ్యత వహించి తెలుగులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులను నిర్వహించాలి. ఇతర సబ్జెక్టుల మాదిరిగా తెలుగు కోసం కూడా ఉపాధ్యాయుల ద్వారా ప్రత్యేక తరగతులను రోజూ ఏర్పాటు చేస్తే మంచి ఫలితాలను సాధించవచ్చు.

-డి.శ్రీనివాసరావు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, జడ్‌పీ హైస్కూల్, ముసిడిపల్లి (దేవరాపల్లి మండలం)

ఎంసీఐ రద్దుపై వైద్యుల నిరసన

మహారాణిపేట: జనవరి 2: నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు ఇండియన్ మెడికల్ ఆసోషియేషన్ వైద్యుల సంఘం తాత్కాలిక అధ్యక్షుడు ఎంవీ విజయ శేఖర్ తెలిపారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేస్తూ నేషనల్ మెడికల్ కమిషన్ ఏర్పాటు చేయనుంది. దీనిని కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ కేజీహెచ్ ఆస్పత్రిలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య విద్యార్థులు అందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయశేఖర్ మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్ పేరుతో కౌన్సిల్ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. 25 మంది సభ్యులు గల ఈ కౌన్సిల్‌లో కేవలం ఐదుగురు మాత్రమే వైద్యులు ఉంటారని, మిగిలిన వారు వైద్యవృత్తితో సంబంధం లేని బ్యూరోక్రాట్‌లు ఉంటారని తెలిపారు.

అంతేకాకుండా హోమియాపతి, ఆయుర్వేదం చికిత్సలు అందిస్తున్న వైద్యులకు సైతం బ్రిడ్జి కోర్సులను ఏర్పాటు చేసి ఇంగ్లీషు వైద్యం చేసేందుకు అనుమతులను ఇవ్వటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. అంతేకాకుండా మన దేశంలో మెడిసిన్ ఎంట్రెన్స్ పరీక్ష రాసి ఐదేళ్ల పాటు వైద్యవిద్యను అభ్యసించిన వైద్యులకు మరలా ఎగ్జిట్ పరీక్షను నిర్వహించిన అనంతరం వృత్తి చేయటానికి అనుమతి ఇస్తామన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఎన్ఎంసీ కౌన్సిల్ విధానాల ద్వారా వైద్య విద్య కళాశాలలో 60 శాతాని కి పైగా సీట్లు యాజమన్య కోటా కింద చేరనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యుల సంఘం, నర్సింగ్‌హోమ్ ఆసోషియెషన్ , జూనియర్ డాక్టర్ల ప్రతినిధులు పీపి రమణి, , పి జగదీష్ ప్రసాద్, పి వి రామారావు.. ఎంఎస్ శర్మ, కృష్ణ సాయి తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న వైద్యాధికారులు

ఎంసీఐ రద్దు పేదలకు నష్టం

▸▸ ప్రభుత్వ వైద్యుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిడకాల

విశాఖపట్నం, జనవరి 2(ఆంధ్రజ్యోతి) : మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసీఐ)ని రద్దు చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిడకాల శ్యామ్‌సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటువంటి చర్యల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లును ప్రజాప్రతినిధులంతా వ్యతిరేకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ.57.85 లక్షలు


హుండీలు లెక్కిస్తున్న స్వచ్ఛంద సేవకులు

సింహాచలం, జనవరి 2: ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్యదైవం సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామికి గత పదమూడు రోజుల్లో భక్తులు హుండీలలో సమర్పించిన కానుకల ద్వారా సుమారు రూ.57.85 లక్షల ఆదాయం సమకూరింది. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కోడూరి రామచంద్రమోహన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఆలయ బేడామండపంలో కట్టుదిట్టమైన ఎస్పీఎఫ్ భద్రత నడుమ హుండీల లెక్కింపు చేపట్టారు. స్వామివారి ఖజానాకు రూ.57,8 5,753లు నగదుతోపాటు 24గ్రాముల 180మిల్లీగ్రాముల స్వర్ణ, 3 కిలోల 480గ్రాముల రజత ఆభరణాలు, కొన్ని విదేశీ కరెన్సీ, ఇత్తడి గంటలు, తాళాలు లభించాయి. పెద్దనోట్లు రద్దయి ఏడాది దాటినా నేటికీ రద్దయిన రూ.1000లు, రూ.500లు హుండీల లెక్కింపులో లభిస్తుండటం పట్ల దేవస్థానం అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆ విధంగా హుండీల భక్తులు సమర్పించిన రద్దైన పాత పెద్ద నోట్లు సుమారు రూ.25లక్షలు విలువచేసే కరెన్సీ వృథాగా పడి ఉంది.ఏఈవోలు ఎంవీ కృష్ణమాచార్యులు, ఆర్‌వీవీఎస్ ప్రసాద్, కెకె రాఘవకుమార్, వై.శ్రీనివాసరావు, విభాగాల పర్యవేక్షణాధికారులు, శ్రీవారి సేవ, శ్రీహరి సేవా సత్‌సంఘ్ స్వచ్ఛంద సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇథియోపియా వర్సిటీకి
గీతం మేధో సహకారం


ఎంఓయూ కుదుర్చుకుంటున్న గీతం, ఇథియోపియా వర్సిటీ ప్రతినిధులు

సాగర్‌నగర్. జనవరి 2: ఇథియోపియాలోని ప్రభుత్వ రంగంలో నూతనంగా ఏర్పాటైన వకేమో విశ్వవిద్యాలయం, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మేథో సహకారాన్ని కోరుతూ మంగళవారం అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసింది. గీతం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎంఎస్ ప్రసాదరావు సమక్షంలో వకేమో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు (అకడమిక్ వ్యవహారాలు) డాక్టర్ అడెన్‌హైల్, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎం.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ దేశంలో అత్యుత్తమ శ్రేణి విశ్వవిద్యాలయంగా గీతం గుర్తింపు సాధించిందని వివరించారు. ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, సైన్స్ , లా కోర్సులతోపాటు అంతర్జాతీయ వాణిజ్యం , మేనేజ్‌మెంట్ అంశాలపై 140కి పైగా కోర్సులు నిర్వహిస్తున్నామన్నారు. వకేమో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ అడెన్‌హైల్ మాట్లాడుతూ వివిధ దేశాలకు చెందిన 17వందల మంది విద్యార్థులు తమ వద్ద వృత్తి విద్యలు అభ్యసిస్తున్నారని , గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న కోర్సులలోని ఉన్నత ప్రమాణాలు పరిశీలించి అవగాహన ఒప్పందానికి ముందుకు వచ్చామన్నారు. గీతం ప్రొవైస్-చాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, గీతం అంతర్జాతీయ వ్యవహారాల విభాగం డైరెక్టర్ కెపి.కిషన్ తదితరులు పాల్గొన్నారు.

కప్పస్తంభ ఆదాయం రూ.7.75 లక్షలు

సింహాచలం, జనవరి 2: వరాహలక్ష్మీ నృసింహస్వామి ఖజానాకు భక్తులు కోరిన కోరికలు తీర్చు కప్పస్తంభ ఆలింగనాలు ద్వారా గడచిన డిసెంబరు నెలలోరూ.7.75 లక్షల ఆదాయం సమకూరింది

రాతి స్తంభం కిందభాగాన ప్రతిష్ఠించిన సంతానగోపాల యంత్ర ప్రభావంతో భక్తులు కోరిన కోరికలు తప్పక తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అప్పన్న దర్శనం చేసుకున్న వారిలో సుమారు 75 శాతం మంది పైగా కప్పస్తంభ ఆలింగనాలు చేసుకోవటం పరిపాటి.

బాలికలకు పండ్లు పంపిణీ

భీమునిపట్నం (రూరల్), జనవరి 2: మజ్జివలస జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయిని విజయకుమారి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు మంగళవారం పండ్లు పంపిణీ చేశారు.



హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

▸ మురుగునీటి ప్రవాహానికి ఆటంకం

పీఎంపాలెం దరి తారకరామ నగర్ కాలనీ డ్రైనేజీలో మురుగు నిలిచిపోయింది. అవుట్‌లెట్ లేకపోవడంతో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీరు దిగువకు వెళ్లడం లేదు. నెలల తరబడి నిలిచి పోవడం వల్ల తీవ్ర దుర్గంధం వెదజల్లడమే కాకుండా దోమల వ్యాప్తితో రోగాలబారిన పడుతున్నాం. డ్రైనేజీల్లో మురుగు నిలవకుండా తగిన విధంగా అవుట్ లెట్‌లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

-రామ్‌కుమార్, తారక రామనగర్

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

కైజాలా యాప్‌పై అవగాహన

సాగర్‌నగర్, జనవరి 2: కైజాలా యాప్‌పై ఆరో వార్డులోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం అవగాహన ససదస్సు జరిగింది. పార్టీ కార్యకర్తలకు , నాయకులకు టీడీపీ ఆరోవార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి గోపీ యాప్ డౌన్‌లోడ్ చేశారు. కైజాలా యాప్ ద్వారా ప్రతి ఒక్కరూ అధిష్ఠానంతో నేరుగా సంప్రతించవచ్చునన్నారు.ఈయాప్ పార్టీ బలోపేతానికి పార్టీ ప్రజలకు మరింత చేరువ అవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.కార్యక్రమంలో ఆరోవార్డు మహిళా అధ్యక్షురాలు పుష్పలత, మంగాదేవి, ఎల్లయ్యరెడ్డి, బి.దొరబాబు, లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభం

తగరపువలస, జనవరి 2: అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగంలోవిద్యార్థుల నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి మూడురోజుల శిక్షణ శిబిరం మంగళవారం ప్రారంభమైంది ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఐజీటీఈ విద్యార్థి విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నారు.

సినిమా గైడ్

తగరపువలస
తాతా : మళ్లీ రావా
చిట్టివలస
సప్తగిరి: ఎంసీఏ
గణేష్: హలో
మధురవాడ
దుర్గాదేవి: ఎంసీఏ

భక్తి,శ్రద్ధలతో గంగమ్మ తల్లి ఉత్సవం

భీమునిపట్నం, జనవరి 2: ఎగువపేట గ్రామాభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి ఉత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. మత్స్యకారుల ఆరాధ్యదేవత పోలమాంబ అమ్మవారి సతకంపట్టు వద్ద పూజలు చేసి మత్స్యకార మహిళలు పసుపు, కుంకుమ, పాలు కలిపిన మిశ్రమంతో కూడిన కలశాలతో ఊరేగింపు చేశారు. ఆ సంఘం అధ్యక్షుడు గంటా నూకరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్సింగరావు, కార్యదర్శి వాసుపల్లి కొండబాబు, గ్రామపెద్ద వాసుపల్లి గరగయ్య ఆధ్వర్యంలో ఈ ఉత్సవం జరిగింది. సన్నాయిమేళాలతో కలశాలను మహిళలు తోడ్కొని పట్టణ పురవీధుల మీదుగా తీరంలో వున్న పోలమాంబ ఆలయానికి చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు చేసిన తర్వాత సముద్రంలో కలశాదిషేకం చేశారు. సునామీ, హుద్‌హుద్ లాంటి ప్రకృతి విపత్తులతో తమ బతుకులకు ఏ విధమైన విఘాతం ఏర్పడకుండా సముద్రంలో మత్స్యసంపద అధికంగా ఉత్పత్తిజరిగి, వేటకు వెళ్లిన ప్రతి మత్స్యకారుడికి వలనిండా వేట సంపదతో తీరంచేరేలా దయచూపువమ్మ...గంగమ్మ తల్లి అని వేడుకున్నారు. కార్యక్రమంలో మత్స్యకార నాయకులు వాసుపల్లి గరగయ్య, మారుపల్లి అప్పన్న, మూగి నూకరాజు, వాసుపల్లి చిట్టిబాబు, గంటా ఎల్లయ్య, అల్లిపిల్లి అప్పన్న, అల్లిపిల్లి గురువులు, పుక్కళ్ల అమ్మోరు, వాసుపల్లి మహేష్, శీరం గురుమూర్తి, చింతకాయల రాజు, పుక్కళ్ల అమర్, వాసుపల్లి కొండ, కారి రాము, వాసుపల్లి ఎల్లాజీ, మత్స్యకార మహిళలు పాల్గొన్నారు.


కలశాలతో ఊరేగింపుగా బయలుదేరిన మత్స్యకార మహిళలు

10, 11 తేదీలలో 'జన్మభూమి-మా ఊరు'

ఎండాడ, జనవరి 2: జీవీఎంసీ ఆరో వార్డు పరిధిలో 10, 11 తేదీల్లో జోన్ -1 కమిషనర్ ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీడీపీ ఆరో వార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి గోపీ తెలిపారు. 10న ఎండాడ రామాలయం ప్రాంతంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని, అదే విధంగా మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పెదరుషికొండ పోలమాంబ ఆలయ ప్రాంతంలో జరుగుతుందని తెలిపారు. 11వ తేదీన సాగర్‌నగర్ జీవీఎంసీ కార్యాలయ ప్రాంగణంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందన్నారు. వార్డు పరిధిలోని రేషన్ డిపో నంబర్ 411లో 38, 412లో 87, 413లో 157, 559లో 04 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. సుమారు 160 మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయని వివరించారు. వార్డులోని ఏదైనా సమస్యను జన్మభూమి కార్యక్రమంలో అధికారులు పరిష్కరిస్తారని చెప్పారు.

భీమిలిలో జన్మభూమి వార్డు సభల వివరాలు

భీమునిపట్నం , జనవరి 2:: జీవీఎంసీ భీమిలి జోన్‌లో ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు వార్డుల వారీగా సభలను నిర్వహిస్తున్నట్టు జోనల్ కమిషనరు బి.సన్యాసినాయుడు మంగళవారం తెలిపారు. 3వ తేదీన 1, 2, 13, 14 వార్డులు., 4న 3, 4, 15, 16 వార్డులు, 5న 5, 6, 17, 18 వార్డులు, 6న 7, 8, 19, 20 వార్డులు, 8న 9, 10, 21, 22 వార్డులు, 9న 11, 12, 23, 24 వార్డులు, 10న 25, 26, 27, 28 వార్డులలో సభలు జరుగుతాయన్నారు. రోజూ ఉదయం 10 నుంచి 12 గంటలవరకూ, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకూ ఈ సభలు జరుగుతాయన్నారు. ఈ గ్రామసభలు జోనల్ కమిషనరు బి.సన్యాసినాయుడు, పబ్లిక్‌వర్క్స్ ఈఈ వెంకటరావుల ఆధ్వర్యంలో రెండు టీమ్‌లు నిర్వహిస్తాయని చెప్పారు. ఈమేరకు మంగళవారం జోనల్ కార్యాలయంలో జడ్సీ సన్యాసినాయుడు వివిధ విభాగాల అధికారులతో జన్మభూమి సభల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. యూసీడీ టీపీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మురుగునీటి శుద్ధి యంత్రానికి మరమ్మతులు చేపట్టాలి

కొమ్మాది, జనవరి 2: జీవీఎంసీ నాలుగో వార్డు పరిధి కే3 కాలనీలో ఆరు నెలలుగా మురుగునీటి శుద్ధి యంత్రం పనిచేయకపోవడంతో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, దుర్గంధంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ మేరకు వారు వైసీపీ ఎస్సీ సెల్ నాయకుడు సియాద్రి కనకరాజు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ నేతలు మురుగునీటి శుద్ధి యంత్రాన్ని మంగళవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవీఎంసీకి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదన్నారు. అధికారులు వచ్చి వెళ్తున్నారు తప్ప సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించకపోతే జీవీఎంసీ ముందు ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో వాండ్రాసి వెంకట అప్పారావు, శ్రీను, రమణ, కె.లీలావతి, దేవా, వర్మ తదితరులు పాల్గొన్నారు.


మురుగునీటి శుద్ధి యంత్రాన్ని పరిశీలిస్తున్న వైసీపీ నేతలు

భూ ఆక్రమణలపై క్షేత్రస్థాయి పరిశీలన

కొమ్మాది, జనవరి 2: గ్రామంలోని సర్వేనంబర్ 159/3లో రెండు ఎకరాల 70 సెంట్లకు సంబంధించిన భూమికి గతంలో ఇచ్చిన డీ పట్టా రద్దు అయిందని, ఈ భూమిలో ఆక్రమణలు కొనసాగుతున్నాయని పత్రికల్లో కథనాలు రావడంతో అధికారులు స్పందించారు.

విశాఖ రూరల్ తహసీల్దార్ భాస్కరరెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐ ఎస్వినీ మంగళవారం వివాదాస్పద స్థలాన్ని సందర్శించి క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. స్థలం భౌగోళిక స్వరూపం, వాస్తవ పరిస్థితి తదితర వివరాలతో నివేదిక తయారు చేసి కలెక్టర్‌కు సమర్పిస్తామని తెలిపారు.


రికార్డులు పరిశీలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

సంక్షిప్తం

నేటి నుంచి రఘు కళాశాలలో క్రికెట్ టోర్నీ

భీమునిపట్నం (రూరల్), జనవరి 2: రఘు ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో బుధవారం నుంచి అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ టోర్నమెంట్ (పురుషులు)నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రతినిధులు తెలిపారు. ఉదయం 9 గంటలకు ఈ టోర్నీని మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభిస్తారని చెప్పారు.

'నాయీబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి'

తగరపువలస, జనవరి 2: నాయీబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని వెంకటేశ్వర మెట్ట వద్ద మంగళవారం జరిగిన సమావేశంలో సభ్యులు తీర్మానించారు. గతంలో అమలు చేసిన ఆదరణ పథకాన్ని పునరుద్ధరించాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా చిప్పాడ సూర్యనారాయణ, అధ్యక్షుడిగా చిప్పాడ శంకరరావు, ఉపాధ్యక్షుడిగా సీతారపు పైడిరాజు, ప్రధాన కార్యదర్శిగా అలుగోలు సూర్యప్రకాశరావు, కోశాధికారిగా చిప్పాడ అప్పలసూరి ఎన్నికయ్యారు వీరితో పాటు కార్యవర్గసభ్యులుగా మరో ఎనిమిది మందిని ఎన్నుకున్నారు.

5న ముగియనున్న చేనేత వస్త్ర మేళా


స్టాల్ వద్ద కొనుగోలుదారులు

మధురవాడ, జనవరి 2: పర్యాటక కేంద్రం మధురవాడ శిల్పారామంలో గత నెల 22న ప్రారంభమైన అఖిలభారత చేనేత వస్త్ర మేళా 5వ తేదీతో ముగియనుంది.ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులు నేసిన పట్టుచీరలు మహిళలను ఆకట్టుకుంటున్నాయి. మనరాష్ట్రంలోని ఉప్పాడ పట్టు , కాటన్ చీరలు, బెనారస్ పట్టుచీరలు, ఉత్తరప్రదేశ్‌కు చెందిన చేనేతకళాకారులు నేసిన పైజామా, కుర్తాలు, చందేరీ, కరీనా తదితర చీరలు వందలాది రకాలు ఆకర్షణీయమైన రంగుల్లో ప్రదర్శిస్తున్నారు. వీటితో పాటు దుపట్టాలు, కాటన్ బెడ్‌షీట్లు, నైటీలు, అద్దకం చీరలు విక్రయిస్తున్నారు.

'జన్మభూమి'పై అవగాహన సదస్సు

భీమునిపట్నం (రూరల్), జనవరి 2: మజ్జిపేటలో 6వ తేదీ నుంచి నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమంలో ఏయే సమస్యలు తీసుకురావాలన్న విషయమై జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో పాఠశాల సమస్యలను ఆ రోజున జరిగే కార్యక్రమం దృష్టికి తీసుకు రావాలని నిర్ణయించారు.

అగ్నిప్రమాద బాధితుడికి బియ్యం పంపిణీ

భీమునిపట్నం (రూరల్), జనవరి 2: మండలం లక్ష్మీపురంలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కాళ్ల సన్యాసి కుటుంబానికి గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి సంక్షేమసేవా సంఘం అధ్యక్షుడు గాడు తాతినాయుడు మంగళవారం బియ్యం పంపిణీ చేశారు.





రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం



ప్రతిజ్ఞ చేయిస్తున్న జడ్జీ సత్యవేణి



బోనిలో రేషన్‌కార్డులు అందిస్తున్న



కొయ్యపేటలో సామూహిక సీమంతాలు

'జన్మభూమి-మా ఊరు'తో గ్రామ ప్రగతి

›› మంత్రి గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, జనవరి 2: గ్రామాలు అభివృద్ధి బాటలో పయనింపజేయాలన్న ప్రదానోద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని భీమిలి ఎమ్మెల్యే, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని కాపులుప్పాడలో 5వ విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

మధురవాడ, జనవరి 2: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీసీసెల్ నగర అధ్యక్షుడు పోతిన వెంకటరావు కోరారు. జీవీఎంసీ 5 వ వార్డు పరిధిలోని మారికివలస కల్యాణ మండపంలో మంగళవారం 5వ విడత జన్మభూమి-మాఊరు గ్రామ సభను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. పార్టీ 5 వార్డు అధ్యక్షుడు పిళ్లా నరసింగరావు మాట్లాడుతూ మధురవాడ పరిసరాల్లో అందరికీ సంక్షేమ పథకాలు అమలు జరిగేలా పార్టీ కార్యకర్తలు, నాయకులు చూడాలన్నారు.వీటిపై ప్రజలకు అవగాహన కలిగించే భాధ్యత కార్యకర్తలుపై ఉందన్నారు.గ్రామ సభలో జోన్‌వన్ కమిషనర్ సత్యవేణి జన్మభూమి ప్రతిజ్ఞను చదివి వినిపించారు.ప్రభుత్వ పథకాలను ఆమె వివరించారు.మూడు స్వయం సహాయక బృందాలకు రూ.30 వేలు చొప్పున రివాల్వింగ్ ఫండ్‌ను అందించారు. 428 మందికి రేషన్‌కార్డులు, 479 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్లు ఈ ఏడాది మార్చి నుంచి విడుదల అవుతాయని అధికారులు తెలిపారు.పింఛన్ల ధ్రువ పత్రాలను టీడీపీ 5వ వార్డు అధ్యక్షుడు పిళ్లా నరసింగరావు అందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పిళ్లా వెంకటరావు, వాండ్రాసి అప్పలరాజు, నాగోతి శివాజీ, కానూరి అచ్యుతరావు,నాగోతి సూర్యప్రకాశరావు, జన్మభూమి కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే..

ఆనందపురం, జనవరి 2: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నారని రాష్ట్ర గిడ్డంగులశాఖ డైరెక్టరు బి.మణిశంకరనాయుడు అన్నారు. మండలంలోని పెద్దిపాలెం, ముకుందపురం, బోని పంచాయతీలలో మంగళవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. బోని గ్రామంలో ఎంపీడీవో బి.అరుణశ్రీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పంచాయతీలో 8 కొత్త రేషన్‌కార్డులు మంజూరుకాగా వాటిని లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో భీమిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు, ఆనందపురం సహకార సంఘం అధ్యక్షుడు పాండ్రంకి అప్పారావు, సర్పంచ్ సురాల సత్యవరప్రసాదరావు, ఎంపీటీసీ సభ్యుడు బోని అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దిపాలెంలో జరిగిన గ్రామసభలో ఎండోమెంట్ కమిషనర్ వై.వి.అనురాధ, జాయింట్ కలెక్టర్-2 సిరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని సభ దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన తహసీల్దార్ కె.ఈశ్వరరావు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు కేటాయింపుకు ప్రభుత్వ స్థలం లేదని మచ్చవానిపాలెం సర్వే నంబరు 7లో వున్న ప్రభుత్వ స్థలంలో స్థలాలు కేటాయింపునకు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కొత్తగా మంజూరైన 12 రేషన్‌కార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చెన్నా వరలక్ష్మి, వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, మాజీ మండలాధ్యక్షుడు కోరాడ రాజబాబు, సర్పంచ్ మరుపిళ్ల పద్మజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ముకుందపురంలో పంచాయతీ విస్తరణాధికారి రమణయ్య ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలో ఆరుగురికి పట్టాదారు పాసుపుస్తకాలు, నలుగురికి రేషన్ కార్డులు అందజేశారు.

సాగర్‌నగర్, జనవరి 2 : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ ఆరో వార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి గోపీ కోరారు. సాగర్‌నగర్ జీవీఎంసీ కార్యాలయంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు జీవీఎంసీ యూసీడీ విభాగం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పార్టీ నేతలు బి.దొరబాబు, శతపతి మంగాదేవి, మహిళలు పాల్గొన్నారు.

గ్రామసభల్లో సమస్యలపై ఫిర్యాదు

పద్మనాభం, జనవరి2: మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మన ఊరు గ్రామ సభల్లో ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు చేశారు. నేరేళ్లవలస పంచాయతీలోని కొయ్యపేట, ఎస్సీ కాలనీలలో ఏడాదిగా తాగునీరు సరఫరా కావడంలేదని స్థానిక పంచాయతీ అధికారులపై ప్రజలు జన్మభూమి గ్రామసభ వేదికగా అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఎంపీపీ కె.పద్మ, జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు స్పందిస్తూ తక్షణమే మంచినీటి పథకానికి మరమ్మతులు చేయించి తాగునీరు సరఫరా చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. బి.ఆర్ తాళ్లవలసలో 72 మందికి పింఛన్లు మంజూరు కాగా 22మంది పింఛన్లను నిలిపేశారని పలువురు వృద్ధులు, వితంతువులు జన్మభూమి సభలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

దీనిపై తహసీల్దారు కె. రమాదేవి స్పందిస్తూ అర్హులైన వారి పింఛన్లు పునరుద్ధరిస్తామన్నారు. రేవిడిలో శ్మశాన వాటిక, కల్యాణపమండపం మంజూరు చేయాలని అధికారులను కోరారు.

అనంతరం చంద్రన్న బీమా బాండ్లు, రేషను కార్డులను పంపిణీ చేశారు. కొయ్యపేట, బి.తాళ్లవలసల్లో సామూహిక సీమంతాలు నిర్వహించారు.ఈసమావేశాల్లో ప్రత్యేకాధికారి డి.నాగేశ్వరరావు, ఎంపీపీ కె.పద్మ, జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, ఎంపీడీవో సీహెచ్ నిర్మలాదేవి, ఏఈ(పీఆర్) కె.ఉమామహేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్, తెలుగుమహిళ జిల్లా అధ్యక్షురాలు కె.లీలావతి, సర్పంచ్‌లు ఎన్.అప్పలరాజు, సిహెచ్ శ్రీను, పి.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ,ధర్మాదాయ శాఖ ఆధీనంలో సప్త రుషీశ్వరాలయం



సప్త రుషీశ్వరాలయం ప్రాంగణంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్న అధికారులు

సాగర్‌నగర్, జనవరి 2: రుషికొండ సప్త రుషీశ్వరాలయాన్ని దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంగళవారం తమ ఆధీనంలోకి తీసుకుంది. ధూప, దీప నైవేద్యాలకు నోచుకోని ఈఆలయాన్ని సంకల సిద్ధి యోగి బాబ్జీ అభివృద్ధిపరిచారని స్థానికులు తెలిపారు. రుషికొండ సర్వే నంబర్ 62/1, 62/2 లో మూడు ఎకరాల రెండు సెంట్ల భూమిలో వున్న ఆలయం, ప్రాంగణాన్ని ఆశాఖ ఆధీనంలోకి తీసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసింది. ఆలయంలో వున్న హుండీలకు సీల్ వేశారు. ఇకపై ధూప, దీప ఆరాధనలు దేవదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతాయని ఆశాఖ అధికారులు ఎ.వి.ఎస్ భానురాజా, ఎన్.సుజాత, ఎం.శ్రీధర్ తెలిపారు. వీఆర్వో సూర్యానారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామకంఠంపై హక్కులను పునరుద్ధరించాలి

సింహాచలం, జనవరి2: పంచగ్రామాలలో ఒకటైన అడివివరం గ్రామ ప్రజలకు గ్రామకంఠంపై గతంలో మాదిరిగా హక్కులను పునరుద్ధరించాలని కోరుతూ విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు పార్టీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ సారధ్యంలో నేతలు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. గ్రామకంఠంపై దేవస్థానానికి రెవెన్యూ అధికారులు పట్టా ఇవ్వడంతో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్‌కు వివరించామని నేతలు తెలిపారు. సమస్య పట్ల కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలో ఉన్నతాధికారులతో కూడిన కమిటీని నియమించి సమస్య పరిష్కారానికి చొరవచూపుతామని హామీ ఇచ్చారని నేతలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీడీపీ 72వ వార్డు అధ్యక్షుడు పి.వి. నరసింహం, నగర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి లండ శ్రీను తదితరులు ఉన్నారు.

జన్మభూమిపై గ్రామాల్లో అవగాహన

భీమునిపట్నం, జనవరి 2: ప్రభుత్వం మంగళవారం నుంచి ప్రారంభించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంపై భీమిలి ప్రభుత్వ ఎస్‌వీఎల్‌ఎన్‌ఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు గొల్లలపాలెం, కృష్ణాకాలనీల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.గ్లోరిదయాకుమారి, లెక్చరర్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, అంగన్‌వాడీ టీచరు పాల్గొన్నారు.

వార్తలు

దక్షిణ మండల క్రికెట్ పోటీలకు గీతం జట్టు ఎంపిక

సాగర్‌నగర్, జనవరి 2: దక్షిణాది రాష్ట్రాలలోని విశ్వవిద్యాలయాలకు 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న దక్షిణ మండల అంతర విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలలో పాల్గొనే గీతం జట్టును ఎంపిక చేసినట్లు గీతం స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు.ఎం.అయూష్, బిచంద్రశేఖర్, పి.రోహిత్ వికాస్, పి.గణేష్, వి.హిమాంశురావు, డీఎస్ఎన్‌కళ్యాణ్, ఎం.ఎన్‌నేతాజీరెడ్డి, కె.అభిజీత్, ఎస్‌విఎస్ గంగాధర్, పి.విజయసాగర్, ఆర్‌.కె.గుణచంద్ర, డి.సోమిందర్‌రెడ్డి, ఎన్.డి.కుమార్ రెడ్డి, పి.నవీన్‌కుమార్, జి.బి.శాయి ప్రసాంత్‌లు జట్టుసభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

అప్పన్న ఆలయంలో పౌర్ణమి ప్రదక్షిణలు



ఆలయ ప్రదక్షిణల్లో భక్తులు

సింహాచలం, జనవరి1: వరాహలక్ష్మీనృసింహస్వామి ఆలయం చుట్టూ మంగళవారం పలువురు భక్తులు పౌర్ణమి ప్రదక్షిణలు చేశారు. వేకువజాము సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాత ఆరాధనల వేళ భక్తులను ఆలయ పౌర్ణమి ప్రదక్షిణలకు అనుమతించారు. ప్రదక్షిణల అనంతరం వేలాది మంది భక్తులు అప్పన్న స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మధురవాడ, జనవరి 2: వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని బీసీ సెల్ నగర అధ్యక్షుడు పోతిన వెంకటరావు కోరారు. ఏపీ బీసీ సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కార్యవర్గం రూపొందించిన నూతన సంవత్సరం 2018 క్యాలెండర్‌ను మంగళవారం ఆయన మధురవాడలో ఆవిష్కరించారు.

కార్యక్రమంలో సంఘం ఉత్తరాంధ్ర కన్వీనర్ మల్లువలస జగదీశ్వరరావు, పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన

వన్‌టౌన్, జనవరి 2: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజను నిర్వహించారు.

ఈ సందర్భంగా అ మ్మవారికి అష్టదళాలు కలిగిన 108 స్వర్ణ పుష్పాలతో పూజ నిర్వహించారు. ఈ పూజలో ఆరుగురు ఉభయదాతలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గంటా శ్రీనివాసరావు


గ్రామసభకు హాజరైన జనం


పోలీసులతో వైసీపీ, జనసేన కార్యకర్తల వాగ్వాదం

గ్రామాల అభివృద్ధికే జన్మభూమి

» సంక్షేమ పథకాలకు ఏటా రూ.65 వేల కోట్లు
» మంత్రి గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, జనవరి 2 : రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనింపజేయాలన్న ధ్యేయంతోనే ప్రభుత్వం జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కాపులుప్పాడలో ఐదో విడత జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామాల్లో సమస్యలు ఎప్పటికపుడు పరిష్కారమై, ప్రజలు సుఖంగా జీవించాలని, సదుపాయాలు మెరుగుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు ఎప్పటికపుడు అందిస్తున్నామని, అయితే ప్రజలకు అందుబాటులో వుండేలా మూడు వేల మంది సాధికార మిత్ర సభ్యులను నియమించడం జరిగిందన్నారు. కేవలం సంక్షేమ పథకాలకే ప్రభుత్వం రూ.65 వేల కోట్లు వెచ్చిస్తుందని, మరో రూ.24,500 కోట్లు రుణమాఫీ చేసిందన్నారు. ఈ జన్మభూమిలో మండలానికి 850 కొత్త పింఛన్లు మంజూరైనట్టు చెప్పారు. కొత్తగా అమలుచేస్తున్న ప్రధాని-చంద్రన్న బీమా ద్వారా నియోజకవర్గంలో ఇప్పటివరకూ రూ.1.5 కోట్ల పరిహారం చెల్లించామన్నారు.

జగన్‌పాదయాత్రపై వ్యంగ్యాస్త్రాలు

ఆచార్య వినోబాబావే, మహాత్మా గాంధీ, ఎల్‌కే అద్వాని రథయాత్రలు దేశంలో ప్రజలను ఆకట్టుకున్నాయని, అలాగే దివంగత రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు పాదయాత్రలను కూడా హర్షించారని, అయితే జగన్ చేస్తున్న పాదయాత్ర ఒక రికార్డని ఆయన విమర్శించారు. రెండ్రోజులు కోర్టుకు.. ఐదు రోజుల యాత్రకు వెళ్లడం ఆయన పాదయాత్రలో ప్రత్యేకత అని ఎద్దేవా చేశారు.

ఇళ్ల పట్టాల కోసం నిలదీత

గ్రామసభలో వైసీపీ నాయకుడు బోర అప్పలరెడ్డి, జనసేన సేవాదళ్ కో-ఆర్డినేటర్ వేముల ఈశ్వరరావు మాట్లాడుతూ కాపులుప్పాడ ప్రజలకు ఇళ్ల స్థలాల మంజూరు ప్రకటనలకే పరిమితం అయిందనిమంత్రి గంటాను నిలదీశారు. ఆ పార్టీకు చెందిన పలువురు నేతలు వేదిక వద్దకు వెళ్లేందుకు యత్నించడంతో కలకలం రేగింది. పోలీసులు వారిని నిలువరించడంతో తోపులాట జరిగి గందరగోళం నెలకొంది. కొంతసేపటికి పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం మాజీ సర్పంచ్ ఎరుసు అప్పలకొండ రెడ్డి మాట్లాడుతూ కాపులుప్పాడలో ఐదెకరాల ప్రభుత్వ స్థలం వుందని, స్థానికులకు ఇళ్లపట్టాలు మంజూరుచేయాలని కోరారు. అన్ని సమస్యలు పరిష్కారానికే ఈ సభలు నిర్వహిస్తున్నామనిమంత్రి గంటా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జన్మభూమి జిల్లా ప్రత్యేకాధికారి వైవీ అనురాధ, డీఆర్‌డీఏ పీడీ సత్యసాయిశ్రీనివాస్, భీమిలి ఎంపీపీ యరబాల కృష్ణవేణి, ఎంపీడీవో కె.హరిప్రసాదరావు, జడ్పీటీసీ ఎస్.అప్పారావు, కాపులుప్పాడ సర్పంచ్ నారు సంతోషికుమారి, ఎంపీటీసీ కె.గౌరి, టీడీపీ మండల అధ్యక్షుడు డీఏఎన్ రాజు, ఉపసర్పంచ్ బోర బంగారురెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శీరపు రమణ, పంచాయతీ కార్యదర్శి కె.కరుణాకర్‌రావు పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.


దీపారాధన నిర్వహిస్తున్న దృశ్యం

సింహాద్రినాథుడికి భక్త నీరాజనాలు

సింహాచలం, జనవరి 2 : వరాహలక్ష్మీనృసింహస్వామికి మంగళవారం రాత్రి నృసింహ దీక్షాధారుడు ఎన్ని భాస్కరరావు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుతులు జి.శ్రీకాంతాచార్యులు సారధ్యంలో విష్వక్సేనారాధన, పుణాహవాచనాలు తొలుత చేసిన పుణ్యజలాలతో ప్రోక్షణ చేశారు. వేదిక ముందు 108 దీపాలతో ప్రత్యేక దీపారాధన చేశారు. విశాఖపట్నానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్ కార్యక్రమాన్ని వ్యాఖ్యాతగా వ్యవహరించారు. పూజలో సింహాద్రిమఠం వ్యవస్థాపకులు కసిరెడ్డి సురేంద్ర, చందనపెరుమాళ్ పీఠం ప్రతినిధి సానబోయి రాజు, శ్రీనృసింహ పెరుమాళ్ పీఠం ప్రతినిధి కర్రి సీతారామ్, వందలాది మంది నృసింహ దీక్షలు చేపట్టిన స్వాములు పాల్గొన్నారు.



వరాహ, నృసింహ అవతారాలు

ఆస్పత్రుల నిర్వహణకు రూ.పది వేల కోట్లు

వన్‌టౌన్, జనవరి 2 : ఆస్పత్రుల నిర్వహణకు ప్రభుత్వం రూ.పది వేల కోట్లు కేటాయించిందని ఎమ్మెల్యే ఎంవీవీఎస్ మూర్తి తెలిపారు. వన్‌టౌన్‌లోని మున్సిపల్ స్టేడియంలో మంగళవారం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అధ్యక్షతన జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంవీవీఎస్ మూర్తి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతుందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవల కోసం రూ.70 కోట్లతో కేజీహెచ్‌లో ఆధునిక వసతులతో ఏడంతస్తుల భవనాన్ని నిర్మించనున్నట్టు తెలిపారు. అలాగే పేదలందరికీ 2022 నాటికి గృహాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విశాఖ జిల్లాలో 5.7 లక్షల మందికి చంద్రన్న బీమా కల్పించడం జరిగిందన్నారు.


మహిళలకు కుట్టుమిషన్లు అందజేస్తున్న ఎంవీవీఎస్‌మూర్తి, దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్, డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేస్తామన్నారు.

జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.5.6 కోట్లతో రామకృష్ణ రైతుబజార్ ఆధునీకరిస్తున్నట్టు చెప్పారు. మరికొన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సీమంతం, మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక అకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

విశాఖ మీదుగా సికింద్రాబాద్-గౌహతి ప్రత్యేక రైలు

విశాఖపట్నం, జనవరి 2 : ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖ మీదుగా సికింద్రాబాద్, గౌహతి మధ్య ప్రత్యేక వారాంతపు రైలు సర్వీసులను ప్రవేశపెడుతున్నట్టు వాల్తేరు డివిజన్ డీసీఎం కో-ఆర్డినేషన్ జి.సునీల్‌కుమార్ తెలిపారు. 07149 నంబరు గల ప్రత్యేక వారాంతపు రైలు ఈ నెల ఐదు నుంచి ఫిబ్రవరి 23వ తేదీ వరకు ప్రతి శుక్రవారం ఉదయం 7ః30 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి అదేరోజు రాత్రి 8:35 గంటలకు విశాఖ చేరి తిరిగి ఇక్కడ నుంచి 8:55 గంటలకు బయలుదేరి ఆదివారం ఉదయం 8ః45 గంటలకు గౌహతి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 07150 నంబరు గల వారాంతపు ప్రత్యేక రైలు ఈనెల ఎనిమిది నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు ప్రతి సోమవారం ఉదయం 5ః25 గంటలకు గౌహతిలో బయలుదేరి మంగళవారం సాయంత్రం 5ః15 గంటలకు విశాఖ చేరుతుంది. తిరిగి ఇక్కడ నుంచి 5ః35 గంటలకు బయలుదేరి బుధవారం ఉదయం 9ః15 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది.

నేడు విశాఖ, నిజాముద్దీన్ రీ షెడ్యూల్

బుధవారం ఉదయం 6ః25 గంటలకు బయలుదేరాల్సిన విశాఖ-నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్(12807) ఉదయం 10ః15 గంటలకు బయలుదేరే విధంగా రీషెడ్యూల్ చేయడం జరిగిందని రైల్వే అధికారులు తెలిపారు.

సంక్షిప్తం

సీఎం రాక రేపు

విశాఖపట్నం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం విశాఖపట్నం రానున్నారు. గురు, శుక్రవారాల్లో శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

సీఎం పర్యటన వివరాలు

గురువారం మధ్యాహ్నం 11.45 గంటలకు గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 12 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు. 12.40 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలోని జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గంలో బయలుదేరి ఇచ్ఛాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. 4.30 గంటల వరకు జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి 4.40 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరి 5.40 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు. ఆరు గంటలకు రోడ్డుమార్గంలో బయలుదేరి పోర్టు గెస్ట్ హౌస్‌కు చేరుకొని రాత్రి బస చేస్తారు.

5న ధర్మసాగరం...

నర్సీపట్నం మండలం ధర్మసాగరం పంచాయతీలో జరిగే 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమానికి శుక్రవారం సీఎం హాజరుకానున్నారు. విశాఖ పోర్టు గెస్ట్ హౌస్ నుంచి ఉదయం తొమ్మిది గంటలకు రోడ్డుమార్గంలో బయలుదేరి 9.30 గంటలకు విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలీకాప్టర్‌లో బయలుదేరి ధర్మసాగరం వెళతారు. జన్మభూమి-మా ఊరు సభలో పాల్గొన్న అనంతరం మధ్యాహ్నం తిరిగి విశాఖ విమానాశ్రయానికి చేరుకొని గన్నవరం వెళతారు.

మరో మూడు రెవెన్యూ మండలాలు

ఆశీల్‌మెట్ట : జిల్లాలో మరో నాలుగు రెవెన్యూ మండలాలను ప్రకటిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నగర పరిధిలోని గోపాలపట్నం మహారాణిపేట, ములగాడ కేంద్రాల్లో మండల రెవెన్యూ కార్యాలయాలు ఏర్పాటుకు ఇటీవల మంత్రివర్గ సమావేశంలో తీర్మానించారు. ఈ మేరకు మండలాల ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జిల్లా కలెక్టర్‌కు ఉత్తర్వులు జారీ చేశారు.

మరో 7,500 పింఛన్లు: కలెక్టర్

చోడవరం, జనవరి 2 : రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన 30 వేల పింఛన్లకు అదనంగా మరో 7,500 పింఛన్లను మంజూరు చేయనున్నదని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని అడ్డూరులో జరిగిన జన్మభూమి ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు వేల చొప్పున పింఛన్లు మంజూరు అయ్యాయని, అయితే అర్హులైన వారు ఇంకా ఎంతో మంది వున్నారని నేతలు చెప్పడంతో ఇవి అదనంగా మంజూరైనట్టు చెప్పారు.



ఫ్లైవోవర్‌పై సర్వే

వర్తకుల్లో ఆందోళన

వాణిజ్య సముదాయాల వద్ద పలు మార్కింగులు ▸ భవనాల తొలగింపుపై సందేహాలు

(ఆంధ్రజ్యోతి-విశాఖ పశ్చిమం)
ఎన్‌ఏడీ జంక్షన్‌లో ఫ్లైవోవర్ నిర్మాణానికి సంబంధించి నిర్మాణ సంస్థ పలు సర్వేలు చేపడుతోంది. సాయిల్ టెస్టింగ్, ట్రాఫిక్, ఏరియా గ్రాఫ్ ఇలా పలు రకాల సర్వేలు నిర్వహిస్తుండడంతో వర్తకుల్లో ఆందోళన మొదలైంది. నిర్మాణ పనుల్లో భాగంగా తమ దుకాణాలను తొలగిస్తారా?, తొలగించాల్సిన అవసరం ఉందా? అనే సందేహాలు వ్యక్తంచేస్తున్నారు. నగరంలో అత్యంత రద్దీ కూడళ్లలో ప్రధానమైన ఎన్‌ఏడీ జంక్షన్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సుమారు రూ.120 కోట్లతో రోటరీ మోడల్ వంతెనను నిర్మించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే శంకుస్థాపన చేశారు. రెండేళ్లలో ఈ నిర్మాణం పూర్తిచేస్తామని ఆయన ప్రకటించారు. అయితే అప్పటి నుంచి పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయా? అని వేలాది మంది వాహన చోదకులు ఎదురు చూస్తున్నారు. నిత్యం సుమారు లక్ష వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తాయి. ఈ పనులు ప్రారంభమైతే ట్రాఫిక్ సమస్య తీరుతుందని వాహనచోదకులు భావిస్తుంటే...జంక్షన్‌లో వాణిజ్య సముదాయాలు ఉన్న యజమానులు, వ్యాపారులు మాత్రం తమ బతుకులు ఏమవుతాయోనన్న ఆందోళనలో ఉన్నారు. ఇటీవలే ఈ జంక్షన్‌లో పలు సర్వేలు నిర్వహిస్తున్నారు. దీంతో ఒక్కసారిగా వర్తకుల్లో కలవరం మొదలైంది. కొద్దిరోజుల క్రితం ఓ బృందం చేపట్టిన సర్వేలో భాగంగా కొన్ని మార్కింగులు రోడ్డు మధ్యస్థం ఆధారంగా చేశారు. ఆయా మార్కింగులు భవనాలకు ఇబ్బంది లేకుండా ఉన్నాయి. దీంతో తమకు వచ్చిన ఇబ్బంది ఏమీ లేదంటూ ఊపిరిపీల్చుకున్నారు. కాగా నాలుగు రోజుల క్రితం మరో సర్వే నిర్వహించి ఇంకో మాదిరిగా మార్కింగ్ చేశారు. ఇవన్నీ ఒక అంచనాల కోసం జరుగుతున్నవని నిర్వాహకులు చెబుతుండగా, వర్తకులు మాత్రం తమ దుకాణాలు పోతాయన్న భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ సంస్థ పూర్తిస్థాయిలో సర్వేలు చేపట్టాక ఆ నివేదికను ఐఐటీ నిపుణులకు సమర్పిస్తుందని, వారు పరిశీలన జరిపి మార్పులు చేర్పులు సూచిస్తారని ఈ రంగంలో నిపుణులు పేర్కొంటున్నారు. వారిచ్చే మార్కింగ్ ఆధారంగా ఏ మేరకు వర్తకులపై ప్రభావం పడుతుందో స్పష్టమవుతుందని అధికారులు చెబుతున్నారు. ఇటు గోపాలపట్నం, అటు ఎయిర్‌పోర్టు మార్గాల్లో యంత్రాల సాయంతో సర్వే పనులు చేయడంతో అంతా ఆసక్తిగా వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. మొత్తానికి ఫ్లైవోవర్ నిర్మాణానికి ఒక్కో అడుగు వేగంగా పడుతుండడంతో భవన యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫ్లైవోవర్ నిర్మాణం జరిగితే ట్రాఫిక్ మొత్తం మళ్లిపోతుందని, దానివల్ల వ్యాపారాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఇప్పటికే దిగులు చెందుతున్నారు. వాటికి తోడు భవనాలు కూడా తొలగించాల్సి వస్తే..రోడ్డున పడకతప్పదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారికంగా ఎటువంటి నోటీసులు గానీ, భవనాలకు మార్కింగులు కానీ ఇప్పటివరకు సర్వే బృందాలు చేపట్టలేదు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న 'విజ్ఞాన్' సీఈవో పవన్‌కృష్ణ తదితరులు

6,7 తేదీల్లో విజ్ఞాన్ యువతరంగ్

పూర్వ విద్యార్థులకు అవార్డుల ప్రదానం ▸ సంస్థ సీఈవో పవన్‌కృష్ణ

విశాఖపట్నం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి):
నగరంలో విద్యార్థుల కోసం ఈ నెల ఆరు, ఏడు తేదీలలో దువ్వాడ విజ్ఞాన క్యాంపస్‌లో యువతరంగ్ నిర్వహిస్తున్నట్టు విజ్ఞాన ఇంజనీరింగ్ కళాశాలల సీఈవో కె.పవన్‌కృష్ణ తెలిపారు. మంగళవారం ఒక హోటల్‌లో యువతరంగ్ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలోని పలు ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన పది నుంచి పదిహేను వేల మంది విద్యార్థులు యువతరంగ్‌కు హాజరవుతారని అంచనా వేస్తున్నామన్నారు. చదువుతోపాటు విద్యార్థులలో వృత్తి నైపుణ్యతను పెంచడానికి యువతరంగ్ దోహదపడుతుందన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తామని పేర్కొన్నారు. ఫిల్మ్ మేకింగ్, డ్రామా, ఫొటోగ్రఫీ, సంగీతం, నృత్యం, పెయింటింగ్, మెహ్రందీ ఆర్ట్, నెయిల్ ఆర్ట్, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్, బాడ్మింటన్, కబడ్డీ, కేరమ్స్, ఖోఖో, చెస్, టేబుల్ టెన్నిస్ క్రీడల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు ఐదు లక్షల విలువైన బహుమతులను అందజేస్తామని చెప్పారు. ఇప్పటికే క్రీడా పోటీలు ప్రారంభమయ్యావన్నారు. ఏడున పూర్వ విద్యార్థుల సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశామని పవన్‌కృష్ణ తెలిపారు. వ్యాపారం, క్రీడలు, సామాజిక సేవ, రాజకీయ రంగంలో రాణిస్తున్న పూర్వ విద్యార్థులలో అత్యుత్తమమైన ఒక్కొక్కరికి రూ.25 వేల నగదు, ప్రశంసాపత్రం అందజేస్తామన్నారు. రెండురోజుల యువతరంగ్‌కు విశిష్ట అతిథులుగా ఉత్తరాఖండ్ ఐఏఎస్ అధికారి అద్దంకి శ్రీధర్, పారా ఒలింపిక్స్ విజేత వరుణ్‌సింగ్ బాటియా, ముగింపోత్సవానికి ఐఎన్ఎస్ కర్ణ కమాండర్ వరుణ్‌సింగ్ హాజరవుతారన్నారు. ఇంకా గీతామాధురి, రమ్య బెహరా, ధనుంజయ్, జానకీరామ్ తదితర సంగీత కళాకారులతో సాంస్కృతిక ప్రదర్శన ఉంటుందన్నారు. సమావేశంలో విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా నరసింహం, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషారావు, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, ప్రవేశాల డీన్ మధుసూదనరావు, అడ్మిన్ డీన్ హరిగోవిందరావు, విజ్ఞాన్ గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ అరుణ పప్పు పాల్గొన్నారు.



థింసా నృత్యం చేస్తున్న విద్యార్థినులు



జానపద నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఉత్సాహంగా యువజనోత్సవం

ఆటపాటలతో ఆహూతులను ఆకట్టుకున్న విద్యార్థులు

ఎంవీపీకాలనీ, జనవరి 2:
ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం టీఎల్ఎన్ సభా హాలులో నిర్వహించిన యువజనోత్సవం విద్యార్థులలో చైతన్యం నింపేలా... వారి ప్రతిభను ప్రోత్సహించే వేదికగా నిలిచింది. విశాఖపట్నం, విజయనగరం జిల్లాలోని పలు కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. తొలుత ఈ కార్యక్రమాన్ని ఏయూ రెక్టార్ కె.గాయత్రిదేవి ప్రారంభించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన యువజనోత్సవాలలో వ్యాసరచన, వక్తృత్వం, డిబేట్, రంగోళి, క్విజ్, మిమిక్రీ, సోలో సింగింగ్, గ్రూప్ డ్యాన్స్, వాయిద్య పరికరాలతో ప్రతిభ తదితర పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో నిర్వహించిన పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, ఆలపించిన పాటలు, వేసిన రంగుల ముగ్గులు ఆహూతులను అమితంగా ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతరం జాతీయతా భావనతో ముందుకు సాగాలన్నారు. దేశ వికాసమే ప్రధాన లక్ష్యంగా యువత పనిచేయాలన్నారు. విద్య, కళలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ యువత ముందుకు వెళ్లాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ యువత సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించే వేదికగా యువజనోత్సవాలు నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఆర్‌డీ సంపత్ కుమార్, జిల్లా ప్రోగ్రామ్ అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న వీసీ

[redacted] వార్తలు

వెస్ట్ ఏసీపీ అర్జున్‌కు బదిలీ

విశాఖపట్నం, జనవరి 2:

నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వెస్ట్ జోన్ ఏసీపీగా పనిచేస్తున్న ఎల్.అర్జున్‌కు బదిలీ అయింది. ఆయన్ను విజయవాడలోని రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయానికి అటాచ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో సీఐడీ డీఎస్పీగా పనిచేస్తున్న లతామాధురిని నియమించింది. కాగా అర్జున్ వెస్ట్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించి కనీసం నాలుగు నెలలైనా కాకుండానే బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది. పెందుర్తి మండలం జెర్రిపోతులపాలెం ఘటన నేపథ్యంలోనే అర్జున్‌ను బదిలీ చేసినట్టు ప్రచారం జరుగుతోంది. కాగా తనకు ఆరోగ్య సమస్యలు ఉన్నందున తన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం బదిలీ చేసిందని అర్జున్ పేర్కొనడం గమనార్హం.!

2 నుంచి 9 గంటల వరకు టీయూ-142

విశాఖపట్నం, జనవరి 2:
బీచ్‌రోడ్డులోని టీయూ-142 యుద్ధ విమాన మ్యూజియంలోకి బుధవారం నుంచి ప్రతిరోజూ మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు సందర్శకులను అనుమతిస్తామని వుడా వీసీ బసంత్‌కుమార్ తెలిపారు.

రాష్ట్ర స్థాయి సీనియర్ ఫుట్‌బాల్ టోర్నీకి విశాఖ జట్టు

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 2:
ఏపీ అంతర్ జిల్లా సీనియర్ ఫుట్‌బాల్ టోర్నీలో పాల్గొనే విశాఖ జట్టును మంగళవారం ప్రకటించారు. జట్టులో గణేష్, శివరామకృష్ణ, చంద్రశేఖర్, వినోద్, మురళి, టి.కుమార్, ఎస్.గణేష్, శివరామ్ సహనే, అశోక్, ప్రవీణ్, కనక, శ్రీహరి, ఎన్.బాబు, పి.గణేష్, సతీష్, ఐ.పవన్, శివ, డి.వాసు, సాయికృష్ణ, ప్రభాకర్ ఎంపికైనట్టు జిల్లా ఫుట్‌బాల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొసరాజు గోపాలకృష్ణ, ఎ.జగన్నాథరావు తెలిపారు. నగరంలో బుధవారం నుంచి జరిగే టోర్నీలో వీరు పాల్గొంటారన్నారు.

ప్లేస్ తగ్గింది

ఏయూలో తగ్గిన ప్లేస్‌మెంట్స్

- సాఫ్ట్‌వేర్ కంపెనీల ఆచితూచి నియామకాలు
- క్యాంపస్ ఇంటర్వ్యూలపై అంతర్జాతీయ ప్రభావం
- భవిష్యత్తులో కోర్ కంపెనీలుగా సాఫ్ట్‌వేర్ సంస్థలు



అంతర్జాతీయంగా సాఫ్ట్‌వేర్ రంగంలో జోరు తగ్గడంతో ఆ ప్రభావం ప్లేస్‌మెంట్స్‌పై పడింది. గత ఏడాదితో పోలిస్తే క్యాంపస్ ప్లేస్‌మెంట్లు 40 నుంచి 50 శాతానికి చేరుకోలేదు. దీని ప్రభావం ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలపై పడింది. ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిధిలో రెండు ఇంజనీరింగ్ కళాశాలలో ఇప్పటి వరకు 200 మంది ప్లేస్‌మెంట్స్‌కు ఎంపికయ్యారు. గత ఏడాది వరకు 100 నుంచి 200 మందికి అవకాశం ఇచ్చే కంపెనీలు బాగా కోత వేశాయి. ఉద్యోగాలు ఇస్తామని క్యూకట్టే పలు కంపెనీలు ఈ ఏడాది ముఖం చాటేశాయి. - ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం

ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ప్లేస్‌మెంట్ అనేది మినిమమ్ గ్యారంటీ. అటువంటిది ఈ ఏడాది పరిస్థితి తారుమారైంది. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలతోపాటు మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్/ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్/ఎంటెక్ విద్యార్థులు మొత్తం 950 వరకు వున్నారు. అంటే ప్లేస్‌మెంట్‌కు వచ్చేసరికి ఎటువంటి బ్యాక్‌లాగ్స్ వుండకూడదనే నిబంధన అమలులో వుంది. అందువల్ల కొంతమంది విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ రాత పరీక్షకు అనర్హులు. కళాశాలల్లో ప్లేస్‌మెంట్లు జాతర సెప్టెంబర్ నుంచి మొదలవుతుంది. డిసెంబర్ నాటికి సాఫ్ట్‌వేర్ కంపెనీలు నియామకాలు పూర్తి చేస్తారు. కోర్ కంపెనీలు మాత్రం మార్చి వరకు ప్లేస్‌మెంట్స్‌కు వస్తారు. అయితే మొత్తం నియామకాల్లో 85 శాతం వరకు సాఫ్ట్‌వేర్ కంపెనీల వాటా వుంటుంది. ఏయూలో రెండు ఇంజనీరింగ్ కళాశాలల్లో ఇప్పటి వరకు 200 మందికే ప్లేస్‌మెంట్లు వచ్చాయి. ఈ సీజన్ పూర్తయ్యేసరికి మరో 100 మందికి అవకాశం వుంటుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు వచ్చిన కంపెనీలలో ఇన్ఫోసిస్, విప్రో, కోరమాండల్ ఇంటర్నేషనల్, సత్యం వెంచర్స్ ఇంజనీరింగ్, థాట్‌వర్క్, డెక్కన్ కెమికల్స్ తదితర సంస్థలు వున్నాయి. గత ఏడాది వరకు 250పైగా ఉద్యోగాలు ఇచ్చే ఇన్ఫోసిస్ ఈ ఏడాది బాగా తగ్గించింది. విప్రో కూడా అదే దారిలో పయనించింది. ఈ రెండు కంపెనీలు ఏయూ విద్యార్థులను బాగా ఆదుకునేవి. అటువంటిది అంతర్జాతీయ ప్రభావం వీటిపై పడిందని స్పష్టమైంది. ప్రపంచ వ్యాప్తంగా సాఫ్ట్‌వేర్ రంగం తిరోగమన దశలో వుండడం, కిందిస్థాయిలో ఆటోమేషన్ అమలుచేయడం వంటి అంశాలతో ప్లేస్‌మెంట్‌లలో కోత వేశారని నిపుణులు అంచనా వేసున్నారు. ఈ రెండింటి ప్రభావం ఇంజనీరింగ్ కళాశాలల్లో ఉద్యోగాల జాతర జోరు తగ్గిందని విశ్లేషిస్తున్నారు. ఇప్పటి వరకు ప్లేస్‌మెంట్‌లలో అనుసరించే విధానాలకు కంపెనీలు స్వస్తి పలుకుతున్నాయి. గత ఏడాది వరకు రాత పరీక్షతోపాటు ఆంగ్లం, కంప్యూటర్ లాంగ్వేజ్‌పై అవగాహన వుంటే సరిపోయేది. ఈ ఏడాది నుంచి అటువంటి ధోరణికి కంపెనీలు స్వస్తి పలికాయి. కంపెనీ వ్యాపారాలకు సంబంధించి ప్రాబ్లమ్ ఇచ్చి కంప్యూటర్ ప్రోగామింగ్ రాయమని చెబుతున్నారు... దీంతో కంప్యూటర్‌సైన్స్ ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు, ప్రత్యేక కంప్యూటర్ కోర్సులు నేర్చుకునే విద్యార్థులు మాత్రమే ప్లేస్‌మెంట్‌లలో నిలదొక్కుకుంటున్నారని సీనియర్ ఆచార్యుడొకరు తెలిపారు. భవిష్యత్తులో ఇదే విధానం అమలు జరిగే అవకాశం వుందన్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలలో మూడంచెల విధానం వుంటుంది. ఇప్పటి వరకు ప్లేస్‌మెంట్‌ల ద్వారా తీసుకునే విద్యార్థులకు కొన్నినెలలు శిక్షణ ఇచ్చి కింది లెవెల్ ఉద్యోగాల్లో నియమించేవారు. మొత్తం ఉద్యోగాలలో సింహాభాగం వీరు వుండేవారు. రెండో అంచెకు వెళ్లాలంటే అనుభవం అవసరం. అయితే బాటమ్ లెవెల్‌లో డిగ్రీ విద్యార్థులకు అవకాశాలు ఇవ్వడం, ఆటోమేషన్ అమలు చేస్తున్నందున ఉద్యోగాలల్లో కోత వేశారు. ఈ సంస్కరణలు ప్లేస్‌మెంట్‌పై పడ్డాయని మరో ఆచార్యుడొకరు తెలిపారు.





కోర్ రంగం దిశగా సాఫ్ట్‌వేర్

సాంకేతికతలో వస్తున్న మార్పులతో సాఫ్ట్‌వేర్ కంపెనీలు తమ కార్యకలాపాలు సమూలంగా మార్చుకుంటున్నాయి. కోర్ రంగం దిశగా సాఫ్ట్‌వేర్ కంపెనీలు పరుగులు తీస్తున్నాయి. ఇప్పటివరకు వున్న ఉద్యోగం తీరు ఇక నుంచి మారుతుంది. అంటే ఉద్యోగులు తప్పనిసరిగా ఆయా రంగాల్లో నిష్ణాతులు కావాలి. తనకు తానుగా డీకోడింగ్ చేయాలి...అంటే ప్రోగామింగ్ రాయాలి. ఉన్న వర్క్ ఆర్డర్ల మేరకు ఉద్యోగాలు కల్పిస్తున్న కంపెనీలు, ఖర్చులో కోత విధిస్తున్నాయి. ఇంజనీరింగ్ విద్యార్థులకు బదులుగా డిగ్రీ విద్యార్థులను తీసుకుంటే తక్కువ వేతనాలతో అదే పని చేయించుకునే అవకాశం వుందని కంపెనీలు గుర్తించాయి.

రెండు, మూడు లాంగ్వేజ్‌లు నేర్చుకోవాలి



సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో జాబ్ చార్ట్ మారింది. గత ఏడాది వరకు కొనసాగే విధానం ఇక వుండదు. ఇంజనీరింగ్ చదివే ప్రతి విద్యార్థి ఆంగ్లంపై పట్టు సాధించాలి. కంప్యూటర్ రంగంలో కనీసం రెండు నుంచి మూడు లాంగ్వేజస్ నేర్చుకోవాలి. దీని కోసం ప్రపంచ వ్యాప్తంగా కోడింగ్ రాయడానికి పలు వెబ్‌సైట్లు వున్నాయి. ఈ వెబ్‌సైట్లు నిర్వహించే పోటీలలో పాల్గొనాలి. క్రీడాకారుడు క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేసే విధంగా ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రతి రోజు కనీసం గంటపాటు కోడింగ్ కోసం ప్రాక్టీస్ చేయాలి. తరగతి గదిలో నేర్చే పాఠాలతోపాటు అదనంగా నైపుణ్యత సంపాదిస్తేనే ఉద్యోగం దొరుకుతుంది. ఆటోమేషన్ అమలుతో కిందిస్థాయిలో ఉద్యోగాలు సగానికి పైగా తగ్గాయి. మిగిలిన సగం ఉద్యోగాల్లో డిగ్రీ విద్యార్థులతో భర్తీచేస్తున్నారు. తక్కువ వేతనాలకు డిగ్రీ విద్యార్థులు రావడంతో ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్లేస్‌మెంట్లు తగ్గిపోయాయి. ఈ సమస్య దేశవ్యాప్తంగా వుంది. భవిష్యత్తులో మార్పుల మేరకు కళాశాలలు కూడా విద్యార్థుల్ని సన్నద్ధం చేయాలి.

- ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి, విభాగాధిపతి, ఏయూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్

ప్లేస్‌మెంట్స్‌లో తీరు మారింది



ప్లేస్‌మెంట్‌లలో తీరు మారింది. గంపగుత్తగా వందల మందిని తీసుకునే విధానం పోయింది. సబ్జెక్టుతోపాటు కోడింగ్ రాసే సామర్థ్యం వుంటేనే ఉద్యోగం వస్తోంది. కొత్త విధానం వల్ల కంప్యూటర్‌సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఫర్వాలేదుగానీ మిగిలిన బ్రాంచీల విద్యార్థులకు ఇబ్బంది వచ్చింది. ఇక నుంచి ప్రతి విద్యార్థి కంప్యూటర్స్‌లో కనీసం రెండు లాంగ్వేజస్ నేర్చుకోవాలి. ప్రతి విద్యార్థి సొంతంగా కోడింగ్ రాసే సత్తా సంపాదించుకోవాలి. భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ కంపెనీలు కోర్ పరిశ్రమలుగా మారుతున్నాయి. ఏయూలో రెండు కళాశాలల్లో గత ఏడాది 570 మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 200 మందికే అవకాశం వచ్చింది. అయితే పలు కంపెనీలతో సంప్రదింపులు చేస్తున్నాం. రెండునెలల్లో మరికొన్ని కంపెనీలు రానున్నాయి. మరో 200 మందికి అవకాశం వస్తుందని అంచనా వేస్తున్నాం. ఈ ఏడాది టీసీఎస్, మైక్రోసాఫ్ట్ వచ్చే అవకాశం వున్నది. ఫార్మా కంపెనీలు వచ్చేలా వర్సిటీ ఉన్నతాధికారులు ప్రయత్నిస్తున్నారు.

- పి.శ్రీనివాస కిషోర్, ప్లేస్‌మెంట్ అధికారి, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల

జై జవాన్

దేశమంటే వారికి ప్రాణం...దేశ రక్షణే వారి ప్రాధాన్యం...అందుకే సుమారు ఆరు దశాబ్దాలుగా గోపాలపట్నం సమీపంలోని నరవ ప్రాంతానికి చెందినవారు దేశానికి సేవ చేస్తున్నారు. త్రివిధ దళాల్లో చేరి దేశ రక్షణకు పాటుపడుతున్నారు. సైనికులుగా ఉద్యోగ విరమణ చేసినవారు ఇప్పుడు తమ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారు. యువత సైన్యంలో చేరేలా ప్రోత్సహిస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. - గోపాలపట్నం

నరవ నుంచి అధిక సంఖ్యలో సైనికులు

- 50వ దశకం నుంచి ఆర్మీలోకి..
- పదవీ విరమణ చేసినవారు సేవా కార్యక్రమాల్లో బిజీ
- యువత సైన్యంలో చేరేలా ప్రోత్సాహం
- పేదలకు చేయూత





నరవ జంక్షన్

జీవీఎంసీ 57వ వార్డు నరవకు చెందినవారు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 50వ దశకం నుంచి ఇప్పటి వరకు పదుల సంఖ్యలో సైన్యంలో చేరి సేవలందిస్తున్నారు. త్రివిధ దళాల్లో సైనికులుగా చేరి ఉద్యోగ విరమణ చేసిన వారు ఇప్పటికే గ్రామంలో సుమారుగా 100 మందికి పైగా ఉంటారు. కాలిబాట తప్ప రహదారిలేని 1950వ దశకం నుంచి ఈ ప్రాంతానికి చెందిన యువకులు సైన్యంలో చేరడానికి ఎంతో ఆసక్తి చూపించేవారు. ప్రస్తుతం ఉద్యోగ విరమణ చేసినవారితో పాటు సైన్యంలో సేవలందిస్తున్నవారు సుమారుగా 150 మందికి పైగా ఉన్నారు.

సమాజ సేవలో సైనికుల్లా..

నరవలో సైనికోద్యోగుల సంఖ్య ఎక్కువ ఉండడంతో మాజీ సైనికులందరూ సంఘంగా ఏర్పడ్డారు. సైనికుడిగా దేశానికి సేవలందించి పదవీవిరమణ చేసిన ఉద్యోగులు సమాజ సేవలో కూడా సైనికుల్లాగానే చిత్తశుద్ధితో పని చేస్తున్నారు. ఈ ప్రాంతంలోని పేదలకు సహాయం చేయడంలో ముందుం టున్నారు. పేద కుటుంబాల్లో పెళ్లిళ్లకు మాజీ సైనికోద్యోగుల సంఘం నుంచి విరాళం అందజేస్తున్నారు. ఇటీవల జరిగిన వివాహ కార్యక్రమాలకు సుమారు రూ.3 లక్షల వరకు ఆర్థిక సాయమందించారు. అంతేకాకుండా యువత సైన్యం చేయాలని ప్రోత్సహిస్తున్నారు.

ఢిల్లీ వెళ్లాలంటే వారం పట్టేది



నేను 1959వ సంవత్సరంలో సైన్యంలో చేరా. అప్పట్లో విశాఖ నగరంలోని కోటవీధిలో జరిగిన రిక్రూట్‌మెంట్‌లో సైనికుడిగా ఎంపికయ్యాను. అప్పట్లో విశాఖ నుంచి ఢిల్లీ వెళ్లడానికి నేరుగా రైలు లేదు. విశాఖ నుంచి రాయపూర్‌కు వెళ్లే రైలు మాత్రమే ఉండేది. రాయపూర్ వెళ్లి అక్కడ నుంచి రెండు రైళ్లు మారి సుమారు వారం రోజుల్లో ఢిల్లీ చేరుకునేవారం. అప్పట్లో సైన్యంలో చేరడానికి ఎవరూ పెద్దగా ఆసక్తి చూపేవారుకాదు. అయినా దేశానికి సేవ చేయాలనే తపనతో సైన్యంలో చేరాలనుకున్నాను. ఇంటివారికి సమాచారం అందించాలన్నా కేవలం ఉత్తరాలు ద్వారానే సాధ్యపడేది. ఇంటి నుంచి ఉత్తర ప్రత్యుత్తరాలు రావాలంటే నెలరోజులు పట్టేది. నేను సర్వీసులో ఉన్నప్పుడు చైనా, పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో పాల్గొన్నాను. యుద్ధంలో పాల్గొన్న నాకు అప్పట్లో పతకాలు కూడా వచ్చా. దేశానికి సేవ చేయడం ఎంతో గర్వంగా భావిస్తున్నా.

- లింగం సూర్యనారాయణ, మాజీ సైనికుడు

తొలి రాష్ట్రపతి సెక్యూరిటీలో పని చేశా..



దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్ద కాలంలోనే సైన్యంలో చేరా. నగరంలోని కోటవీధిలో ఉన్న ఆర్మీ కార్యాలయం నుంచి అనుమతి తీసుకుని కుటుంబ సభ్యులకు చెప్పకుండా ఢిల్లీ వెళ్లి సైన్యంలో చేరా. నా తొలి జీతం రూ.40లు. పదవీ విరమణ నాటికి రూ.160లు. దేశ ప్రథమ రాష్ట్రపతి బాబూరాజేంద్ర ప్రసాద్, రెండవ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణల ఫోర్‌గార్డు సెక్యూరిటీలో సైనికునిగా పని చేశా. అలాగే దేశంలోని పలు ప్రాంతాల్లో సైనికుడిగా పనిచేశా. ప్రస్తుతం మా ప్రాంతంలో సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నా.

- ముమ్మన మహాలక్ష్మినాయుడు, మాజీ సైనికుడు

వార్ మెడల్స్ సాధించా..



నేను 1958వ సంవత్సరంలో సైన్యంలో చేరా. నేను సమరసేవ స్టార్, పూర్వీస్టార్, పశ్చిమస్టార్ వంటి వార్ మెడల్స్ సాధించాను. దేశంలోని ఉత్తరాదిలో ఉన్న అన్ని ప్రాంతాల్లో పని చేశా. మా ప్రాంతంలోని చాలా మంది సైనికులుగా పదవీవిరమణ చేశారు. మాజీ సైనికోద్యోగుల కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ ప్రాంతంలో సామాజిక భవనం నిర్మించాలి.

- పి.వరహాలరాజు, మాజీ సైనికుడు

బోటు షికారు.. భలే హుషారు

అందమైన సాగర తీరం.. గోస్తని నది, సముద్రం కలిసిన సాగర సంగమ ప్రదేశం. మనోహరంగా ఇసుక తిన్నెలు భీమిలి వచ్చిన సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటు న్నాయి. ఇక్కడ బోటు షికారు మధురానుభూతిని మిగులుస్తుంది. - భీమునిపట్నం

- భీమిలి సాగర సంగమ ప్రదేశంలో పడవ ప్రయాణం
- ప్రకృతి అందాలు సాక్షాత్కారం
- సందర్శకులకు మధురానుభూతి



భీమిలి బీచ్‌లో బోటు షికారుకు సందర్శకులు ఎంతో ఆసక్తి చూపుతారు. ఇక్కడ పరవళ్లు తొక్కుతూ వస్తున్న గోస్తని నది సముద్రంలో కలిసే సాగర సంగమ ప్రదేశంలో బోటు షికారు నిర్వహిస్తున్నారు. ఈ బోటు షికారులో వెళ్లినప్పుడు భీమిలి పాత డచ్ విలేజ్ ఎంతో సుందరంగా కనిపిస్తుంది. ప్రసిద్ధి చెందిన పురాతన శ్రీలక్ష్మీనృసింహస్వామి కొండ (సౌమ్యగిరి) ఏనుగు కూర్చున్న ఆకారంలో గోచరిస్తుంది. శ్రీస్వామి ప్రధానాలయం ఏనుగు కన్ను, మొహంలా కనిపిస్తాయి. అలాగే సౌమ్యగిరిపై ఏర్పాటు చేసిన ఉగ్రనరసింహ స్వామి భారీ విగ్రహం చూడముచ్చటగా వుంటుంది. ప్రధానంగా గోస్తని నది, బ్యాక్ సీ వాటర్‌తో ఏర్పడిన ఈ ఉప్పుటేరులో నిలకడగా వున్న నీటిలో బోటు షికారు చేస్తున్నప్పుడు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. అలా... గోస్తని నది ప్రవహించే మూలకుద్దు వైపు వెళితే...కీటిన్ పేటలోని 180 ఏళ్ల క్రితం నిర్మించిన పురాతన సెయింట్ పీటర్స్ చర్చి ఎంతో అందంగా కనిపిస్తుంది. కాస్త...అన్నవరం తీరంవైపు బోటు వెళితే... దివీస్ ఫార్మా కంపెనీ, ఆ కంపెనీ సముద్రంలో ఏర్పాటు చేసిన జెట్టీ చూడముచ్చటగా ఉంటాయి. సినిమా షూటింగ్‌లు జరిగే ఈ ప్రాంతంలో వున్న ఇసుకతిన్నెలు ఎంతో మనోహరంగా వుంటాయి. వీటన్నింటికి మించి ఉప్పుటేరు వెంబడి వున్న కొబ్బరితోటలు చూస్తుంటే భీమిలిలో ఉన్నామా? లేక కోనసీమలో వున్నామా? అని సందర్శకులు సందిగ్ధంలో పడతారు. అలాగే ఎత్తైన భవంతుల సముదాయంతో నిండిన సెయింట్ ఆన్స్ చర్చి, హోమ్, సెయింట్ ఆన్స్ విద్యా సంస్థలు అందంగా ఉంటాయి. బోటులో ప్రయాణిస్తున్న కొద్దీ భీమిలి టౌన్ చిన్నదిగా మారుతూ ఉంటుంది. తీరంలోని పురాతన లైట్‌హౌస్, గంట స్తంభం చూడముచ్చటగా ఉంటాయి. గోస్తనీ నది ఒక కాలువ మూలకుద్దు వద్ద, మరో కాలువ చిట్టివలస మీదుగా వచ్చి పెదనాగమయ్యపాలెం వైపుగా వచ్చి భీమిలిలో సంగమిస్తుంటాయి. ఈ గోస్తని నదీ సంగమంలో బోటు షికారు సందర్శకులకు ఎంతో ఉల్లాసాన్నిస్తుందనడంలో అతిశయోక్తి లేదు.



బోటు షికారు బాగుంది



భీమిలిలో బ్యాక్ సీవాటర్ ఉందని 40 ఏళ్ల తరువాత తెలుసుకున్నానని ఎంతో బాధపడుతున్నా. ఎందుకంటే ఎన్నో సార్లు విశాఖలో స్నేహితుల వద్దకు వచ్చాను. భీమిలిలో బోటు షికారు ఉన్నట్టే తెలియదు. బోటు షికారు చేసిన తరువాత చాలా హ్యాపీగా ఫీలవుతున్నాం.ఇకపై విశాఖ వచ్చినప్పుడల్లా భీమిలి బోటు షికారుకు రావాలనిపిస్తుంది. బీచ్‌రోడ్‌లో ప్రయాణం కూడా ఎంతో బాగుంది.

- ప్రవీణ్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, హైదరాబాద్



సినిమా గైడ్



- **టూ కంట్రీస్ :** జోతి, విమ్యాక్స్-3, శ్రీరామ, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **ప్రోజెక్ట్ :** శ్రీలీలామహల్, పరమేశ్వరి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం)
- **జుమంజి (ఇంగ్లీష్ & తెలుగు) :** శారద, శ్రీవెంకటేశ్వర, నరసింహ (గోపాలపట్నం)
- **ఒక్కక్షణం :** విమాక్స్-1, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సత్యం (గోపాలపట్నం)
- **హలో :** మెలోడి, సంగం, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య, సుకన్య,
- **MCA :** జగదాంబ, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **ఇఈ :** విమ్యాక్స్-3
- **ఖాకి :** వెంకటేశ్వర స్క్రీన్-2
- **టైగర్ జిందగీ హై (హిందీ) :** రమాదేవి
- **రాజా ది గ్రేట్ :** శ్రీకాంతి
- **జవాన్ :** వి-మాక్స్-2
- **నీ ప్రేమే నా ప్రాణం :** గోకుల్

రైతు బజార్‌లో ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
అల్లం	36	గోరుచిక్కుడు	26
ఆగాకర	60	చేమదుంపలు	30
ఆగాకర(హైబ్రీడ్)	42	కంద	32
చిలకడదుంప	18	కాకరకాయలు	28
ఆనప	12	పచ్చి బఠాణి	48
అరటికాయ (పె)	5	పొటల్స్	54
అరటికాయ (చి)	4	పొట్లకాయ	16
బీరకాయలు	48	బంగాళాదుంపలు	8
బెండకాయలు	36	ఉల్లిపాయలు	40
బరబాటి	28	ఉల్లిపాయలు (కర్నూలు)	40
బీన్స్	42	టమాటా	10
బీన్స్‌పిక్కలు	60	టమాటా(హైబ్రీడ్)	10
బీట్‌రూట్	24	మునగకాయలు (కిలో)	70
వంకాయలు (తెలుపు)	24	కర్రపెండలం	18
వంకాయలు (నలుపు)	30	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	28	చిక్కుడు	52
క్యారట్	40	దేవుడు చిక్కుడు	32
క్యాబేజీ	14	పచ్చిబఠాని	44
క్యాబేజీ (అరకు)	16	వెల్లుల్లి	42
కాప్సికమ్	34	కాలీఫ్లవర్	12
దొండకాయలు	26	మిర్చి (నలుపు)	28
దోసకాయలు	18	మిర్చి (తెలుపు)	22
కీరదోస	16	మిర్చి (బజ్జీ)	34
		ముల్లంగి	16

చికెన్ ధరలు

	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	109.00	95.00
విత్ స్కిన్	158.00	160.00
స్కిన్ లెస్	180.00	170.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	380
విజయనగరం	384
శ్రీకాకుళం	384

రైల్వే సమాచారం

రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

హైస్కూలు హెచ్‌ఎంకు దేహశుద్ధి

- విద్యార్థినులను అసభ్య పదజాలంతో దూషించారంటూ ఆరోపణ

సింహాచలం, జనవరి 2 : అసభ్య పదజాలంతో ఆడపిల్లలను దూషిస్తున్నారంటూ విశాఖ నగర పరిధిలోని అడివివరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుకు మంగళవారం విద్యార్థినుల కుటుంబసభ్యులు దేహశుద్ధి చేశారు. ఈ ఉదంతంపై జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు డిప్యూటీ డీఈవో వీవీవీ రమణ విచారణ చేపట్టారు. వివరాలిలా ఉన్నాయి. అడివివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థినులు గత నెల 30వ తేదీ మధ్యాహ్నం విరామ సమయంలో టాయ్‌లెట్‌కు వెళ్లారు. వారు తరగతికి వచ్చేసరికి కాస్త ఆలస్యమైంది. దీంతో హెచ్‌ఎం ప్రభాకరరావు నిలదీశారు. విద్యా ర్థినులు కారణం చెబుతున్నా వినకుండా పరుషంగా, అసభ్యంగా దూషించారు. దీనిపై తీవ్ర మనస్తాపానికి గురైన విద్యార్థినులు వారి తల్లిదండ్రులకు జరిగిన విషయం తెలిపారు. ఈ నేపథ్యంలో ఒక విద్యార్థిని కుటుంబ సభ్యులు మంగళవారం ఉదయం ప్రార్థన సమయంలో పాఠశాలకు చేరుకుని ప్రధాన



హెచ్‌ఎం ప్రభాకరరావుతో మాట్లాడుతున్న పోలీసు సీఐ వైకుంఠరావు

ద్వారం వద్ద వున్న హెచ్‌ఎం ప్రభాకరరావును నిలదీసి కొట్టారు. పాఠశాల వద్ద ఘర్షణ జరుగుతున్న విషయం తెలియడంతో గోపాలపట్నం సీఐ వైకుంఠరావు 11 గంటల సమయంలో ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే హెచ్‌ఎం పాఠశాల నుంచి వెళ్లిపోయారు. దీంతో హెచ్‌ఎంను సీఐ పిలిపించారు. విద్యార్థిని కుటుంబ సభ్యులు, హెచ్‌ఎం, పాఠశాల విద్యాకమిటీ సభ్యులతో మాట్లాడారు. అనంతరం సీఐ విలేఖరులతో మాట్లాడుతూ ఈ విషయమై తమకు లిఖితపూర్వక ఫిర్యాదు అందలేదని, గొడవ జరుగుతున్నట్టు తెలియడంతో వచ్చినట్టు తెలిపారు. ప్రాథమిక దర్యాప్తు చేశామన్నారు. అంతకుముందు పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షుడు విజినిగిరి వరాహనరసింహం, ఉపాధ్యక్షురాలు ఎన్.దమయంతి, సభ్యులు వి.కనకరత్నం పాఠశాల వద్దకు చేరుకుని బాధిత విద్యార్థినులతో మాట్లాడారు. ఆ సమయంలో విద్యార్థినులు విలేఖరులతో మాట్లాడుతూ ఇంతకుముందు కూడా హెచ్‌ఎం తమతోపాటు మరికొందరు పట్ల ఇలాగే వ్యవహరించారని ఆరోపించారు. విద్యా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ హెచ్‌ఎం గతంలోనూ విద్యార్థుల పట్ల ఇదేవిధంగా వ్యవహరించిన ఉదంతాలు ఉన్నాయని, ప్రవర్తన మార్చుకోవాలని చెప్పామని తెలిపారు.

డీవైఈవో విచారణ

ఈ విషయమై ఎలక్ట్రానిక్ మీడియాలో కథనాలు రావడంతో స్పందించి డీఈవో లింగేశ్వరరెడ్డి ఘటనపై విచారణ చేపట్టాలని ఆదేశించడంతో డీవైఈవో వీవీవీ రమణ సాయంత్ర పాఠశాలకు చేరుకుని విచారణ చేపట్టారు. ఈ ఘటనపై నివేదికను డీఈవోకు అందజేయనున్నట్టు డీవైఈవో తెలిపారు.

సురేష్ హత్య కేసులో నిందితులు లొంగుబాటు

- నలుగురు రిమాండ్‌కు తరలింపు
- గత నెల 29న అశీల్‌మెట్టలో హత్య

సీతంపేట, జనవరి 1 : ఆటోడ్రైవర్ పెద్దాడ సురేష్ హత్య కేసులో నలుగురు నిందితులు మంగళవారం కోర్టులో లొంగిపోయారు. ఆశీల్‌మెట్ట కూడలిలో గల ద్వారకా వైన్స్ షాపు ఎదురుగా గత నెల 29న రాత్రి సురేష్‌పై కొందరు కత్తులు, రాడ్డులతో దాడి హతమార్చిన విషయం తెలిసిందే. ద్వారక సీఐ రాంబాబు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

మారికవలస ప్రాంతానికి చెందిన ఆటోడ్రైవర్ వినోద్ అలియాస్ విన్నూ, ఆరిలోవకు చెందిన ప్రశాంత్ అలియాస్ ప్రసాద్, ఆదర్శనగర్‌కు చెందిన సురేష్, సత్యం కూడలి వద్ద ఉంటున్న రఘు కలిసి కాంప్లెక్స్ బ్రిడ్జ్ వద్ద రాత్రి ఆటోలు నడుపుతుంటారు. హత్యకు పాల్పడిన ముందు రోజు వినోద్ మద్యం తాగి ఆశోక్‌నగర్‌లో ఆటోను వేగంగా నడిపాడు. అక్కడే మద్యం తాగుతున్న ఆ ప్రాంతానికి చెందిన యువకులు వినోద్‌ను నిలదీయగా, పట్టించుకోకుండా వినోద్ వేగంగా వెళ్లిపోయాడు. అక్కడే ఉన్న పెద్దాడ సురేష్ వెంబడించి వినోద్‌ను పట్టుకుని యువకుల వద్దకు తీసుకెళ్లాడు. దీంతో అంతా కలిసి వినోద్‌ను కొట్టారు. ఈ పరిణామంతో కక్ష పెంచుకున్న వినోద్, తన స్నేహితులకు విషయం చెప్పాడు. వారంతా సురేష్‌ను మట్టుబెట్టాలని నిర్ణయించుకున్నారు.

ఈ నేపథ్యంలో శనివారం రాత్రి మద్యం దుకాణం వద్దకు వచ్చిన పెద్దాడ సురేష్‌పై వినోద్, సురేష్, ప్రశాంత్‌లు కత్తులు, రాడ్డుతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. అక్కడి నుంచి రఘు అనే వ్యక్తి ఆటోలో పారిపోయారు. కేసు నమోదు చేసిన పోలీసులు దాడి చేసిన దుండగులను పట్టుకోవడానికి బృందాలను నియమించారు. అయితే పెద్దాడ సురేష్ చికిత్స పొందుతూ కేజీహెచ్‌లో మృతి చెందడంతో దాడికి పాల్పడిన వారంతా రాజమండ్రి, విజయవాడ వెళ్లిపోయారు. అక్కడి నుంచి నేరుగా మంగళవారం కోర్టులో లొంగిపోయా రు. దీంతో కోర్టు వారికి రిమాండ్ విధించింది. నిందితులను ద్వారకా పోలీసులు సెంట్రల్ జైలుకు మంగళవారం సాయంత్రం తరలించారు.

బాలుడిని నోట కరుచుకుని పరుగులు తీసిన కుక్క

- భయభ్రాంతులకు గురైన జనం
- ఓ యువకుడు రక్షించడంతో నిలిచిన చిన్నారి ప్రాణాలు

సాగర్‌నగర్ : జీవీఎంసీ ఆరో వార్డు గుడ్లవానిపాలెంలో మంగళవారం ఆరుబయట ఆడుకుంటున్న చిన్నారిపై కుక్క దాడి చేసి నోటకరుచుకుని పరుగులు తీసింది. ఓ యువకుడు సాహసించి రక్షించడంతో తీవ గాయాలతో చిన్నారి బతికిబయటపడ్డాడు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

ఒడిశా నుంచి ఉపాధి నిమిత్తం వచ్చిన బిసాయ్ సహదేవ్ కుటుంబంతో గుడ్లవానిపాలెంలో ఉంటున్నారు. అతడి



తీవ్ర గాయాల పాలైన చిన్నారి భక్తురామ్

కుమారుడు బి.భక్తురామ్ (5) మంగళవారం ఉదయం ఆడుకుంటుండగా ఓ కుక్క చిన్నారి తలను నోట కరుచుకుని పరుగులు తీసింది. బాధతో చిన్నారి విలవిల్లాడుతుండగా, అది చూసిన అందరూ హడలిపోయారు. అంతలో పిల్లి నరసింహారెడ్డి అనే యువకుడు ధైర్యం చేసి కుక్కను నియంత్రించి చిన్నారిని కాపాడారు.

తీవ్ర గాయాల పాలైన భక్తురామ్‌ను తొలుతగా సాగర్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సలహా మేరకు కేజీహెచ్‌కు తరలించారు. ప్రస్తుతానికి బాలుడి ఆరోగ్యస్థితి బాగున్నప్పటికి ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలని తల్లిదండ్రులకు వైద్యులు సూచించారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

ఆశీల్‌మెట్ట : ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళను బెదిరించి నాలుగు తులాల బంగారం గొలుసు లాక్కొని పరారైన నిందితుడిని మంగళవారం మూడో పట్టణ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. కె.కోటపాడుకు చెందిన పాల వెళ్లి (22) గత నెల 25 న చిన్నవాల్తేరులోని ఒక ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళ ఇంటిలో ఉండగా, మేడపైకి వెళ్లి కింద ఇంటికి వచ్చా మని వాళ్లు లేరు కొంచెం మంచినీరు కావాలని అడిగాడు. దీంతో ఆమె లోపలకు వెళ్లగా వెంటనే తాను లోపలకు వెళ్లి మహిళను నిర్బంధించి ఆమె మెడలో ఉన్న నాలుగు తులాల బంగారం గొలుసు లాక్కొని అక్కడ నుంచి బయటకు వచ్చి తలుపు గెడపెట్టి పరారయ్యాడు బాధితురాలి ఫిర్యాదు మేరకు మూడో పట్టణ క్రైం పోలీసులు దార్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేశారు.

సంక్షిప్తం

డ్రంకన్, డ్రైవ్‌లో 21 మందికి జరిమానా : ఐదుగురికి జైలుశిక్ష

పరవాడ, జనవరి 2 : పరవాడ పీఎస్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన 21 మందికి అనకాపల్లి మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేటివ్ రూ.21వేల 800 జరిమానా విధించారని పరవాడ ట్రాఫిక్ ఎస్‌ఐ రమేశ్ తెలిపారు. వీరిలో మునగపాక మండలం వెంకటాపురంనకు చెందిన ఆర్‌ఎస్ నాయుడు, పరవాడ మండలం తాడి గ్రామానికి చెందిన ఎం.గంగరాజు, సోమినాయుడుపాలెంనకు చెందిన ఎస్.అక్కునాయుడు, గాజువాక గుడివాడ అప్పన్నకాలనీకి చెందిన ఎం.దేముడు, శ్రీనగర్‌కు చెందిన ఎన్.సత్యనారాయణకు జరిమానాతో పాటు మూడు రోజుల జైలు శిక్ష విధించినట్టు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. తాగి వాహనాలు నడపవద్దని ఎస్‌ఐ రమేశ్ వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

లారీ ఢీకొని ఒకరి మృతి



నాయుడు (ఫైల్‌ఫొటో)

సబ్బవరం : సబ్బవరం కోమటివీధికి చెందిన గండి నాయుడు(35)వ్యవసాయ కూలి. మంగళవారం ఉదయం జోడుగుళ్ల నుంచి వెళుతుండగా అనకాపల్లి నుంచి పెందుర్తి వైపు వెళుతున్న లారీ ఢీకొంది. నాయుడు లారీ వెనుక చక్రాల కింద పడిపోవడంతో పర్లాంగు దూరం ఈడ్చుకొని పోయింది. దీంతో నాయుడు చక్రాల కింద నలిగిపోయి మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను పోలీసులకు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

పద్మనాభం, జనవరి 2 : మండలంలోని మద్ది గ్రామంలో ఓ యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటనపై పద్మనాభం పోలీసుస్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. దీనిపై పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మద్ది గ్రామానికి చెందిన జలగడుగుల నర్శింహం(21) ప్రతిరోజు మద్యం తాగి వస్తుండడంతో డిసెంబరు31న తల్లి లక్ష్మి మందలించింది. దీంతో ఇంట్లోని సామాన్లనుచిందరవందర చేసి నర్శింహం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. మద్ది గ్రామం సమీపంలోని చెరకు కాటా వద్ద ఉన్న మామిడి తోటలో మంగళవారం చెట్లుకు ఉరి వేసుకుని ఉన్నవిషయాన్ని స్థానికులు కుటుంబసభ్యులకు తెలిపారు. దీంతో తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు సీఐ వై.కె.కిషోర్‌కుమార్ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రూ.మూడున్నర కోట్లతో క్రీడా సదుపాయాలు



రెండు జిమ్నాజియాలు ఏర్పాటు ▸▸ రెండు మైదానాలు అభివృద్ధి ▸▸ ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య నాగేశ్వరరావు

విశాఖపట్నం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలో క్రీడా సదుపాయాలను విస్తృత పరచనున్నట్టు ఉప కులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు తెలిపారు. విద్యార్థులకు అన్ని రకాలుగా క్రీడలకు సంబంధించి మౌలిక వసతులు కల్పించేందుకు మూడున్నర కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. మంగళవారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ రూ.50 లక్షలతో దక్షిణ క్యాంపస్‌లో గోల్డెన్ జూబ్లీ మైదానాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఈ మైదానంలో అన్ని రకాల క్రీడలను అనుగుణంగా ప్రస్తుతం పనులు జరుగుతున్నాయన్నారు. మైదానం చుట్టూ రన్నింగ్ ట్రాక్, ఫుట్‌బాల్, ఇతర క్రీడలకు అనుగుణంగా సదుపాయాలు ఉంటాయన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన మైదానాన్ని కూడా మరో రూ.50 లక్షలతో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ మైదానం చుట్టూ చిన్నపాటి ప్రహరీ నిర్మించి లోపల రన్నింగ్ ట్రాక్, మైదానం చదును చేస్తామన్నారు. మైదానం నుంచి మట్టి రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మైదానం అభివృద్ధి చేశాక బయట కార్యక్రమాలకు ఇచ్చే విధానానికి స్వస్తి చెబుతామన్నారు. గోల్డెన్ జూబ్లీ మైదానానికి ఆనుకుని ప్రస్తుతం వున్న జిమ్నాజియం పక్కన రూ.కోటిన్నరతో మరో జిమ్నాయం నిర్మిస్తున్నామని నాగేశ్వరరావు తెలిపారు. త్వరలో ఈ పనులు పూర్తవుతాయని, దీంతో అదనంగా షటిల్ కోర్టులు సమకూరుతాయన్నారు. ఇదే ప్రాంగణానికి సమీపంలో ప్రస్తుతం ఉన్న క్రీడా హాస్టల్‌కు ఆనుకుని మరో హాస్టల్‌ను రూ.50 లక్షలతో నిర్మిస్తున్నామని చెప్పారు. దీంతో వర్సిటీలో జరిగే క్రీడలకు బయట ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు వసతికి ఇబ్బంది ఉండదన్నారు. ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో బాస్కెట్‌బాల్ కోర్టుకు ఆనుకుని కొత్తగా రూ.50 లక్షలతో జిమ్నాజియంను అన్ని వసతులతో నిర్మిస్తామని వీసీ తెలిపారు.

నేటి నుంచి మేజర్ పోర్ట్సు క్యారమ్స్, టేబుల్ టెన్నిస్ టోర్నీ

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 2: విశాఖపట్నం పోర్టు స్పోర్ట్సు కౌన్సిల్ ఆధ్వర్యంలో అఖిల భారత మేజర్ పోర్ట్సు క్యారమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి.

నాకౌట్ పద్ధతిలో జరిగే క్యారమ్స్ పోటీల్లో డిఫెండింగ్ చాంపియన్ ముంబైతో పాటు చెన్నై, జేఎన్‌పీటీ, కాండ్లా, మార్మగోవా, ఎన్‌ఎంపీటీ, విశాఖ జట్లు తలపడతాయి. చెస్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ విశాఖ పోర్టుతో పాటు చెన్నై, ఎన్నోర్ పోర్టు, జేఎన్‌పీటీ, కాండ్లా, మార్మగోవా, ముంబై, న్యూ మంగుళూరు జట్లు పోటీ పడతాయి. సూపర్ లీగ్ పద్ధతిలో జరిగే టేబుల్ టెన్నిస్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ ముంబై, ఆతిథ్య విశాఖతోపాటు కాండ్లా, కోల్‌కతా, న్యూ మంగుళూరు జట్లు తలపడతాయని విశాఖ పోర్టు స్పోర్ట్సు ఆఫీసర్ ఒలింపియన్ ఎంవీ మాణిక్యాలు తెలిపారు.

శివ కృష్ణ అజేయ సెంచరీ.. సీసీవీ విజయం

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 2:



శివకృష్ణ

వీడీసీఏ నిర్వహిస్తున్న ఐదో డివిజన్ లీగ్ టోర్నీలో భాగంగా మంగళవారం జింక్ గ్రౌండ్‌లో జరిగిన సీసీవీ క్రికెట్ క్లబ్ 194 పరుగుల భారీ తేడాతో సీసీడబ్ల్యు జట్టుపై ఘన విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన సీసీవీ జట్టు నిర్ణీత 40 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 343 పరుగుల భారీ స్కోరు చేసింది. ఎన్.శివకృష్ణ అద్భుతమైన బ్యాటింగ్‌తో అజేయ సెంచరీ (112 నాటౌట్) సాధించగా... ఎస్‌టీ.రాజు హాఫ్ సెంచరీ (59), క్రాంతికుమార్ 45 పరుగులతో రాణించారు. సీసీడబ్ల్యు బౌలర్లు విజయ్ నాలుగు, ఎంకే పాండే మూడు వికెట్లు తీశారు. భారీ లక్ష్య ఛేదనలో సీసీడబ్ల్యు జట్టు 26.5 ఓవర్లలో 149 పరుగులకు కుప్పకూలి ఓటమిపాలైంది. జట్టులో జి.విజయ్ చంద్ర (37) మినహా మిగిలినవారంతా విఫలమయ్యారు. సీసీవీ బౌలర్లలో రాజు మూడు వికెట్లు తీయగా...గోపాలకృష్ణ, క్రాంతి చెరో రెండు వికెట్లు దక్కించుకున్నారు.

7న అనకాపల్లిలో జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

సీతంపేట, జనవరి 2: స్వామి వివేకానంద 155వ జయంతి సందర్భంగా జన జాగరణ సమితి ఆధ్వర్యంలో జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఈ నెల ఏడున అనకాపల్లి రైల్వేస్టేషన్ రోడ్డు రామాలయం వద్ద జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు విశాఖ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.గురునాథరావు తెలిపారు.

ద్వారకానగర్‌లోని పౌరగ్రంథాలయంలో జన జాగరణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గురునాథరావు మాట్లాడుతూ ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన యువకుల చేతిలో దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్న స్వామి వివేకానంద సందేశం మేరకు జన జాగరణ సమితి బాడీ బిల్డింగ్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. 50 కిలోల లోపు నుంచి 75 కిలోల విభాగాలలో పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీలకు సంబంధించిన పూర్తి వివరాలకు 9553115056, 9966860419 సెల్ నంబర్‌లను నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో జన జాగరణ సమితి జిల్లా అధ్యక్షుడు జి.స్వరూప్, రాజు, అనుదీప్, వాసు, కె.దామోదర గుప్త, మహమ్మద్, మహేంద్రరెడ్డి, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రెవెన్యూలో పలువురికి పదోన్నతులు

విశాఖపట్నం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా రెవెన్యూ శాఖలో పలువురికి పదోన్నతులు కల్పిస్తూ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తహసీల్దారు కార్యాలయాల్లో జూనియర్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న 18 మందికి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించారు. ఏడుగురు ఆఫీస్ సబాఆర్డినేట్ ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తూ పోస్టింగ్‌లు ఇచ్చారు.

సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి పొందినవారు..

పేరు	ప్రస్తుతం	కొత్త స్థానం
ఎం.లక్ష్మీకాంత్	అరకులోయ	వి.మాడుగుల
మోహన్‌రావు	పాడేరు	నర్సీపట్నం
ప్రదీప్‌కుమార్	కలెక్టరేట్	కలెక్టరేట్
వై.వెంకటేష్	కలెక్టరేట్	కలెక్టరేట్
బాలమజ్జి	డుంబ్రిగుడ	నర్సీపట్నం
మంగరాజు	విశాఖ అర్బన్	ఏఎస్‌వో ఆఫీస్
పి.మత్స్యకొండబాబు	జి.మాడుగుల	నర్సీపట్నం
వై.వెంకటేశ్వరరావు	వి.మాడుగుల	చీడికాడ
ఐ.రమణ	కలెక్టరేట్	సబ్బవరం
ఎస్.ఎస్.బి.ప్రసాద్	ఎస్.రాయవరం	నర్సీపట్నం
జి.కాసులమ్మ	గాజువాక	కలెక్టరేట్
తలుపులేశ్వరరావు	కశింకోట	అనకాపల్లి
రాజేశ్వరి	కలెక్టరేట్	ఏపీఐఐసీ, విశాఖ
శివకుమార్	ఎలమంచిలి	కలెక్టరేట్
చిన్నబ్బాయ్	గొలుగొండ	నాతవరం
ముంతాజ్ బేగం	కలెక్టరేట్	కలెక్టరేట్(ల్యాండ్స్)
రామారావు	విశాఖ అర్బన్	కలెక్టరేట్
చిట్టిబాబు	ఆనందపురం	పెందుర్తి

జూనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి పొందినవారు..

పేరు	ప్రస్తుతం	కొత్తస్థానం
చిట్టిరాజు	సర్క్యూట్ హౌస్	విశాఖ అర్బన్
అప్పారావు	అచ్యుతాపురం	మాకవరపాలెం
నర్సింగరావు	కలెక్టరేట్	పెదగంట్యాడ
డి.రమేష్	సర్క్యూట్ హౌస్	విశాఖ అర్బన్
కొండయ్య	పాడేరు	సబ్‌కలెక్టరేట్, పాడేరు
బేగమ్	కలెక్టరేట్	విశాఖ అర్బన్
సతీష్	ఆనందపురం	భీమిలి

అర్జీలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి

జన్మభూమి సభల తీరును సమీక్షించిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జన్మభూమి-మాఊరు సభల్లో అందుతున్న ఫిర్యాదులను వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మొదటి రోజు జరిగిన జన్మభూమి సభల తీరును సమీక్షించారు. మండల ప్రత్యేకాధికారుల బృందం విధుల పట్ల అలసత్వం వహించకుండా పని చేయాలన్నారు. గ్రామ సభల్లో స్వీకరించిన ఫిర్యాదులను ఫారం-ఏ, బీలను ఏ రోజుకా రోజు అప్‌లోడ్ చేయలన్నారు. ఫొటోలను విలేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో పెట్టాలని సూచించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల ఐదున నర్సీపట్నం నియోజకవర్గం ధర్మసాగరం రానున్నారని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ప్రత్యేకాధికారి వైవీ అనురాధ, సీపీవో రామశాస్త్రి, ఎన్ఐసీ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సిటీ డైరీ

city diary

▸▸ పౌర గ్రంథాలయంలో సాయంత్రం 4 గంటలకు సావిత్రీబాయి పూలే జయంతి

▸▸ ఏయూ కాన్వొకేషన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సత్కారం

▸▸ చిన్నవాల్తేరు మునిపల్ హైస్కూల్‌లో ఉదయం 10.30 గంటలకు సమాజ చైతన్య వేదిక ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమం

▸▸ ఆరిలోవలో ఉదయం 10 గంటలకు జన్మభూమి కార్యక్రమం. హాజరు కానున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

క్రీడా వార్తలు



విజేతలతో డీఆర్ఎం మథుర్

టీ20 క్రికెట్ విజేత తూర్పు కోస్తా రైల్వే

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 2: జైపూర్‌లో జరిగిన బిజు పట్నాయక్ టీ20 నాకౌట్ టోర్నీలో తూర్పు కోస్తారైల్వే వాల్తేరు డివిజన్ చాంపియన్‌గా నిలిచింది. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, ఆంధ్ర వంటి పటిష్ఠమైన జట్లతో ఫైనల్స్‌కు చేరిన రైల్వే జట్టు ఫైనల్స్‌లో ఆతిథ్య జైపూర్-ఏపై మూడు వికెట్ల తేడాతో గెలుపొంది ప్రతిష్ఠాత్మక ట్రోఫీని సొంతం చేసుకున్నది. రైల్వే కెప్టెన్ మధుసూధనరావు హ్యాట్రిక్‌తో ఆరు వికెట్లు తీసి జైపూర్ బ్యాట్స్‌మెన్లను పెవిలియన్ దారిపట్టించాడు. ఆల్‌రౌండర్ ప్రతిభతో జట్టుకు విజయంతో పాటు ట్రోఫీని అందించిన కెప్టెన్ మధుసూధనరావు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డుతో పాటు టోర్నీ బెస్ట్ బౌలర్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా వాల్తేరు డివిజన్ డీఆర్ఎం ముకుల్ శరణ్ మథుర్ మంగళవారం జట్టు సభ్యులను అభినందించి రానున్న టోర్నీల్లో ప్రతిభ కనబరిచి చాంపియన్లుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్సు ఆఫీసర్, సీనియర్ డీపీవో డాక్టర్ సక్కీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి బి.అప్పన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మణిరత్నం భారీ సెంచరీ.. ఏబీసీ జట్టు గెలుపు

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 2:



మణిరత్నం

వీడీసీఏ నిర్వహిస్తున్న జిల్లా లీగ్ టోర్నీలో భాగం మంగళవారం వీడీసీఏ-బీ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో అసోసియేషన్ ఆఫ్ భీమిలి క్రికెటర్స్ (ఏబీసీ) 106 పరుగుల భారీ తేడాతో డైనమిక్ జట్టుపై ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఏబీసీ నిర్ణీత 33 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 347 పరుగుల భారీ స్కోరు చేసింది. పి.మణిరత్నం వీర విహారం చేసి భారీ సెంచరీ (187) సాధించాడు. తొలి బంతి నుంచి విరుచుకుపడిన మణిరత్నం ఒక దశలో అనూహ్యంగా చెలరేగడంతో కేవలం 89 బంతుల్లో 14 బౌండరీలు, 12 సిక్సర్లతో 187 పరుగులు చేసి డబుల్ సెంచరీ చేజారాడు. సీహెచ్ చిన్నారావు 30, ఎస్కే ఇస్మాయిల్ 20 పరుగులతో రాణించారు. డైనమిక్ బౌలర్లలో కె.సందీప్ ఐదు, పీకేకే రెడ్డి మూడు వికెట్లు తీశారు. భారీ లక్ష్య ఛేదనలో డైనమిక్ నిర్ణీత 33 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 241 పరుగులు చేయడంతో ఓటమి చెందింది. పీకేకే రెడ్డి (90) సెంచరీ చేజారగా...ఎంవీ గిరి 29, కేవీ.రమణమూర్తి 22 పరుగులు చేశారు. ఏబీసీ బౌలర్లలో నరేష్ నాలుగు, అనంతకుమార్ రెండు వికెట్లు తీశారు.


Describe Darwin's theory of evolution

10th Biology

Heredity


1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.

2. Variations form the basis of heredity.

3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.

2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.

3. Genetic drift provides diversity without any adaptation.

4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.

The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:


1. DNA studies.

2. Number of chromosome is same,

3. All have a common ancestor.

4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.


The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)

With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.

The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.

Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

What do you do to start the slide show

Computer Awareness

1. **Object Oriented Programming (OOP) is a _______philosophy:**
   a) Network b) Design
   c) Data Type d) None of These
2. **OOP uses a different set of programming languages than old procedural programming languages such as:**
   a) C b) Pascal c) Both of Above
   d) None of These
3. **One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:**
   a) Networks b) Modules
   c) Data Slates d) None
4. **Which among the following definitions are correct:**
   a) Object - Any entity that has state and behavior is known as an object.
   b) Class - Collection of objects is called class. It is logical entity.
   c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
   d) All of the above
5. **Which one among the following is incorrect about 'class':**
   a) A class is simply a representation of the type of object.
   b) It is blueprint or plan or template that describes the details of an object.
   c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These
6. **______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:**
   a) Object b) Inheritance
   c) Class d) None of These
7. **An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that _______:**
   a) Object b) Interface
   c) Package d) None of These
8. **A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:**
   a) Inheritance b) Object
   c) Package d) None of These
9. **SRP stands for:**
   a) Server Responsibility Principle
   b) Single Responsibility Principle
   c) Standard Responsibility Principle
   d) None of These
10. **OCP stands for:**
    a) Open Closed Principle
    b) Open Class Principle
    c) Organized Closed Principle
    d) None of These
11. **LSP stands for:**
    a) Local Substitution Principle
    b) Liskov Substitution Principle
    c) Labeled Substitution Principle
    d) None of These
12. **DIP stands for:**
    a) Domain Inversion Principle
    b) Diodic Inversion Principle
    c) Dependency Inversion Principle
    d) None of These
13. **ISP stands for:**
    a) Interface Segregation Principle
    b) Internet Segregation Principle
    c) Informal Segregation Principle
    d) None of These
14. **OOP was practiced in the:**
    a) 1970s b) 1980s
    c) 1960s d) None of These
15. **Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:**
    a) 1930s b) 1960s
    c) 1950s d) None of These
16. **Full form of DOS:**
    a) Disk Operating System
    b) Disk Operating Software



    c) Digital Output System
    d) None of These
17. **DOS file names are restricted to:**
    a) 5 Characters
    b) 6 Characters
    c) 8 Characters
    d) None of These
18. **OLE stands for:**
    a) Operational Linking and Enabling
    b) Object Linking and Enabling
    c) Object Linking and Embedding
    d) None of These
19. **Which shows the name of file:**
    a) Title Bar b) Menu Bar
    c) Standard Tool Bar
    d) None of These
20. **Open, Print and Save display on:**
    a) Menu Bar b) Standard Tool Bar
    c) Title Bar d) None of These
21. **Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:**
    a) Menu Bar b) Formatting Tool Bar
    c) Standard Tool Bar
    d) None of These
22. **Presentations made on:**
    a) MS Word b) MS Excel
    c) MS Power Point
    d) None of These
23. **Slides prepares in:**
    a) MS Word b) MS Power Point
    c) MS Excel d) None of These
24. **Full form of DBMS:**
    a) Data Base Management System
    b) Document Base Management System
    c) Digital Base Management System
    d) None of These
25. **RDBMS means:**
    a) Relational Data Base Management System
    b) Reliable Data Base Management System
    c) Relational Document Base Management System d) None of These
26. **Full form of WWW:**
    a) World Wire Web
    b) World Wide Web
    c) World Width Web
    d) None of These
27. **Full form of IP:**
    a) Internet Programming
    b) Internet Protection
    c) Internet Protocol
    d) None of These
28. **PPP stands for:**
    a) Point Power Protocol
    b) Point to Point Protocol
    c) Power Point Presentation
    d) None of These
29. **URL is:**
    a) Uniform Resource Locator
    b) Universal Region Locator
    c) Uninterrupted Resource Locator
    d) None of These
30. **KVM stands for:**
    a) Keyboard Verstality in Mouse
    b) Keyboard, Video, Mouse
    c) Keyboard, Video, Music
    d) None of These
31. **SAN refers to:**
    a) Storage Area Network
    b) Sample Annual Numbers
    c) Search Access Network
    d) None of These
32. **Full form of COMPUTER is:**
    a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
    b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
    c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
    d) None of These
33. **COBOL is:**
    a) Common Business Oriented Language
    b) Computer Basics in Other Language
    c) Computer Business Oriented Language
    d) None of These
34. **Ctrl + A is for:**
    a) To Save b) To Select Whole Area
    c) To Bold d) None of These
35. **Ctrl + S is for:**
    a) To Italic b) To Redo
    c) To Save d) None of These
36. **SIM means:**
    a) Speed In Mobile
    b) Special Identity Module
    c) Subscriber Identity Module
    d) None of These
37. **CPU is:**
    a) Control Processing Unit
    b) Computer Programming Unit
    c) Central Processing Unit
    d) None of These
38. **Cable TV network is example of:**
    a) MAN b) LAN
    c) VAN d) None of These
39. **RAM stands for:**
    a) Read Access Memory
    b) Random Access Memory
    c) Rewritable Access Memory
    d) None of These
40. **ROM stands for:**
    a) Read Operating Memory
    b) Random Oriented Memory
    c) Read Only Memory
    d) None of These
41. **Which device connects LAN to Internet :**
    a) HTML b) Bridge
    c) Router d) None of These
42. **Sending an E-mail is similar to:**
    a) Drawing a Picture
    b) Talking On the Phone
    c) Writing a Letter
    d) None of These
43. **What do you do to start the slide show:**
    a) Click on Go
    b) Click on Slide Show Icon
    c) Turn on Transition d) None of These
44. **To print the power point presentation, press:**
    a) Ctrl + K b) Ctrl + T
    c) Ctrl + P d) None of These
45. **Shortcut key for Subscript is:**
    a) Ctrl + = b) Ctrl + -
    c) Ctrl + Shift + = d) None of These
46. **Shortcut Key for Superscript is:**
    a) Ctrl + = b) Ctrl + -
    c) Ctrl + Shift + = d) None of These
47. **Shortcut Key for insert hyperlink in document is:**
    a) Ctrl + H b) Ctrl + K
    c) Ctrl + L d) None of These
48. **We can detect spelling and grammar error by:**
    a) Press Shift + F7 b) Press F7
    c) Press Alt + F7 d) None of These
49. **Shortcut Key for font dialog box is:**
    a) Ctrl + F b) Ctrl + G
    c) Ctrl + D d) None of These
50. **Shortcut Key for Find and Replace dialog box is:**
    a) Ctrl + H b) Ctrl + F
    c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

శవాలపై కాసులు!



మార్చురీ వద్ద మృతుల బంధువులు

... మొదటి పేజీ తరువాయి

అయిన వారిని పోగొట్టుకున్న దుఃఖంలో ఉన్నవారిని డబ్బు కోసం కేజీహెచ్ మార్చురీ వద్ద పిశాచాలు పీక్కు-తింటున్నాయి. మృతదేహాన్ని భద్రపరిచేందుకు, పోస్టు మార్టానికి...ఇలా ప్రతి దానికి ఒక రేటు పెట్టాయి. కుటుంబసభ్యులు, సన్నిహితులను కోల్పోయిన బాధలో వున్న వారిని మరింత క్షోభకు గురిచేస్తున్నాయి. మార్చురీలో సాగుతున్న దోపిడీపై 'ఆంధ్రజ్యోతి' కథనం...

బేరం కుదిరితేనే..

మృతిచెందిన వ్యక్తి కుటుంబ సభ్యుల పరిస్థితిని బట్టి మార్చురీ సిబ్బంది రేటు ఫిక్స్ చేస్తారు. ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన కిందిస్థాయి సిబ్బంది ఒకరు ముందుగా మృతదేహాన్ని తీసుకువచ్చిన వారి బంధువుల వద్దకు వెళ్లి పరిస్థితిని అంచనా వేస్తారు. ఆర్థికంగా కలిగిన వారుగా భావిస్తే రేటు భారీగా చెబుతారు. పోస్టు మార్టం చేయడానికి సిద్ధమవుతున్న దశలో మార్చురీలోని కిందిస్థాయి సిబ్బంది మృతుడి బంధువుల వద్దకు వచ్చి ఇవ్వాల్సిన మొత్తాన్ని వివరిస్తారు. అందుకు వారు సరే అంటే వెంటనే పోస్టుమార్టానికి అధికారులు సిద్ధమవుతారు. కాదు..కూడదు అనే మాటలు వస్తే 'తరువాత చేద్దాం...మీకంటే ముందుగా వచ్చిన వారివి పూర్తవ్వనివ్వండి...' అంటూ జాప్యం చేస్తారు. ఒకవేళ సదరు సిబ్బంది చెప్పిన మొత్తం ఇవ్వడానికి మృతుడి బంధువులు అంగీకరిస్తే వెంటనే పోస్టుమార్టం పూర్తిచేసేందుకు వైద్యులు సిద్ధమవుతారు.

నలుగురు వైద్యులు

ఆంధ్రా మెడికల్ కళాశాలలోని ఫోరెన్సిక్ విభాగం ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహిస్తారు. ఈ విభాగంలో ముగ్గురు వైద్యులు, ఒక సీనియర్ రెసిడెంట్ పోస్టుమార్టం ప్రక్రియను నిర్వహిస్తారు. వీరికి సహాయంగా ఈ విభాగంలో పనిచేసే స్వీపర్లు, కిందిస్థాయి సిబ్బందినే తోటీలుగా వినియోగించుకుంటున్నారు. అయితే ఈ విభాగంలో పనిచేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడం, తదితర కారణాల వల్ల వసూళ్లకు పాల్పడుతున్న విషయం తెలిసినా ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోతున్నారని చెబుతున్నారు.

శోకంతో పని లేదు..

కుటుంబ సభ్యుడిని కోల్పోయి వేదనలో ఉన్నా...ఇక్కడి సిబ్బంది అవేమీ పట్టించుకోకుండా డబ్బు కోసం వేధిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఒకపక్క కుటుంబ సభ్యుడిని కోల్పోయామన్న శోకంతో పాటు..డబ్బు చెల్లించాలన్న వేధింపులు మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయంటున్నారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో వున్న ఎంతోమంది అప్పటికప్పుడు బంధువుల వద్దో, ఇతరుల వద్దో అప్పు చేసో, తమ దగ్గర ఉన్న వస్తువులను విక్రయించో వారికి డబ్బు ముట్టజెబుతున్నారు.

బహిరంగ రహస్యమే..

మార్చురీలో జరిగే దందా గురించి ఎవరికీ తెలియదనుకుంటే పొరపాటు. ఎందుకంటే ఇక్కడి వసూళ్ల గురించి అందరికీ తెలుసు. మార్చురీలో వసూళ్ల గురించి కేజీహెచ్‌లో కిందిస్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకూ బహిరంగంగానే మాట్లాడుకుంటారు.

డిమాండ్‌ను బట్టి రేటు..

సాధారణంగా కేజీహెచ్ మార్చురీలో ప్రతిరోజూ సగటున 5-8 వరకు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహిస్తారు. అయితే కొన్ని సందర్భాల్లో వీటి సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. అటువంటి సమయంలో వేగంగా పోస్టుమార్టం కావాలనుకునేవారు ఎక్కువ మొత్తంలో చెల్లించేందుకు ముందుకువస్తే వారి పని వేగంగానే పూర్తవుతుంది. నిరుపేదలు, డబ్బు చెల్లించలేని వారుంటే వారికి రెండు రోజులు కూడా పట్టేందుకు అవకాశముంటుంది. అంటే పోస్టుమార్టం పూర్తికావడం మృతుడి బంధువులు చెల్లించే మొత్తాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. పోస్టుమార్టం మరీ వేగంగా కావాలనుకుంటే రూ.6000 నుంచి 7000 వరకూ తీసుకుంటున్నట్టు తెలుస్తోంది.

రూ.4 వేలు చెల్లించాల్సిందే..

కనీసం నాలుగు వేల రూపాయలన్నా తీసుకువస్తే గానీ ఇక్కడ పని పూర్తి కాదన్నది అందరూ చెప్పుకునే మాట. బతికేందుకు అవసరమైన చికిత్సకు ఈ ఆస్పత్రిలో పైసా ఖర్చు చేయాల్సిన అవసరం లేదు గానీ, చనిపోతే మాత్రం తప్పకుండా ఖర్చు వుంటుందని అంటుంటారు. పోస్టుమార్టం ప్రారంభించే ముందు మృతదేహం ప్యాకింగ్ కోసం అంటూ రూ.1000-1500 వరకు తీసుకుంటారు. పోస్టుమార్టం నిర్వహించే వైద్యుడికి మృతుడి బంధువుల సామర్థ్యాన్ని బట్టి రూ.2000 నుంచి రూ.3500 వరకు చెల్లించుకోవాల్సి ఉంటుంది. పోస్టుమార్టంలో వైద్యులకు సహకరించే తోటికి రూ.1000 నుంచి రూ.1500 వరకు ఇవ్వాల్సి ఉంటుంది. మరీ నిరుపేద, సాధారణ కుటుంబాలకు చెందినవారైతే మొత్తం రూ.4000 చెల్లించాల్సి వుంటుంది.

రూ.3500 అడిగారు..



- రామారావు, బొబ్బిలి

మా బావ మరిది ప్రమాదవశాత్తూ చనిపోతే పోస్టుమార్టం నిమిత్తం ఇక్కడకు తీసుకువచ్చాం. రూ.3500 అవుతుందని చెప్పారు. ఆర్థికంగా ఇబ్బందు లున్న కుటుంబమని చెప్పినా పట్టించుకోలేదు. ఇస్తేనే వేగంగా పని జరుగుతుందని చెప్పారు. ఎందుకు ఇవ్వాలని అడిగితే ఎవరూ పట్టించు కోవడం లేదు. వాళ్లతో గొడవపడి పోస్టుమార్టం లేట్ చేయించుకునే కంటే డబ్బు లు చెల్లించి వేగంగా పని చేయించుకుని వెళ్లిపోవాలని తప్పనిసరి పరిస్థితుల్లో అప్పు చేసి మరీ వాళ్లకు డబ్బులు ఇచ్చాం. రూ.5 వేలు ఉంటేగానీ పోస్టుమార్టం కూడా చేసుకోలేని పరిస్థితి ఇక్కడ ఉంది.

పేదోళ్లు అని చెప్పినా వినలేదు

- ప్రకాశ్, అగనంపూడి

మా దగ్గరి బంధువు దుర్గమ్మ ప్రమాదవశాత్తూ చనిపోయింది. పోస్టుమార్టం కోసం ఇక్కడికి తీసుకువచ్చాం. ఇక్కడి అధికారులు, సిబ్బంది భారీగా డబ్బు డిమాండ్ చేశారు. ఇక్కడికి తీసుకురావడానికి మా వాళ్లంతా కలిసి కొంత మొత్తం ఎత్తుకుని వచ్చాం. ఒక్క చిన్నబాబు మాత్రమే వాళ్ల కుటుంబంలో మిగిలాడు..పేదోళ్లు అని చెప్పినా వినలేదు. డబ్బులు ఇస్తే పని జరుగుతుందన్నారు. మృతదేహం ప్యాకింగ్ సామగ్రికి మొదట రూ.1000 ఇచ్చాం. డాక్టర్‌కు రూ.2500, తోటికి రూ.1200 ఇచ్చాం. అగనంపూడి తీసుకెళ్లేందుకు ప్రైవేట్ వాహనం డ్రైవర్‌కి రూ.2500 ఇచ్చాం.



లిఖితపూర్వంగా ఫిర్యాదు చేస్తే చర్యలు

- డాక్టర్ పీవీ సుధాకర్, ప్రిన్సిపాల్, ఆంధ్రా మెడికల్ కళాశాల

పోస్టుమార్టం నిర్వహించడానికి వైద్యులు డబ్బులు తీసుకుంటున్నారని చాలామంది చెబుతున్నారు. అయితే, ఎవరూ ఫిర్యాదు చేసేందుకు ముందుకురావడం లేదు. డబ్బులు అడి గినప్పుడు ఎవరైనా వచ్చి మాకు ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటాం. డబ్బు ఇచ్చిన వారిని అడిగితే పని వేగంగా కానివ్వడానికి ఇచ్చామని, 5 గంటల తరువాత కూడా పోస్టుమార్టం చేయడం వల్ల ఇచ్చామని చాలామంది చెబుతున్నారు. కొన్నిసార్లు పెద్ద పెద్ద వ్యక్తులు ఫోన్‌లు చేసి వైద్యులపై ఒత్తిడి తీసుకువచ్చి మరీ పోస్టుమార్టం పూర్తి చేయించుకుంటున్నారు. ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్‌లోని ఒక్కో వైద్యుడు ఏడాదికి 200కు మించి పోస్టుమార్టం నిర్వహించకూడదు. కానీ, ఇక్కడి సిబ్బంది కొరత, ఇతర కారణాల వల్ల అంతకంటే చాలా ఎక్కువ చేస్తున్నారు. ఇటువంటి అంశాలు కూడా డబ్బులు వసూళ్లకు కారణమవుతున్నాయి. ఏది ఏమైనా డబ్బులు తీసుకున్నట్టు తేలితే చర్యలు తప్పవు.

మధురవాడకు మహర్దశ

- 240 ఎకరాల్లో పర్యాటక ప్రాజెక్టు
- ఫైవ్ స్టార్ హోటల్, కన్వెన్షన్ సెంటర్
- మౌలిక సదుపాయాల అభివృద్ధి
- రిసార్ట్సు, గోల్ఫ్‌కోర్సు, హెలీప్యాడ్ ఏర్పాటు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

విశాఖపట్నంలో మధ్య తరగతి ప్రజలు సొంతిల్లు సమకూర్చుకోవడానికి ఆసక్తి చూపుతున్న మధురవాడకు మహర్దశ పట్టనుంది. ఇక్కడ పర్యాటకంతో పాటు స్థానిక ప్రజల అవసరాలు తీర్చేలా అనేక హంగులతో భారీ నిర్మాణాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మధురవాడలో ఐటీ పార్కునకు సమీపానున్న ఒక కొండపై 240 ఎకరాలను దీనికి కేటాయించింది. ఇక్కడ స్టార్ హోటల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు పార్క్ హోటల్ ముందుకు రాగా మరింత మంది వచ్చేలా చూడాలని, పోటీ వుంటే మంచి ప్రాజెక్టులు వస్తాయని ఇటీవల నిర్వహించిన సమావేశంలో సూచించారు. విశాఖలోని స్టార్ హోటళ్లలో మొత్తం అన్నీ కలిపి 2,500 గదులు కూడా లేవని రాబోయే ఐదేళ్లలో వీటి సంఖ్య 25 వేలకు చేరేలా చూడాలని సూచించారు. మధురవాడలోని ఈ కొండపై ఫైవ్ స్టార్‌తో పాటు మరిన్ని హోటళ్లకు అవకాశం కల్పించాలని ఆదేశించారు. వాటితో పాటు సమావేశాలు, సదస్సుల నిర్వహణకు భారీ కన్వెన్షన్ సెంటర్ కూడా నిర్మించనున్నారు. పర్యాటకుల కోసం రిసార్టులు, గోల్ఫ్ కోర్సులు, హెలిప్యాడ్ కూడా నిర్మిస్తారు. అన్ని రంగాలతో కలుపుకొని సమీకృతంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి జిల్లా అధికారులకు సూచించారు. పరిసరాల్లో గ్రీనరీ, సౌకర్యవంతమైన రహదారులు, హస్తకళలకు పెద్దపీట వేస్తూ కళాగ్రామాలు ఏర్పాటుచేస్తారు. ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ కోసం ఆధునిక వసతులు సమకూర్చనున్నారు. వీటన్నింటిని క్రోడీకరించి త్వరలో సమగ్ర నివేదిక రూపొందించి ముఖ్యమంత్రికి సమర్పిస్తారు. ఆ తరువాత ఇతర కార్యక్రమాలు చేపట్టేందుకు పర్యాటక శాఖ సన్నాహాలు చేస్తోంది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 5, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.




మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రోబో స్పెషల్ పోలీస్

మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.



ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మఱ్రిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్అథ్మ ▶ ....
2. ర్నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్బ ▶ ....
4. అథ్మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू

ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి





తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: ఫిబ్రవరి 26, 27, 28 ఉన్నాయి
రూ.100: ఫిబ్రవరి 26, 27, 28 ఉన్నాయి
శ్రీనివాసమ్: ఫిబ్రవరి 26, 27, 28 ఉన్నాయి
రూ.300 దర్శనం: ఫిబ్రవరి 1 నుంచి 28 వరకు ఉన్నాయి.
ఆర్జిత సేవలు: మార్చి 4వ తేదీన ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: జనవరి 24 వరకు ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్ ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేరు	29.0	21.0
విమానాశ్రయం	29.4	19.6

బుధవారం ఆకాశం నిర్మలంగా ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ మంగళవారం ఉదయం 7.30కు వాల్తేరులో 61, ఎయిర్ పోర్టులో 71, సాయంత్రం 5 గంటలకు వాల్తేర్‌లో 3, ఎయిర్ పోర్టులో 52 శాతంగా నమోదైంది.

గీతంలో దక్షిణ మండల మహిళా టెన్నిస్ పోటీలు ప్రారంభం

సాగర్‌నగర్, జనవరి 2: దక్షిణాది రాష్ట్రాలలోని విశ్వవిద్యాలయాలకు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) పర్యవేక్షణలో నిర్వహిస్తున్న దక్షిణ మండల మహిళా టెన్నిస్ పోటీలు మంగళవారం గీతం విశ్వవిద్యాలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల నుంచి 39 వర్సిటీల జట్లు ఈ పోటీలకు హాజరయ్యాయి. రైల్వే డీఆర్‌ఎం ముకుల్ శరణ్ మథుర్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. గీతం వీసీ ప్రొఫెసర్ ఎం.ఎస్.ప్రసాదరావు, ప్రోవైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ఎం.పోతరాజు, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. గీతం టెన్నిస్ కోర్టులో జరిగే ఈ పోటీలలో సుమారు 70 మంది క్రీడాకారిణులు ప్రాతినిత్యం వహిస్తున్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణులను ఎంపిక చేసి గీతంలో నాలుగో తేదీ నుంచి జరిగే అఖిలభారత స్థాయి అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలలో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తామని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రైల్వే డీఆర్‌ఎం ముకుల్ శరణ్ మథుర్

తొలిరోజు ఫలితాలు

మొదటి రోజు జరిగిన పోటీలలో మణిపాల్ విశ్వవిద్యాలయంపై ఎంజీ విశ్వవిద్యాలయం 7-4, 7-1 స్కోరుతో విజయం సాధించగా, ఏఎల్‌యూ జట్టుపై కాకినాడ జేఎన్‌టీయూ జట్టు 7-3, 7-2 స్కోరుతో గెలుపొందింది. అలాగే అన్నామలై యూనివర్సిటీ జట్టుపై రాయలసీమ జట్టు 7-4, 7-0 స్కోరుతో విజయం సాధించింది. కాగా తొలిరోజు 15 జట్లు హాజరు కాకపోవడంతో ప్రత్యర్థి జట్లను వాకోవర్ విజేతలుగా ప్రకటించారు.

పెందుర్తి
నియోజకవర్గం

పెందుర్తి - సబ్బవరం - పరవాడ - వేపగుంట - లంకెలపాలెం - నరవ

క్రీడల్లో జడ్పీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

లంకెలపాలెం, జనవరి2: లంకెలపాలెం జడ్పీ స్కూల్‌లో జరిగిన జోన్- 2 కబడ్డీ, ఖోఖో, బాల్‌బ్యాడ్మింటన్, రన్నింగ్ పోటీల్లో పెదముషిడివాడ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించారు. మంగళవారం విద్యార్థులను టీడీపీ ఇన్‌చార్జి బీ అప్పలనాయుడు, ఎంపీపీ అప్పలనాయుడు, జెడ్పీటీసీ అభినందించారు.



ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

సబ్బవరం /సబ్బవరం,రూరల్, జనవరి 2: మండలంలోని ఆరిపాక, బంగారమ్మపాలెం, గాలిభీమవరం గ్రామాల్లో మంగళవారం 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు ముగ్గులు పోటీలు, విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. బంగారమ్మపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. జన్మభూమిలో పింఛన్లు, రేషన్‌కార్డులు అందిస్తున్నామన్నారు. ఎవరైన అర్హులు ఉండిపోతే అక్కడికక్కడే ఆన్‌లైన్‌లో అప్‌లోడు చేసుకుంటే వచ్చే ఉగాదినాటికి అందచేస్తామన్నారు. బంగారమ్మపాలెం మిగిలిపోయిన అభివృద్ధి పనులన్నింటికీ నిధులు మంజూరు చేస్తానన్నారు. రూ.8 వేల కోట్లతో తాగునీరు అందిచే బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చికుందన్నారు. మోహాద్రి, తాటిపూడి రిజర్వాయర్లు నుంచి తాగునీటిని తరలిస్తామన్నారు. అన్ని గ్రామాలకు మినరల్ వాటర్‌తోపాటు ఇంటింటికీ కొలాయిలు ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎంపీడీవో బాబూరావు, తహసీల్దార్ పైల రామారావు రెండు బృందాలుగా ఏర్పడి నాలుగు గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆర్ఈసీఎస్ చైర్మన్ కొటాన అప్పారావు, డెయిరీ డైరెక్టర్ శరగడం శంకరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బొండా సత్యారావు, సర్పంచ్‌లు వడిసల రమేష్, దాడి అప్పారావు, ఎంపీటీసీ దొడ్డి అరుణ, ప్రకాష్, ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు, ఈవోఆర్డీ, సూర్యనారాయణ, ఎంఈవో నర్సింగరావు, ఏడీ వెటర్నరీ శ్రీనివాసరావు, గ్రామనాయకులు బొండా సత్యారావు పలువురు అధికారులుపలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



బంగారమ్మపాలెం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు



విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న అధికారులు

జన్మభూమిలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గొట్టివాడలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. బాలయోగి గురుకుల పాఠశాల విద్యార్థులు డాక్టర్ అంబేడ్కర్ పాటకు నృత్యం చేయగా, కస్తూర్బా గాంధీ బాలికలు స్వాగత నృత్యాన్ని ప్రదర్శించారు. మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి. విజేతలకు తహసీల్దార్ బహుమతులు అందచేశారు.

ఐఎస్ఎల్ నిర్మాణాలు పూర్తి చేస్తేనే మంచినీళ్లు ముడతా: తహసీల్దార్

ఇదిలావుండగా మంగళవారం గొట్టివాడలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ గ్రామంలో ఇంకా 25 ఐఎస్ఎల్ నిర్మాణాలు పూర్తి కావల్సి వున్నాయని గుర్తించారు. వాటిని పూర్తి చేయకపోవటంతో ఆగ్రహించారు. వాటిని పూర్తి చేసేవరకు గ్రామస్థులు ఇచ్చిన మంచినీరైనా ముట్టనని తెగేసి చెప్పారు. దీంతో సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ తప్పకా ఈవారంలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'

లంకెలపాలెం: ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని టీడీపీ పెందుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్ బండారు అప్పలనాయుడు అన్నారు. పెదముషిడివాడలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలో ఆయన మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమంతో ప్రజా సమస్యలను తెలుసుకోవడంతోపాటు గత జన్మభూమిలో దరఖాస్తు చేసుకొన్న లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. వారికి ఎన్టీఆర్ గృహ పథకంలో ఇళ్లను మంజూరు చేస్తున్నట్టు వెల్లడించారు. వ్యక్తిగత సమస్యలతోపాటు ఎటువంటి సమస్యలున్నా గ్రామసభలో అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు జెడ్పీటీసీ పైలా జగన్నాథరావు, ఎంపీడివో కరుణకుమారి, వైద్యాధికారి ప్రమీల, వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ, అన్ని శాఖల అధికారులు, సర్పంచ్ బంధం నూకరత్నం, ఎంపీటీసీ సాలాపు అమ్మాజీ, నాయకులు యలమర్తి అచ్యుతరావు బంధం వెంకటరమణ, సాలాపు గోవిందరావు, కోమటి వెంకటరావు, బొండా సన్నిదేముడు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పరవాడ: అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జెడ్పీటీసీ పైలా జగన్నాథరావు అన్నారు. ఈ భోనంగి పంచాయతీ బొద్దపువానిపాలెంలో మంగళవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో వారు మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వం తెలుగు వెలుగులో మంజూరు చేసిన ఉపకార వేతనాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే కొత్తగా మంజూరైన వృద్ధాప్య, వితంతు పింఛన్లు అందజేశారు. సర్పంచ్ బొద్దపు నూకరత్నం, ఎంపీటీసీ గొర్లె శ్రీనివాసరావు, తహసీల్దార్ మల్లేశ్వరరావు, ఎంపీడీవో కరుణకుమారి, పంచాయతీ విస్తరణాధికారి వి.హేమసుందరరావు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

వారపు సంతలో ట్రాఫిక్ జామ్

ఇబ్బందులు ఎదుర్కొన్న స్థానికులు, ప్రయాణికులు

పరవాడ, జనవరి 2: మండల కేంద్రమైన పరవాడలో మంగళవారం నిర్వహించిన వారపు సంత కారణంగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దుకాణాలతోపాటు తోపుడు బండ్లపై వ్యాపారాలు చేసే వారంతా రహదారిపైనే తమ కార్యకలాపాలు కొనసాగిస్తుండడంతో రోడ్డుపై రాకపోకలు సాగించే వారంతా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం 4.30 గంటల సమయంలో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీని వల్ల ఇటు అనకాపల్లి వైపు వెళ్లే రహదారితోపాటు గాజువాక, సినిమాహాల్ జంక్షన్‌కు వెళ్లే రహదారిపై పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ఇటు సంతకు వచ్చిన వినియోగదారులు అటు వాహనదారులు నానా అగచాట్లు పడ్డారు. సుమారు అరగంటకు పైగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ట్రాఫిక్ పోలీసులు సంతలోనే ఉండి ట్రాఫిక్‌ను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించే చర్యలు తీసుకున్నారు. సాయంత్రం 4 గంటలకు వారి జాడ లేకపోవడంతో ట్రాఫిక్ కష్టాలు నెలకొన్నాయి.



సంతబయలు వద్ద నిలిచిపోయిన వాహనాలు



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

'భద్రత ప్రమాణాలు పాటించాలి'

పరవాడ, జనవరి 2: భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్లే గత శనివారం ఫార్మాసిటీలోని కో ఆర్గానిక్స్ ఫార్మా కంపెనీలో ప్రమాదం జరిగిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ అన్నారు. కార్మికులకు భద్రత కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కో ఆర్గానిక్స్, ఫార్మా కంపెనీలో ప్రమాదంపై పరవాడలో మంగళవారం ఆయన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ యాజమాన్యం నిర్లక్ష్యం, భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని ధ్వజమెత్తారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వై.శ్రీను, కె.వెంకునాయుడు, బి.రాము, పి.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

పరవాడ, జనవరి 2: చంద్రన్న సంక్రాంతి కానుకలను రావాడ సర్పంచ్ వియ్యపు లక్ష్మి మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద వర్గాలంతా పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్రాంతి కానుకలను అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులంతా సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపు చిన్న, పార్టీ స్థానిక నాయకులు సారిపల్లి జోగినాయుడు, కె.అప్పారావు, గొలగాని జోగులు, వియ్యపు బుజ్జి, కె.అప్పలనాయుడు, ఎస్.అప్పారావు, వెంకటరావు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

లైట్లు వెలగడం లేదు

జీవీఎంసీ 70వ వార్డు పాపయ్యరాజు పాలెంలో రెండు వీధిలైట్లు వెలగడంలేదు. నెల రోజుల క్రితం ఇవి మరమ్మతులకు వచ్చాయి. వీటి విషయమై జీవీఎంసీ వీధి దీపాల నిర్వాహణా విభాగం అధికారులకు ఫిర్యాదు చేశాం. 12ఎ/2 నుంచి వరుసగా రెండు విద్యుత్తు స్తంభాలకు ఉన్న లైట్లు వెలగక పోవడం వల్ల రాత్రయ్యేసరికి ఆప్రాంతం చీకటిమయంగా మారుతోంది. ఇలాంటి సమయంలో ఈ రోడ్డు నుంచి ప్రయాణించే పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో వీధి రోడ్ల మీదకు వచ్చేందుకు మహిళలు, పిల్లలు భయపడుతున్నారు. జీవీఎంసీ వీధి దీపాల నిర్వాహణ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

పీ సత్యనారాయణ,
పాపయ్యరాజు పాలెం

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413



విజేతలకు ఎంపీపీ అభినందన

పరవాడ, జనవరి 2: లంకెలపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జోన్ 2 ఆటల పోటీల్లో వాడచీపురుపల్లి హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. వాలీబాల్ జూనియర్స్, బాల్ బ్యాడ్మింటన్ జూనియర్స్, సీనియర్స్‌లో ప్రథమ స్థానంలో నిలిచారని వ్యాయామ ఉపాధ్యాయుడు అన్నాజీరావు తెలిపారు. బాల్ బ్యాడ్మింటన్ బాలికలు సీనియర్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. మంగళవారం పాఠశాలలో ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు విద్యార్థులను అభినందించారు.

సినిమా గైడ్

పెందుర్తి

నటరాజ్ స్క్రీన్ 1: ఎంసీఏ
స్క్రీన్ 2: ఒక్క క్షణం (మార్నింగ్ షో)
(సెకండ్ షో)
హలో (మ్యాట్నీ, ఫస్ట్ షో)

విశాఖ పశ్చిమం నియోజకవర్గం

గోపాలపట్నం - ఎన్ఏడీ జంక్షన్ - మర్రిపాలెం - మల్కాపురం
సింధియా - శ్రీహరిపురం

చంద్రన్న బీమా పరిహారం అందజేత

గోపాలపట్నం, జనవరి 2: స్థానిక నందమూరినగర్ కాలనీలో ఇటీవల మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి మంజూరైన చంద్రన్నబీమా నగదును టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి దాడి వెంకటరమేష్ చేతుల మీదుగా అందజేశారు. టీడీపీ వార్డు అధ్యక్షుడు బి.విజయ్‌కుమార్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.



హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

» అస్తవ్యస్తంగా రోడ్లు తవ్వేస్తున్నారు

శ్రీహరిపురం ప్రాంతంలో పైపులైన్ల ఏర్పాటుకు, మున్సిపల్ కొళాయిలు వేసేందుకు తారు రోడ్లను, సిమెంట్ రోడ్లను అస్తవ్యస్తంగా తవ్వేస్తున్నారు. లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ రోడ్లు పాడవుతున్నాయి. పనులు పూర్తయిన తరువాత కూడా రోడ్లు సరిచేయకుండా పైపైన మట్టితో పూడ్చి వదిలేస్తున్నారు. ఇవి గోతులు పడి రోడ్డు దశల వారీగా పాడవుతున్నది. దీంతో రోడ్డు నుంచి రాకపోకలు సాగించే పాదచారులు, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. పైపులైన్లు, కొళాయి లైన్లు ఏర్పాటు చేసేందుకు తవ్వేసిన రోడ్లను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని కోరుతున్నాం
- పెదిరెడ్ల నానాజీ, శ్రీహరిపురం

» శిథిలావస్థలో ఈఎస్ఐ ఆస్పత్రి

మల్కాపురం దరి గాంధీగ్రామ్‌లోని ఈఎస్ఐ ఆస్పత్రి శిథిలావస్థకు చేరుకున్నది. ఫ్లోరింగ్ గచ్చులు ఊడిపోయాయి, శ్లాబు పెచ్చులూగా ఊడిపోయి రాలి కింద పడుతున్నాయి. శ్లాబులో వేసిన ఐరన్ రాడ్లు పైకి తేలి ఉన్నాయి. భవనం గోడలు కూడా బీటలు వారాయి. ఆస్పత్రికి వచ్చిన రోగులు ఈ భవన పరిస్థితిని గమనించి భయపడుతున్నారు.
-స్థానికులు, మల్కాపురం

» యూజీడీ లైన్లు ఏర్పాటు చేయాలి

పారిశ్రామిక ప్రాంతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ లైన్లు ఏర్పాటు చేయాలి. నగరంలో అన్ని ప్రాంతాల్లోను యూజీడీ లైన్లు ఏర్పాటు చేశారు. కానీ పారిశ్రామిక ప్రాంతంలో ఐదు వార్డుల్లో మాత్రం వీటిని ఏర్పాటు చేయలేదు. ఈ ప్రాంతంలో ఓపెన్ డ్రైనేజీలు ఉండటం వల్ల స్థానికులు తమ ఇళ్ల నుంచి వెలువడిన వ్యర్థాలను డ్రైనేజీల్లోనే పడేస్తున్నారు. వీటి నుంచి దుర్వాసన వెలువడుతున్నది. దోమలు కూడా అదే స్థాయిలో వృద్ధి చెందుతున్నాయి. దీనిపై జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.
- పాండ్రంకి జయరాజు, ఎక్స్‌సర్వీస్‌మెన్‌కాలనీ

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

ఆకతాయిలకు అడ్డాగా జింక్ రహదారి

- » తరచూ దోపిడీలు
- » గంజాయి, మందు, పేకాటకు కేరాఫ్
- » కొరవడిన పోలీసుల నిఘా

శ్రీహరిపురం, జనవరి 2: జింక్ రహదారి ఆకతాయిలకు అడ్డాగా మారింది. ఈ మార్గంపై పోలీసుల దృష్టి లేకపోవడం వలన ఇక్కడ తరచూ అసాంఘిక కార్యకలాపాలు జోరుగా కొనసాగుతున్నాయి. జింక్ గేటులోకి ప్రవేశించే మార్గంలో ఎడమ వైపు ఉన్న పాత యూకో బ్యాంక్‌లో కొంతమంది ఆకతాయిలు పేకాట, మందుకొట్టడం. అప్పుడప్పుడు అమ్మాయిలను తీసుకొని వచ్చి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. అంతేకాకుండా రహదారి గుండా వెళ్లిన వారిని అడ్డుకొని దాడులకు ఎగబడుతున్నారు. జింక్ పరిశ్రమ మూతపడిన తరువాత ఈ రహదారి కోసం ఎవరూ కూడా పట్టించుకోవడం మానేశారు. దీంతో ఈ రహదారి అంతా అధ్వానంగా తయారైంది. ఈ రహదారి సక్రమంగా లేకపోవడం వలన వాహనాలు నెమ్మదిగా వెళ్తున్నాయి.

అదే సమయంలో అక్కడే మాటువేసి ఉన్న పలువురు గుండాలు ఒక్కసారిగా వాహనచోదకులపై దాడి చేసి ఆ వ్యక్తి వద్ద ఉన్న డబ్బును, బంగారాన్ని దోచుకుపోతున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఈ రహదారిలో రాత్రుల సమయంలో ఒక్క విద్యుత్ దీపం కూడా వెలగడం లేదు. అందువలన పోలీసులు ఈ రహదారిపై నిఘా ఉంచి అరాచకాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


జింక్ రహదారి


పాడుబడిన యూకో బ్యాంక్

అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్

- » రైల్వే స్టేషన్ బయట తరచూ స్తంభిస్తున్న ట్రాఫిక్
- » పోలీసులు దృష్టి సారించాలని కోరుతున్న స్థానికులు

గోపాలపట్నం, జనవరి 2 : ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి సింహాచలం రైల్వే స్టేషన్ ముందు నుంచి నిర్మించిన ప్రత్యామ్నాయ రహదారిలో వాహనాల నిలుపుదలతో తరచూ ట్రాఫిక్ స్తంభించి వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. సింహాచలం రైల్వే స్టేషన్‌కు వచ్చేవారు స్టేషన్ పార్కింగ్‌లో వాహనాలు నిలిపితే రూ.2 చెల్లించాలని స్టేషన్ ముందు గల సదరం అప్పలనాయుడు మార్గంలో వాహనాలు నిలుపుతున్నారు. దీంతో పాటు సమీపంలో ఉన్న వ్యాపార సముదాయాలకు వచ్చేవారు కూడా ఇక్కడ వాహనాలు నిలపడంతో ఈ మార్గంలో తరచూ వాహనాలు స్తంభించిపోతున్నాయి. ప్రధాన రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందితో వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారని ప్రత్యామ్నాయ రహదారి నిర్మిస్తే ఈ మార్గంలో అనధికార వాహనాల పార్కింగ్‌లతో వాహన చోదకులకు ఇబ్బంది తప్పడం లేదు.దీని వలన ప్రధాన రహదారిలో కూడా వాహనరాకపోకలు పెరుగుతున్నాయి.

దీనిపై ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించి స్టేషన్ బయట వాహనాల నిలుపుదలను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.


ప్రధాన రహదారిలో పార్కింగ్ చేసిన వాహనాలు


సమావేశంలో మాట్లాడుతున్న సీడీవో పద్మావతి

ప్రభుత్వ పథకాల్లో ప్రజల భాగస్వామ్యం

» సీడీవో పద్మావతి

గోపాలపట్నం, జనవరి 2: అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంచుతూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రజాసమస్యల పరిష్కారం వేగవంతం చేయడానికి జన్మభూమి-మా ఊరు కార్యక్రమం చేపడుతున్నట్టు సీడీవో పద్మావతి అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా నగర పరిధి 68వ వార్డు ఇందిరానగర్‌లో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీవో పద్మావతి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే దిశగా అన్ని విభాగాల అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. పింఛన్లు, స్వయం ఉపాధి రుణాలు, స్వయం ఉపాధి, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపడుతున్నామని అర్హులైన వారందరూ ఈ పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్క్రీన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమిపై ప్రసంగించిన సందేశాన్ని ప్రసారం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, స్థానిక నేతలు వీఎస్ఎన్‌మూర్తియాదవ్, కేవీ బాలసుబ్రహ్మణ్యం, ఎన్.జయశంకర్, బి.ఈశ్వరరావు, బి.రాము, పి.మంగలక్ష్మి, ఒ.విజయ తదితులు పాల్గొన్నారు.

తుది శ్వాస వరకూ మత్స్యకారులకు సేవ

» దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, జనవరి 2: ప్రాణం ఉన్నంత వరకు మత్స్యకారులకు సేవ చేస్తానని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ ఎదురు గాంధీ విగ్రహం వద్ద మత్స్యకారుల రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ గత ఏడాది నవంబరు 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేరుస్తానని ప్రకటించారని తెలిపారు. ఈ విషయమై తాను రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రతో కూడా చర్చించానని చెప్పారు. తమ పార్టీ నాయకులు మాట ఇచ్చారని పేర్కొన్నారు. ఆ మాట ప్రకారం మత్స్యకారులకు న్యాయం జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. వీటిపై మంత్రి గంటాశ్రీనివాసరావుతో కూడా చర్చించానని, బుధవారం ఉదయం మంత్రి గంటా శిబిరానికి రానున్నారని చెప్పారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి కన్వీనర్ మూగి శ్రీరామ్మూర్తి కోరారు. అనంతరం వీసీ అప్పారావు మాట్లాడుతూ తాము చేస్తున్న న్యాయ పోరాటానికి అనేక మంది మద్దతు తెలుపుతున్నారన్నారు. కార్యక్రమంలో కోట నేతాజీ, బుద్దా నీలకంఠం, తెప్పల శాంతారాం, పి.రాజశేఖర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుపల్లి

గాజువాక
నియోజకవర్గం

గాజువాక - కూర్మన్నపాలెం - అక్కిరెడ్డిపాలెం - ఉక్కుటౌన్‌షిప్
ఉక్కునగరం - పెదగంట్యాడ

చంద్రన్న బీమా పంపిణీ

పెదగంట్యాడ, జనవరి 1: జీవీఎంసీ 52వవార్డు డెయిరీ కాలనీకి చెందిన ఈశ్వరరావు మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. అతని కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా పథకంలో రూ.5000లను మాజీ కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు అందజేశారు. కార్యక్రమంలో బీ అప్పారావు, జిత్తుక రాజు పాల్గొన్నారు.



హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

పైపులైన్లకు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

జీవీఎంసీ 50వ వార్డు పరిధి అశోక్‌నగర్ రెండో వీధిలోని పైపులైన్లకు జీవీఎంసీ తాగునీటి సరఫరా విభాగం అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. వీధిలోని పైపులైన్ విరిగిపోయి ఇక్కడ తాగు నీరు వృధాగా పోతోంది. దీంతో కాలనీలోని ఎగువ ప్రాంతాల వారికి నీటి సరఫరా నిలిచిపోయింది. హలో ఆంధ్రజ్యోతి శీర్షికన ఆంధ్రజ్యోతిలో సమాచారం వెలుగులోనికి రావడంతో జీవీఎంసీ అధికారులు స్పందించారు. సమస్యను వెలుగులోనికి తెచ్చిన ఆంధ్రజ్యోతికి, వెంటనే స్పందించిన జీవీఎంసీ అధికారులకు కృతజ్ఞతలు.

అల్లు సూర్యారావు, అశోక్‌నగర్

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

జగన్నాథస్వామికి పూజలు

అగనంపూడి, జనవరి 2: అగనంపూడి, ఉక్కు నిర్వాసిత కాలనీ ప్రజల ఆరాధ్యదైవం జగన్నాథస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒడిశా సంప్రదాయంలో స్వామివారికి 108 మట్టి కలశాలతో దర్పన స్నానం నిర్వహించారు.

సినిమా గైడ్

కన్య : ఎంసీఏ
శ్రీకన్య: టూ కంట్రీస్
హెవెన్: రాజా ది గ్రేట్
విశేష్: ప్రొజెక్ట్ జెడ్;
లక్ష్మి: జుమాంజీ (వెల్‌కం టూది జంగిల్)
లక్ష్మీకాంత్: ప్రొజెక్ట్ జెడ్
మోహిని(70ఎంఎం): టైగర్ జిందాహై
మోహిని (35 ఎంఎం): హలో
మోహిని (మినీ): జుమాంజీ
అరుణ(పెదగంట్యాడ): హలో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): ఎంసీఏ
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): ఎంసీఏ
ఎస్‌టీబీఎల్ స్క్రీన్1: హలో
స్క్రీన్2: ఎంసీఏ
స్క్రీన్3: హలో

ప్రభుత్వ పథకాలపై అవగాహన ఉండాలి

జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

అక్కిరెడ్డిపాలెం, జనవరి 2: ప్రభుత్వ పథకాలపై ప్రజలందరూ అవగాహన కలిగి వుండాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. అర్హులందరు పథకాలను వినియోగించుకొని అభివృద్ధి చెందిననాడే ముఖ్యమంత్రి చంద్రబాబు అశయం నెరవేరుతుందని పేర్కొన్నారు. 59వ వార్డు తుంగ్లాంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి- మన ఊరు కార్యక్రమంలో ఆయన ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్నన చంద్రన్నబీమా, హౌసింగ్ స్కీమ్, వివిధ పింఛన్లు వంటి వాటి ని ఇంకా అనేకమంది వినియోగించుకోలేకపోవడం విచారకరమన్నారు. ఈ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. 1972 నుంచి పరిష్కారానికి నోచుకొని ఏపీఐఐసీ నిర్వాసితుల సమస్యను త్వరలోనే పరిష్కరించనున్నామన్నారు. నిర్వాసితుల స్థలాల విషయమై జాబితా అందిస్తే త్వరలోనే న్యాయం చేస్తామన్నారు. తుంగ్లాం గేటు సమస్య కోర్టులో వుందని త్వరలోనే సమస్య పరిష్కారం కాగలదన్నారు. గ్రామకంఠం స్థలాలు, వంద గజాలలోపు స్థలాల క్రమబద్ధీకరణకు నేరుగా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. సభకు స్వాగతోపన్యాసం చేసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ గత జన్మభూమిలో దరఖాస్తు చేసిన 112 హౌసింగ్ స్కీమ్‌లతోపాటు 85 మందికి రేషన్‌కార్డులు, కొత్త పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇంకా ఎవరైనా అర్హులుంటే ఈ జన్మభూమిలో దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలన్నారు. సభకు జోనల్ కమిషనర్ కె సోమన్నారాయణ అధ్యక్షత వహించారు. జన్మభూమి ప్రత్యేకాధికారి సకలా రెడ్డి, తహసీల్దార్ వేణుగోపాల్, ఏఎస్‌వో భీమ్‌శంకర్, జోన్ వైద్యాధికారి జయరాం, స్థానిక నాయకులు గోపిశెట్టి గోపి, గిడుతూరి అప్పారావు, కోళ్ల అప్పలనాయుడు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.





తుంగ్లాంలో జరిగిన జన్మభూమి సభలో ప్రతిజ్ఞచేయిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌రావు, హాజరైన ప్రజలు

హౌసింగ్‌కు వినతుల వెల్లువ..

వివిధ శాఖల అధికారులు పాల్గొన్న ఈ జన్మభూమిలో ఇళ్ల కోసం దరఖాస్తులు అధి కంగా వచ్చాయి. రేషన్‌కార్డులు మంజూరు చేయాలని, పింఛన్లు మంజూరు చేయాలని పలువురు దరఖాస్తు చేసుకున్నారు.

జన్మభూమి విజయవంతం చేయాలి

కూర్మన్నపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. జీవీఎంసీ 58వ వార్డు మాతృశ్రీనగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సంక్షేమానికి పలు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు సాగుతున్నారని, ప్రజలందరూ సహకారం అందించాలన్నారు. జన్మభూమిలో దరఖాస్తులు స్వీకరించనున్నామన్నారు. ఈనెల 9న రాజీవ్‌నగర్‌లోని 54, 58 వార్డుల జన్మభూమి కార్యక్రమం జరగనుందని తెలిపారు.

మాతృశ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ, కార్యదర్శి భీమాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రతినిధులు రవీంద్ర, రామరాజు, రమణ, విశ్వేశ్వరరావు, ఆంజనేయచౌధురి, బంగార్రాజు, రామకృష్ణ, నాయకులు మాడిస కనకరాజు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమితో సమస్యల పరిష్కారం

జోన్-5 ఈఈ నాగేశ్వరరావు

అగనంపూడి, జనవరి 2: జన్మభూమి-మాఊరు కార్యక్రమంతో సమస్యలను పరిష్కరించుకోవాలని జోన్-5 ఈఈ నాగేశ్వరరావు సూచించారు. జీవీఎంసీ 56వ వార్డు అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీ పెదమడక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జీవీఎంసీ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు విద్యార్థులు, స్థానికులతో కలిసి జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఎటువంటి సమస్యలున్నా జన్మభూమిలో పరిష్కరించుకోవచ్చని చెప్పారు. అంతకుముందు విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈ మీనా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బీవీ రామారావు, వర్కు ఇన్‌స్పెక్టర్ సురేశ్, సీహెచ్ అప్పారావు, నాయుడు, స్థానిక నాయకులు గంతకోరు అప్పారావు, దాన బాల పైడికొండ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

టీఎస్సార్, టీబీకే కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

ఆటోనగర్/ కూర్మన్నపాలెం, జనవరి 2: జీవీఎంసీ 61వ వార్డు శ్రీ నగర్ లోని టీఎస్సార్, టీబీకే కళాశాలలో ఆదివారం ఐసీఐసీఐ బ్యాంకు అధికారులు ప్రాంగణ నియామక ఎంపికలు నిర్వహించారు. ఈ ప్రాంగణ ఎంపికలలో మొత్తం 80 మంది విద్యార్థులు పాల్గొనగా 48 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల చైర్మన్ టి. బలరామకృష్ణ, ప్రిన్సిపల్ విష్ణువర్ధనరావు అభినందించారు.

శిష్టకరణాల అభివృద్ధికి సహకారం అందించాలి

ఆటోనగర్ /కూర్మన్నపాలెం, జనవరి 2: శిష్టకరణాల అభివృద్ధికి ప్రభుత్వం తగిన తోడ్పాటు అందించాలని శిష్టకరణాల అసోసియేషన్ కార్యదర్శి డి.సత్యారావు కోరారు. అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శిష్టకరణాలను ఓబీసీలో చేర్చాలని, ప్రభుత్వ గృహాలను కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పీఎస్‌వీఎన్.గోపాల్, కోశాధికారి పీవీవీఎన్.మూర్తి, ప్రతినిధులు జీవీఆర్. మౌళీ, బి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలే ఇంటక్ లక్ష్యం

ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 2: ఉక్కు ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలే ఇంటక్ ప్రధాన లక్ష్యమని గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ సెంట్రల్ స్టోర్స్ జంక్షన్ వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ స్టీల్‌ప్లాంట్‌లో లేనివిధంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కార్మికులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించామన్నారు. సంస్థ ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కార్మికుల ఆర్థిక ప్రయోజనాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేసిన ఘనత ఇంటక్‌దేనని అన్నారు. ప్రస్తుతం స్టీల్ మార్కెట్ డిమాండ్ ఉందని, అందుకు అనుగుణంగా ఉక్కు ఉద్యోగులు మరింత కష్టించి ఉత్పత్తి పెంచాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు గంధం వెంకటరావు, నాయకులు బి.మురళీరాజు, నీరుకొండ రామచంద్రరావు, డి.సంపూర్ణం, బిఎంకె.నాయక్, సుదర్శనం, కొమ్ము ప్రసాద్, గంగవరం గోపి, మరిస రామచంద్రరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్



ఆక్రమణల తొలగింపు

పెదగంట్యాడ, జనవరి 2: యాతపాలెం కాలనీకి ఆనుకుని వున్న కొండప్రాంతంలో ఆక్రమణలను రెవెన్యూ అధికారులు తొలగించారు. ఇటీవల కొందరు ఈ ప్రాంతాన్ని చదునుచేసి ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభించారు. స్థానికులు తహసీల్దారు కార్యాలయానికి సమాచారం ఇవ్వగా రెవెన్యూ సిబ్బంది పరిశీలించి ఆక్రమణలను తొలగించారు. ఆ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని తహసీల్దార్ పార్వతీశ్వరరావు తెలిపారు.

భెల్ హెచ్‌పీవీపీలో కార్మికులకు సూట్‌కేసులు పంపిణీ

అక్కిరెడ్డిపాలెం, జనవరి 2: భెల్ హెచ్‌పీవీపీ కార్మికులకు నూతనసంవత్సరం రోజున పదోన్నతులు కల్పించిన యాజమాన్యం మంగళవారం ప్రోత్సహక బహుమతులుగా సూట్‌కేసులు అందించింది. టౌన్‌షిప్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో డీజీఎం సుజనా కార్మిక నాయకుల సమక్షంలో కార్మికులకు సూట్‌కేస్‌లను అందచేశారు. కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ నేతలు ఉరుకూటి బాబురావు, అలమండ వెంకటేశ్వరరావు, పీవీఎన్ రాజు, ముసిలిరెడ్డి, వెంకటరావు, దేముడు, తోట ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



సూట్ కేసులు అందచేస్తున్న అధికారులు

విశాఖ తూర్పు
నియోజకవర్గం

రేషన్ డిపోల వద్ద నిరీక్షణ

ఆరిలోవ, జనవరి 2: గ్రామంలోని రేషన్ డిపోల వద్ద గంటల కొద్దీ వేచి ఉండాల్సి వస్తోందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తరచూ సర్వర్ డౌన్ అవ్వడంతో ఉదయం రేషన్‌కు వచ్చిన వారు మధ్యాహ్నం వరకూ వేచి ఉండల్సి వస్తోందని చెప్పారు. అధికారులు రేషన్ సరకులు త్వరగా అందించేలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

అట్టహాసంగా 'జన్మభూమి-మా ఊరు' ప్రారంభం

» రేషన్ కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు, సంక్రాంతి కానుకల పంపిణీ

వెంజీపాలెం, జనవరి 2 :సంక్రాంతికి ముందే ఇక్కడ పండగ వాతావరణం నెలకొంది. ఆకుపచ్చ, పసుపు తోరణాలతో ఈ ప్రాంతమంతా కళకళలాడింది. కొత్త పథకాల పంపిణీ, లబ్ధిదారుల ఆనందంతో పండగను మైమరిపించింది. ప్రజల వద్దకు పాలన ద్వారా సమస్యల పరిష్కారం లక్ష్యంగా చేపట్టిన జన్మభూమి- మాఊరు కార్యక్రమం నియోజకవర్గంలోని 9వ వార్డులో మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తెలిపారు. తొలుత ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రజలు, కార్యకర్తలతో ప్రభుత్వ పథకాల అమలుపై, చిత్తశుద్ధి, వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా ముఖ్యమంత్రి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రగతికి ముఖ్యమంత్రి చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. పేదల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న తమ ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలు నిరంతరం బురద జల్లేందుకు పూనుకుంటున్నారని ఆరోపించారు. అర్హులందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెల్లరేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ ఉండవని, వాటికి బదులుగా పసుపు కార్డులు, ఎన్టీఆర్ వైద్య సేవ ఉంటాయని చెప్పారు. త్వరలోనే అన్ని కార్డులు పసుపు కార్డులుగా మారతాయన్నారు. రవాణా వాహన డ్రైవర్లు, అసంఘటిత కార్మికుల కుటుంబాల సంక్షేమం కోసం వారికి రూ.5లక్షల ప్రమాద బీమా పథకాన్ని చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టారన్నారు. డ్వాక్రా సభ్యుల అభ్యున్నతికి రుణాలు, ఎన్టీఆర్ భరోసా పేరిట పింఛన్లు, ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా రూ.2 లక్షల నుంచి రూ.2.50 లక్షలకు ఉచిత వైద్యాన్ని పెంచడంతో వైద్య సేవ జాబితాలో అంతకుముందున్న వ్యాధులకు అదనంగా 100 వ్యాధులు చేర్చి, మొత్తం 1,039 వ్యాధులకు ఎన్టీఆర్ వైద్య సేవ వర్తింపును రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. అర్హులైనవారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పక ఆదుకుంటాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జోనల్ కమిషనర్ నలనయ్య మాట్లాడుతూ వార్డులో నూతనంగా 64 రేషన్ కార్డులు, 74 పింఛన్లు, ఇంటి పన్ను గుర్తింపు కార్డులు 24 మంజూరయ్యాయని తెలియజేశారు. వీటితో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి సాధారణ ప్రాంతాలకు రూ.5వేలు, కొండ ప్రాంత వాసులకు రూ.15 వేలు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. బహిరంగ మరుగుదొడ్లను పారద్రోలాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పాన్ని ప్రజలందరూ తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ఐటీడీసీ ఇద్దరు ఆడపిల్లల ఉన్నవారి ఇచ్చే నగదు చెక్కులు, నూతన పసుపు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. వాటితో పాటు చంద్రన్న బీమా బాండ్లను లబ్ధిదారులకు అందజేశారు. ఇందులో భాగంగా ఇక్కడ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వైద్య శిబిరంలో ప్రజలు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించుకుని, మందులు పొందారు. అంగన్‌వాడీ అర్బన్ 1,2,3 లకు సంబంధించి గర్భిణులకు శ్రీమంతం, చిన్నారికి అన్నప్రసన్న కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆశీర్వదించారు. ఆధార్ సాయంతో నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డుల నంబర్లను ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిబిరంలో లబ్ధిదారులు బారులుతీరి పొందారు. అధిక శాతం మంది ఉండడంతో వార్డులో నాలుగైదు ప్రాంతాల్లో శిబిరాలను ఏర్పాటు చేసి నూతన రేషన్ కార్డుదారుల వివరాలను తెలియజేయనున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఈఈ వెంకట్, డీఈ పద్మ, ఏఈ వీర్రాఘవులు, ఏఎంహెచ్‌వో లక్ష్మీతులసి, పౌరసరఫరాల శాఖ ఏఎస్‌వో ప్రసాద్, ఆర్‌ఐలు జగదీష్, అనిల్, విశాఖ మార్కెటింగ్ శాఖ సభ్యులు బోర ధనరెడ్డి, టీడీపీ నగర ఉపాధ్యక్షుడు మళ్ల అప్పలరాజు, 9వ వార్డు అధ్యక్షుడు బుగతసత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు కర్రి గౌరీ, ఉషారాణి, ఓడీఎఫ్ సభ్యులు మళ్ల రవికుమార్, కె.మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సభలో రేషన్ కార్డుల కోసం 30, వృద్ధాప్య, వికలాంగ పింఛన్ల కోసం 25, దీపం గ్యాస్ కనెక్షన్ కోసం 6, స్వచ్ఛభారత్‌లో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం 6, ఇళ్ల కోసం 15 దరఖాస్తులు వచ్చాయి.


సంక్రాంతి కానుకలనుఅందించిన ఎమ్మెల్యే


రేషన్ కార్డులు అందిస్తున్న ఎమ్మెల్యే

వార్తలు


ధ్వంసమైన కారు

కారును ఢీకొన్న స్కూటర్ : ఇద్దరికి గాయాలు

ఆరిలోవ, జనవరి 2: స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ కూడలిలో కారును వేగంగా వస్తున్న స్కూటర్ ఢీకొంది. వివరాలిలా ఉన్నాయి.. ఆరిలోవ కాలనీకి చెందిన యువకులు బి.అవినాష్, కొప్పల పండు స్కూటర్‌పై వెళ్తున్నారు. ఎదురుగా వస్తున్న కారును గమనించకుండా వేగంగా స్కూటర్‌ను పోనియ్యడంపై కారు ముందు భాగాన్ని ఢీకొన్నారు. దీంతో కారు ముందు భాగం దెబ్బతింది. ఆ ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి.

మహిళలకు కబడ్డీ పోటీలు


కబడ్డీ ఆడుతున్న మహిళలు

ఆరిలోవ, జనవరి 2: జీవీఎంసీ ఒకటో వార్డు శివాజీనగర్-2 ఆఖరి బస్టాపు వద్ద వార్డు అధ్యక్షుడు పాత్రకండి ధర్మారావు, కార్యదర్శి యల్లమల్లి సురేష్, పార్టీ అర్బన్ జిల్లా మహిళా కార్యదర్శి మజ్జి రమణి ఆధ్వర్యంలో మహిళలకు మంగళవారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రోజూ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్ర 6 గంటల వరకూ మహిళలకు ఒక్కో రోజు ఒక్కో అంశంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఆటవిడుపుగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు.

డ్యాన్స్ ప్లస్ పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

ఎంవీపీకాలనీ, జనవరి 2: డ్యాన్స్ ప్లస్ పోస్టర్‌ను రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ నగరంలో ఇటువంటి మంచి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. స్ట్రేంజ్ వి ఆర్ట్స్, వీరుమామ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన మద్దిలపాలెం కళాభారతిలో వైజాగ్ ప్లస్ పేరిట ఆలిండియా లెవెల్ డాన్స్ కాంటెస్ట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సుదర్శన్ తెలిపారు. కళాభారతిలో జరిగే గ్రాండ్ ఫినాలేలో ముంబై నుంచి స్వప్నిల్, హైదరాబాద్ నుంచి హర్షమహేశ్వరి, అనుకూల ఆదిత్య, సూరజ్‌లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తారన్నారు. నగరానికి చెందిన ప్రముఖ డ్యాన్సర్లందరూ పాల్గొంటారని, ఫైనల్ విజేతకు రూ 50వేలు బహుమతి అందిస్తామని వీరుమామ తెలిపారు.

సమస్యల పరిష్కారం కోసమే 'జన్మభూమి-మా ఊరు'

మద్దిలపాలెం, జనవరి 2: సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక జన్మభూమి-మా ఊరు కార్యక్రమమని డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అన్నారు. మద్దిలపాలెం కళాశాలలో మంగళవారం ఆయన జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, పథకాల గురించి అవగాహన కల్పించారు. కళాశాలలో విద్యార్థులకు ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. మౌలిక వసతుల కల్పన, ఇతర ఏవిధమైన సమస్యల వల్ల ఇబ్బందులు పడితే పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం విద్యార్థులు జన్మభూమిపై అవగాహన కల్పిస్తు హెచ్‌బీ కాలనీ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు ఉమామహేశ్వరరావు, విష్ణుమూర్తి, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.


జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

తుది శ్వాస వరకూ మత్స్యకారులకు సేవ

» దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి

ఆశీల్‌మెట్ట, జనవరి 2: ప్రాణం పోయేంత వరకు మత్స్యకారులకు సేవ చేస్తానని దక్షిణనియోజక వర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ ఎదురు గాంధీ విగ్రహం వద్ద మత్స్యకారుల రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ గత ఏడాది నవంబరు 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేరుస్తానని ప్రకటించారని తెలిపారు. ఈ విషయమై తాను రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రతో కూడా చర్చించానని చెప్పారు. తమ పార్టీ నాయకులు మాట ఇచ్చారని పేర్కొన్నారు. ఆ మాట ప్రకారం మత్స్యకారులకు న్యాయం జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. వీటిపై మంత్రి గంటాశ్రీనివాసరావుతో కూడా చర్చించానని, బుధవారం ఉదయం మంత్రి గంటా శిబిరానికి రానున్నారని చెప్పారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి కన్వీనర్ మూగి శ్రీరామ్మూర్తి కోరారు. అనంతరం పీసీ అప్పారావు మాట్లాడుతూ తాము చేస్తున్న న్యాయ పోరాటానికి అనేక మంది మద్దతు తెలుపుతున్నారన్నారు. కార్యక్రమంలో కోట నేతాజీ, బుద్ధా నీలకంఠం, తెప్పల శాంతారాం, పి.రాజశేఖర్, రమణ, కొమర అప్పాలరాజు, కుంటుముచ్చు తాతారావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి

కళాశాలలో 'జన్మభూమి మా ఊరు'

ఎంవీపీ కాలనీ, జనవరి 2: స్థానిక ఏఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాలలో మంగళవారం ఉదయం జన్మభూమి మాఊరు కార్యక్రమంలో మొదటి రోజు ఆరోగ్యం, పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. విశాఖ టీబీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ సురేష్‌కుమార్, డాక్టర్ శైలజ, వేణు తదితరులు క్షయ మొదలైన అంటువ్యాధులు, వాటి నివారణ చర్యలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన



వన్‌టౌన్, జనవరి 2: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అష్టదళాలు కలిగిన 108 స్వర్ణ పుష్పాలతో పూజ నిర్వహించారు. ఈ పూజలో ఆరుగురు ఉభయ దాతలు పాల్గొన్నారు.

ఘనంగా పౌర్ణమి పూజలు



- భక్తులతో పోటెత్తిన ఆలయాలు
- వైభవంగా వ్రతాలు, హోమాలు

వన్‌టౌన్, జనవరి 2: విశాఖ పాతనగరంలోని పలు ఆలయాల్లో మంగళవారం పౌర్ణమి పూజలు వైభవంగా జరిగాయి. ఇసుకకొండ రమా సహిత సత్యనారాయణ స్వామివారి దేవస్థానం, కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం, పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానం, మెయిన్‌రోడ్డు ఆంజనేయస్వామివారి దేవస్థానాల్లో పౌర్ణమి పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ పూజల్లో పాల్గొన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆయా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఇసుకకొండపై..

ఇసుకకొండ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో మంగళవారం పౌర్ణమి పూజలు ఘనంగా జరిగాయి. విశాఖ జిల్లా నుంచే కాకుండా చుట్టు పక్కల జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున 3:30 గంటలకు ఆలయంలోని స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు. అప్పటికే పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి తెల్లవారుజామునుంచే స్వామివారి దర్శనాలు చేసుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు సత్యదేవుని వ్రతాలు జరిపించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈవో కె.శిరీష అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి, అధికారులు, ఆధ్యాత్మిక వలంటీర్లు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో..

వన్‌టౌన్ మెయిన్‌రోడ్డులో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మంగళవారం పౌర్ణమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ మండపంలో మన్యసూక్తహోమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా చండీయాగం

పూర్ణామార్కెట్‌లోని శ్రీదుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా చండీయాగాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు జరిపారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో..

వన్‌టౌన్‌లోని శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో పౌర్ణమి పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీచక్రనవవర్ణార్చన లక్ష్మీహోమాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా జరిపారు. అలాగే ఆలయంలో అమ్మవారికి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో పంచామృతాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈవో ఎస్.జ్యోతిమాధవి అన్ని ఏర్పాట్లు చేశారు.



డంపర్‌బిన్ వద్ద ఉన్న చెత్తను తొలగించాలని ఆదేశిస్తున్న కమిషనర్ హరినారాయణన్

24, 25 వార్డుల్లో జీవీఎంసీ కమిషనర్ పర్యటన

ఆశీల్‌మెట్ట, జనవరి 2: ప్రజలు వారి ఇంటి వద్దనే చెత్తను తడి, పొడి చెత్తగా విభజించి పారిశుధ్య కార్మికులకు అందజేయాలని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ కోరారు. క్షేత్ర పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన 24, 25 వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు. పాత పోస్టాఫీసు, థాంప్సన్ వీధి, సోల్జర్‌పేట, చిన్నం వీధుల్లో పర్యటించారు. ప్రజలు డ్రైనేజీల్లో చెత్త వేయడం వలన మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వెలువడుతోందని అభిప్రాయపడ్డారు. అదే విధంగా రహదారులను సక్రమంగా శుభ్రపరచాలని, ఓపెన్ పాయింట్స్ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జడ్సీ చక్రధరరావు తదితరులు ఉన్నారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో అధ్యాపక బృందం

కేట్ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

మహారాణిపేట, జనవరి 2: కేట్ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని సంస్థ ఉత్తరాంధ్ర ఏజీఎం ఎం.వి.సురేష్ తెలిపారు. కేఏటీ- 2017 ఒలింపియాడ్ పరీక్షల్లో శ్రీచైతన్య స్కూల్‌కు చెందిన 55 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచారని తెలిపారు. తొలిసారిగా నాలెడ్జ్ ఎసెస్‌మెంట్ పరీక్షల్లో గణితంలో 18 మంది, ఫిజిక్స్ 24 మంది, కెమిస్ట్రీలో 13 మంది విద్యార్థులు రెండవ దశకు ఎంపికైనట్టు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.భాను గణేష్‌కుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్తం



నగర మార్కెట్‌లోకి గుమ్మడికాయలు

జ్ఞానాపురం, జనవరి 2: నగర మార్కెట్‌లోకి గుమ్మడికాయలు వచ్చేశాయి. మంగళవారం అరకు పరిసర ప్రాంతాల నుంచి సుమారు అయిదు టన్నుల సరకు జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు దిగుమతి అయింది. వీటి ధర పది కిలోలు వంద రూపాయలుగా పలుకుతుంది. దీంతో చిల్లర వర్తకులు వీటిని జోరుగా కొనుగోలు చేశారు. వాస్తవానికి ఏడాది పొడవునా ఈ సరకు దిగుమతి అవుతుంది. సంక్రాంతి పండుగ సమీపించడంతో ముందుగా ఈ సరకును దిగుమతి చేసినట్టు వర్తకుడు ఆళ్ల రాజారావు తెలిపారు. ఇతర రోజుల్లో కేవలం హోటళ్ల నిర్వాహకులు, శుభకార్యాలు జరుపుకునే వారు మాత్రమే కొనుగోలు చేస్తుంటారు. దీనివల్ల కేవలం టన్ను సరకు మాత్రమే అవసరం పడుతున్నది. సంక్రాంతి పండుగ సమయాల్లో వీటి అమ్మకాలు జోరుగా సాగుతాయనే భావనతో అయిదు టన్నుల సరకును దిగుమతి చేశామని ఆయన తెలిపారు.

నేడు 44వ వార్డులో వైద్య ఆరోగ్యంపై గ్రామసభ

జ్ఞానాపురం, జనవరి 2: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం జ్ఞానాపురం బిషప్ మరియదాసు సామాజిక భవనంలో వైద్య, ఆరోగ్యంపై గ్రామసభ నిర్వహించనున్నట్టు నాలుగో జోన్ జోనల్ కమిషనర్ ఎస్.రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా జీవీఎంసీకి చెందిన ప్రజారోగ్యశాఖ అధికారులు వైద్య ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమయ్యే ఈ సభకు 44వ వార్డు ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు.

నాయీ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి

పూర్ణామార్కెట్, జనవరి 2: నాయీ బ్రాహ్మణుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హామీ ఇచ్చారు. వన్‌టౌన్‌లోని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతోందని, వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ సంఘానికి సామాజిక భవనాన్ని కేటాయించడంతోపాటు సబీడీ రుణాలు అందించిన ఎమ్మెల్యేకు సంఘం అధ్యక్షుడు వీరేశ్వరపు త్రినాథరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు కొల్లి సింహాచలం, వార్డు అధ్యక్షుడు దానేష్, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు పొన్నాడ కుమారస్వామి, తుంపాల చిన్న, పీలా శివప్రసాద్, ఊడ ముళ్ళ శివ సూర్యనారాయణ పాల్గొన్నారు.



సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

బీమా పరిహారం అందజేత



మర్రిపాలెం జనవరి 1: నగర పరిధి 40వ వార్డులోని మర్రిపాలెం శ్రీహర్షనగర్‌కి చెందిన మహమ్మద్ హుస్సేన్(47) అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందడంతో ఆయన భార్య ముంతాజ్‌బేగంకు రూ.5వేలను అందజేశారు. టీడీపీ, బీజేపీ 40వ వార్డు అధ్యక్షులు ఎండీ జాకీరుద్దీన్, కాళ్ల ఆదిబాబుతోపాటు పలువురు పాల్గొన్నారు.

రూ.30 ఇస్తేనే.. బీమా కార్డు

- ఖరాఖండిగా వసూలు చేస్తున్న సిబ్బంది
- నమోదు సమయంలోరూ.15
- రశీదుపై సంతకం లేదంటూ దబాయింపు
- పట్టించుకోని అధికారులు



బీమా గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న ఆర్పీలు



పేర్లు నమోదు చేసిన వారి సంతకం లేని రశీదు

అక్కయ్యపాలెం, జనవరి 2 : ప్రధాని-చంద్రన్న బీమా గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న జీవీఎంసీ ఆర్పీలు అధిక రుసుం వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పేద ప్రజల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకంలో సభ్యత్వం ఉన్నవారు సాధారణ మృతి చెందినా, ఏదైనా ప్రమాదంలో మరణించినా ఆ కుటుంబానికి నిర్దిష్ట బీమా పరిహారాన్ని అందజేస్తారు.

అయితే, ఈ పథకానికి సంబంధించి బాండ్లను ఇస్తున్న సిబ్బంది అధిక రుసుం వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. జీవీఎంసీ 32 రెండో వార్డు శ్రీనివాసనగర్‌లోని దాడి రామ్మూర్తి కల్యాణ మండపంలో మంగళవారం ఆర్పీలు పాలసీదారుల వద్ద రూ.30లు వసూలు చేసి బీమా గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. గతంలో తమ పేర్లను నమోదు చేసిన సమయంలో రూ.15లు చెల్లించామని చెప్పి, స్లిప్‌లు చూపించినా సరే ఆర్పీలు వినకుండా పేర్లను నమోదు చేసిన వారి సంతకం స్లిప్‌పై లేకపోవడంతో డబ్బులు చెల్లించాల్సిందేనని వసూలు చేస్తున్నారని పాలసీదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్లిప్ ఉంటే రూ.15లు, లేకపోతే రూ.30లు వసూలు చేస్తున్నట్టు జీవీఎంసీ సీవో తెలిపారు. కానీ ఆర్పీలు మాత్రం స్లిప్ ఉన్నా, లేకపోయినా రూ.30లు వసూలు చేస్తున్నారని అంటున్నారు. పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాలతో సిబ్బంది సొమ్ము చేసుకుంటున్నారని పలువురు మండిపడుతున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

డబ్బులు చెల్లించామని చెప్పినా ఆర్పీలు వినలేదు



బీమా పథకం కోసం మా పేర్లు నమోదు చేసిన సమయంలో సిబ్బందికి రూ.15లు చెల్లించాం. అప్పుడు రశీదు ఇచ్చారు. కానీ గుర్తింపు కార్డు తీసుకోవడానికి ఇక్కడకు వచ్చినపుడు ఆర్పీలు మళ్లీ రూ.30 వసూలు చేస్తున్నారు. స్లిప్ ఉందని చెప్పినా వినడం లేదు. ఎందుకులే వారితో గొడవ అని వారు అడిగిన డబ్బులు చెల్లించాను. దీనిపై అధికారులు స్పందించాలి.

- వరలక్ష్మి, శ్రీనివాసనగర్

రశీదుపై సంతకం లేదని...



పేర్లు నమోదు చేసిన వారి సంతకం రశీదుపై లేదని, అందుకోసం ఇప్పుడు రూ.30లు చెల్లించమని ఆర్పీలు చెబుతున్నారు. గతంలో ఇంటింటికి వచ్చి వివరాలు సేకరించిన సమయంలో రూ.15లు చెల్లించామని చెప్పినా వారు పట్టించుకోవడం లేదు. దీంతో ఏం చేయాలో తోచడం లేదు. అసలు ఎందుకు అధిక రుసుం వసూలు చేస్తున్నారో అర్థం కావడం లేదు.

కె.సుబ్రహ్మణ్యం, సంగం ఆఫీసు జంక్షన్

బీమా బాండ్లు పంపిణీ



బాండ్లను అందజేస్తున్న జాకీరుద్దీన్, ఆదిబాబు

మర్రిపాలెం జనవరి 1 : ప్రధాని-చంద్రన్న బీమా పథకంలో పేర్లు నమోదు చేసుకున్న వారికి మంగళవారం 40వ వార్డు పరిధి మర్రిపాలెంలోని జ్యోతినగర్ వార్డు కార్యాలయంలో టీడీపీ, బీజేపీ వార్డు అధ్యక్షులు ఎండీ జాకీరుద్దీన్, కాళ్ల ఆదిబాబు బీమా బాండ్లను పంపిణీ చేశారు. సుమారు 350 మందికి బాండ్లు మంజూరైనట్టు వారు తెలిపారు. అలాగే, గతంలో దరఖాస్తు చేసుకున్న వారికిఈ నెల 10న 40వ వార్డుకు సంబంధించి జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో రేషన్‌కార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు నాయకులు బాను, బీజేపీ నాయకులు పీవీఎన్ రాజు, కార్యదర్శి సదరం రామారావు తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు ఆహ్వానిస్తున్న పార్కు సభ్యులు

రిటైర్డ్ ఉపాధ్యాయురాలు కనకవల్లికి సన్మానం

సీతమ్మధార, జనవరి 2 : స్థానిక పీ అండ్ టీ కాలనీలో గల ఎన్ఎంసీహెచ్ పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించిన కనకవల్లి పదవీ విరమణ చేశారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ కలిసి ఆమెను మంగళవారం సత్కరించారు. కనకవల్లి దంపతులకు శాలువ, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణాకర్, శ్రీనివాస్, జగదీష్, వరలక్ష్మి, ప్రియదర్శిని, రాధ, హేనా, విద్యార్థులు పాల్గొన్నారు.



కనకవల్లి దంపతులకు సన్మానించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

సాయిబాబా ఆలయంలోమావూరి దంపతుల ప్రత్యేక పూజలు

అక్కయ్యపాలెం, జనవరి 2 : రైల్వే న్యూ కాలనీ ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయిధ్యానమందిరాన్ని మంగళవారం సీఎంఆర్ గ్రూప్స్ అధినేత మావూరి వెంకటరమణ దంపతులు, కుటుంబ సభ్యులు దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ వ్యవస్థాపకుడు నూకల శేషగిరిరావు ఘన స్వాగతం పలికారు. అనంతరం మావూరి కుటుంబ సభ్యులు సాయిబాబాకు ప్రత్యేక పూజలు, క్షీరాభిషేకం చేపట్టారు.



సాయిబాబాకు పూజలు చేస్తున్న మావూరి వెంకటరమణ, కుటుంబసభ్యుల

పరదేశమ్మ ఆలయంలో కుంకుమపూజలు



కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

తాటిచెట్లపాలెం : రైల్వే న్యూ కాలనీ-తాటిచెట్లపాలెంలో వున్న శ్రీ పరదేశమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం భారీ ఎత్తున మహిళలు పాల్గొని కుంకుమ పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు దాడి శ్రీనివాసరావు, బోర నూకరాజు రెడ్డి, కోరాడ సత్యశివరావు, శీరం తాతాజీ పాల్గొని భక్తులకు అవసరమైన పూజా సామాగ్రి అందజేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

సాయంత్రం అమ్మవారికి జలాభిషేకం జరిగింది. అనంతరం అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు.

8న బృందావనం పార్కు ప్రారంభం

మురళీనగర్ : ఇటీవల రూ.20 లక్షలు వెచ్చించి యువకులు,స్థానికుల కృషితో అభివృద్ధి చేసిన స్థానిక సెక్టర్-8లోని బృందావనం పార్కును జనవరి 8న ఘనంగా పునః ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, స్థానిక శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు హాజరుకానున్నారని పార్కు కార్యదర్శి గొర్లె మురళి తెలిపారు. మంగళవారం కమిషనర్‌ను జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కలసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్కు వ్యవస్థాపక అధ్యక్షుడు సనపల వరప్రసాద్, రవీంద్ర, రాము, సింహాద్రిఅప్పడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు ఆర్పీపేటలో సదరం క్యాంపు

కంచరపాలెం : జీవీఎంసీ 36వ వార్డు పరిధి కంచరపాలెం మెట్టు వద్ద గల ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో బుధవారం వికలాంగులకు ధ్రువీకరణ సర్టిఫికెట్లు మంజూరుకు సదరం క్యాంప్ ఏర్పాటు చేసినట్టు టీడీపీ 43వ వార్డు అధ్యక్షుడు శరగడం రాజశేఖర్ తెలిపారు. ఈ శిబిరంలో కేజీహెచ్ నుంచి వైద్య బృందం పాల్గొని వికలాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ధ్రువీకరణ సర్టిఫికెట్లు మంజూరు చేస్తారని ఆయన చెప్పారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల సదరం సర్టిఫికెట్లు పొందని వికలాంగులు హాజరై ధ్రువీకరణ పత్రాలను పొందాలని సూచించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం వరకు సదరం శిబిరం ఉంటుందన్నారు.

ఘనంగా విశాల సత్సంగం



సత్సంగంలో మాట్లాడుతున్న ప్రేమ్‌జీ

అక్కయ్యపాలెం, జనవరి 2 : సంత్ నిరంకారీ మిషన్ ఆధ్వర్యంలో స్థానిక చెక్కుడురాయి బిల్డింగ్ ప్రాంతంలో మంగళవారం విశాల సత్సంగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంస్థ జిల్లా అధ్యక్షుడు మిరిపూరి ప్రేమ్‌జీ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరికీ శుభాలు కలుగుతాయని చెప్పారు. ప్రతి మానవుడికి బ్రహ్మ జ్ఞానం, నిరంకార తత్వాన్ని తెలుసుకుని జీవితాన్ని సాఫల్యం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పీవీరావు, రత్నాకర్, సత్యనారాయణరాజు, గద్దిపల్లి రాము, ఎ.గణేష్, అప్పారావు,వడ్డాది, చోడవరం, ఒమ్మవరం, బోని, తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పగిలిన పైపులైన్



రోడ్డుపై వృథాగా పోతున్న తాగునీరు

సీతమ్మధార, జనవరి 2 : నగర పరిధి 14వ వార్డు నక్కవానిపాలెంలో గల ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయం ఎదురుగా భూమిలో నీటిని సరఫరా చేసే పైపులైన్ పగిలిపోవడంతో తాగునీరు వృథాగా పోతున్నది.మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఈ పైపులైన్ పగిలిపోయింది. స్థానికులు స్పందించడంతో జీవీఎంసీ తాగునీటి విభాగం అధికారులు స్పందించి సాయంత్రానికి మరమ్మతు చేపట్టారు.

వెంకటాద్రి ఆలయంలో తిరుప్పావై పారాయణం

పెందుర్తి, జనవరి 2: వెంకటాద్రి శిఖరంపై వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తోన్న ధనుర్మాసోత్సవాల్లో మంగళవారం భక్తులు తిరుప్పావై పారాయణం చేశారు. గోదాదేవి పదిహేడో పాశురం పఠించారు. పాశురం పురస్కరించుకుని తిరుమల మాదిరిగానే తయారుచేసిన ప్రత్యక వడను 500మంది భక్తులకు వితరణ చేశారు.



ఒక్క ఆలోచనతో లక్ష్య సాధన

పెందుర్తి మండలంలో శతశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు
ఫలించిన అధికారుల చర్యలు

పెందుర్తి, జనవరి 2: సమష్టితత్వంతో ఐఎస్ఎల్ పథకం కింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యం సాధించారు పెందుర్తి మండల పరిషత్ అధికారులు. ప్రతి ఇంటిలోను మరుగుదొడ్లు నిర్మించి గ్రామాలను బహిరంగ మల విసర్జన రహితంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ ధృడ సంకల్పం సాధనలో పెందుర్తి మండలపరిషత్ అధికార యంత్రాంగం విజయం సాధించారు. వారు చేసిన ఒక్క ఆలోచన మార్పు తీసుకుని వచ్చేలా చేసింది. ప్రజాప్రతి నిధులు అధికారులు భాగస్వాములై స్వచ్ఛత కోసం పల్లెబాట పట్టారు. గ్రామాల్లో అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోమంటూ విన్నవించారు. ఎప్పుడు కార్యాలయంలో ఫ్యాను కిందనే కనిపించే అధికారులు ఐఎస్ఎల్ లక్ష్యంతో గ్రామా ల్లో పర్యటన చేయడంతో లబ్ధిదారుల నుంచి స్పందన కనిపించింది. దీంతో వందశాతం ఐఎస్ఎల్ లక్ష్యం సుసాధ్యమైంది. పెందుర్తి మండలంలో 15 పంచాయతీలు ఉన్నాయి. వీటిలో వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యం 1780, కాగా డిసెంబరు నెలాఖరు నాటికి ఈ లక్ష్యం పూర్తిచేయాలని జిల్లా కలక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు ఈ లక్ష్య సాధన కోసం గ్రామాలకు ఉరుకులు పరుగులు తీశారు.



సిమెంట్ అందజేస్తున్న ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి(పాతచిత్రం)



బాత్‌రూమ్‌లకు ప్లాస్టిక్ తలుపుల వితరణ

ఒక్క ఆలోచనతో శతశాతం..

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేసే రూ.15వేల సహాయం ఏమాత్రం సరిపోలేదని కొందరు అధికారుల దృష్టికి తెచ్చారు. డబ్బులు లేక నిర్మాణాలు చేపట్టడం లేదని తెలియడంతో సహాయం అందజేయడంపై సమీక్షించారు. ఇందుకోసం ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి, ఎంపీడీవో బి.శ్రీనివాసరావు సమాలోచన చేశారు. ఈ ఆలోచన ఫలితంగా ప్రైవేటు పాఠశాలల భాగస్వామ్యంతో 19 పాఠశాలల నుంచి రూ.52 వేలు విరాళాలుగా సేకరించారు. సేకరించిన విరాళాలతో సిమెంట్, నిర్మాణ సామగ్రి కొనుగోలు చేసి నిరుపేద లబ్ధిదారులకు అందజేశారు. కొందరు అధికారులు,ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా సిమెంటు పంపిణీ చేశారు. మరికొందరు దాతలు బాత్‌రూమ్‌లకు ప్లాస్టిక్ తలుపులను వితరణ చేశారు. ఈవిధంగా 600 సిమెంటు బస్తాలు, 150 ప్లాస్టిక్ తలుపులను విరాళాలుగా సేకరించారు. సేకరించిన సామగ్రిని వ్యక్తిగత మరుగుదొడ్ల లబ్ధిదాలకు అందజేయడంతో నిర్మాణాలు త్వరగతిన పూర్తయ్యాయి. దీంతో మండలంలో శతశాతం లక్ష్యం సాధించారు. 1780 వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యం పూర్తయిందని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. కాగా ఇందులో 338 వ్యక్తిగత మరుగుదొడ్లకు సాంకేతిక కారణాలతో బిల్లులు చెల్లించలేదని ఒకటి, రెండు రోజుల్లో పూర్తి చెల్లింపులు చేస్తామని ఎంపీడీవో తెలిపారు.



ఎల్.జి.పాలిమర్స్ అధికారులతో వాగ్వాదం చేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు

శ్మశాన వాటికలో ఫెన్సింగ్ నిర్మాణంపై వాగ్వాదం

అడ్డుకున్న స్థానికులు

వేపగుంట, జనవరి 2: వేపగుంట మండలం నాయుడుతోట కృష్ణానగర్ శ్మశాన వాటికలో ఫెన్సింగ్ వేయడానికి వచ్చిన ఎల్‌జీ పాలిమర్స్ సిబ్బందిని స్థానికులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందితో స్థానికులు వాగ్వాదానికి దిగారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఇక్కడ శ్మశాన వాటిక స్థలం తమ ఆధీనంలోనిదని ఎల్‌జీ పాలిమర్స్ యజమాన్యం పేర్కొంటున్నారు. దీంతో మంగళవారం ఆ సంస్థ సిబ్బంది సంబంధిత స్థలంలో ఫెన్సింగ్ వేసేందుకు వచ్చారు. అయితే స్థానికులు అక్కడకు చేరుకుని వారిని పనులు చేయకుండా అడ్డుకున్నారు. 50 ఏళ్లకు పైగా ఇక్కడ శ్మశాన వాటిక ఉందని సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. స్థానిక నాయకులు రాపర్తి కన్నా, గంట్ల పెంటరావు, ఎర్రా నాగరాజు తదితరులు అక్కడకు చేరుకుని ప్రస్తుతం ఫెన్సింగ్ పనులు నిలిపివేయాలని వారిని కోరారు. దీంతో సంస్థ సిబ్బంది తాత్కాలికంగా పనులను నిలిపివేశారు. స్థానికులు సమస్యను యాజమాన్యం, సంస్థ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కనుగొంటామని అధికారులు పేర్కొన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

వేపగుంట, జనవరి 2: అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. వేపగుంట హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ చంద్రబాబు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వారి గుండెల్లో ఒకే ఒక్కడుగా నిలుస్తున్నారన్నారు. ఎటువంటి పక్షపాతం లేకుండా లబ్ధిదారులకు మేలు జరిగేలా వారి అభిప్రాయాలను కూడా స్వీకరించి పరిష్కరించేందుకు ఒక రోజంతా కార్యక్రమం ఉండేలా జన్మభూమి నిర్వహిస్తున్నామన్నారు. జోన్ 6లో కొత్తగా వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ, మానసిక వ్యాధిగ్రస్తులకు మొత్తంగా 920 పింఛన్లు మంజూరు చేశామన్నారు. ప్రజల సమస్యలపై వినతులు, సలహాలను స్వీకరించారు. ఉచిత హోమియో మందులు, అలోపతి, తదితర కౌంటర్లు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నాం ముఖ్యమంత్రి ప్రసంగం అందరూ వినేలా ఏర్పాట్లు చేశారు. వేపగుంట హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



వేపగుంట సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి

కార్యక్రమంలో జోన్ 6 ఇన్‌చార్జి జెడ్సీ చుక్కా సత్యనారాయణ, ఏఎంహెచ్‌వో కేవీ జ్యోతి, ఏసీపీ రామలింగేశ్వరరెడ్డి, టీపీఎస్.గోపన్న, హౌసింగ్ డీఈ జీవీ రమేష్, ఏఈ సూర్యారావు, ఏపీడీ బొజ్జ ప్రసాదరావు, ఏసీ డి.లక్ష్మి, ఏఎస్‌వో కేవీఎల్ఎన్.మూర్తి, టీడీపీ నాయకులు గంట్ల పెంటారావు, లెక్కల నాయుడు, మామిడి దుర్గాప్రసాద్, బాలాజీ రాము, దమర్‌సింగ్ శ్రీదేవి, తేలసరి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు లారీల రాకపోకలను నిలిపివేయాలి

ఎమ్మెల్యే బండారుకు అఖిలపక్ష పోరాట కమిటీ వినతి

పరవాడ, జనవరి 2: పరవాడ, పరిసర ప్రాంతాల నుంచి బొగ్గు లారీల రాకపోకలు సాగనివ్వకుండా నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష పోరాట కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కమిటీ ప్రతినిధులు మంగళవారం పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తిని కలిసి వినతిపత్రం అందజేశారు. హిందుజా పవర్ ప్లాంట్‌కు బొగ్గు లోడుతో వెళ్తున్న లారీల కారణంగా దుమ్ము, ధూళి ఎక్కువై కాలుష్యం వ్యాపిస్తోందని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తరుచూ ప్రమాదాల బారిన కూడా పడుతున్నారని వాపోయారు. అధిక లోడుతో లారీలు ప్రయాణించడం వల్ల రహదారులన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయని దీని వల్ల వాహనచోదకులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గు కాలుష్యం వలన ఇప్పటికే రహదారులను ఆనుకొని వున్న ప్రభుత్వ కార్యాలయాలతోపాటు చిల్లర దుకాణాలు మసిబారిపోయాయని తెలిపారు. దీని వల్ల వ్యాపారం సాగక వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని పరవాడ, పరిసర ప్రాంతాల గుండా బొగ్గు లారీల రాకపోకలు జరుగకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అఖిల పక్ష పోరాట కమిటీ కన్వీనర్ పి.మాణిక్యం, ప్రతినిధులు వైవీ నరసింహం, మోటూరి సన్యాసినాయుడు, సుందరపు అప్పారావు, కేఎస్‌ఏ రామయ్యానాయుడు, గనిశెట్టి సత్యనారాయణ, బొద్దపు చిన్నారావు, పైలా హరీశ్, వీవీ శ్రీనివాసరావు వున్నారు.



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న అఖిలపక్ష పోరాట కమిటీ నాయకులు

సంక్షిప్తం



చంద్రన్న బాండ్లను అందజేస్తున్న కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాస్

చంద్రన్న బీమా బాండ్ల పంపిణీ

లంకెలపాలెం, జనవరి 2: ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి నిరుపేదలకు అండగా నిలవడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రౌతు శ్రీనువాస్ అన్నారు. స్థానిక దేవుడమ్మ కల్యాణమండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అందజేశారు. ఆయన మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకంలో పరిసర గ్రామాల పరిధిలో సుమారు 2 వేల మందికి బాండ్లు వచ్చాయన్నారు. నిరుపేదలను అన్ని రకాలుగా ఆదుకోవాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈపథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొండా రమణ, తులసార శ్రీను, రౌతు మూర్తి, గుర్రం నాయుడు, దామురోతి అర్జున్, గుర్రం రాజు, అప్పికొండ నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న సంక్రాతి కానుకలు అందచేస్తున్న మోపాడ గంగరాజు

సంక్రాంతి కానుకల పంపిణీ

సబ్బవరం,రూరల్, జనవరి 2: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. పెదగొల్లలపాలెం గ్రామంలో మండల తూర్పుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మోపాడ గంగరాజు లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందచేశారు. సబ్బవరం మండల పరిధి వెదుళ్లనరవ గ్రామంలో టీడీపీ వార్డు మాజీ అధ్యక్షుడు మొల్లి ముత్యాలనాయుడు ప్రజలకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందచేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ టీడీపీ ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. పేదలందరూ చంద్రన్న సంక్రాంతి కానుకలతో ఆనందంగా పండుగ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అంధ బాలలకు టీ షర్ట్‌లు పంపిణీ

గోపాలపట్నం, జనవరి 2 : వేపగుంట సమీపంలోని చీమలాపల్లిలోని అంధుల పాఠశాలలోని విద్యార్థులకు విశాఖ నగర ద్విచక్రవాహన సంచార వర్తక సేవా సంఘం సభ్యులు టీషర్ట్‌లు అందజేశారు. సంఘం అధ్యక్షుడు బి.గంగాధర్, సభ్యులు అప్పారావు, దామోదర్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



పారదర్శకపాలన కోసమే జన్మభూమి-మన ఊరు

- 36వ వార్డులో ప్రారంభం
- ఎమ్మెల్యే గణబాబు, వుడా వీసీ హాజరు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

ఆర్పీపేట, జనవరి 2: ప్రజలకు నాణ్యమైన పారదర్శక పాలన అందించడం కోసం ప్రభుత్వం జన్మభూమి-మన ఊరు కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధి 36, 43 వార్డులకు చెందిన ప్రజలతో మంగళవారం కంచరపాలెం మెట్టు వద్ద నిర్వహించిన జన్మభూమి-మన ఊరు కార్యక్రమంలో గణబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకుని మరింత మెరుగైన పాలనను అందించడానికి జన్మభూమి కార్యక్రమాన్ని ఒక పండగలా ప్రభుత్వం చేపడుతున్నదన్నారు. పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు లబ్ధి పొందేవిధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఐదు రెట్లు పెంచి నెలానెలా ఒకటో తేదీనే లబ్ధిదారులకు అందించి భరోసా కల్పిస్తున్నదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పేదలకు ఇళ్ల పట్టాలను మంజూరు చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. గూడు లేని పేదలు ఉండకూడదనే ధృడసంకల్పంతో అర్హులకు ఇళ్లను నిర్మించి మంజూరు చేయడానికి చంద్రబాబు కృషిచేస్తున్నారని, వచ్చే నెలలో నూతన ఇళ్ల నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల పేరుతో పేదలకు అత్యాధునిక వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించి మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. స్థలం ఉండి ఇళ్లను కట్టుకునే పేదవారికి ప్రభుత్వం నుంచి రూ.2.5 లక్షలను సహాయంగా వందలాది మందికి అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారిగా పాల్గొన్న వడా వీసీ బసంత్ కుమార్ మాట్లాడుతూ విడతలవారీగా ప్రజా సమస్యలకు పరిష్కారం చూపి పేదరికం, ఆకలి, నిరంతర విద్యుత్ సరఫరా తదితర సమస్యలను అధిగమించడం జరుగుతుందన్నారు. అనంతరం గణబాబు చేతుల మీదుగా గర్భినులకు సీమంతం నిర్వహించి ప్రభుత్వం తరుపున పసుపు, కుంకుమలను అందజేశారు. నూతన రేషన్ కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసీ ఏడీసీ వర్మ, జోనల్ కమిషనర్ ఎస్.రమణమూర్తి, ఈఈ ఎస్.చిరంజీవి, విద్యుత్ శాఖ డీఈ రాంబాబులతో పాటు స్థానిక టీడీపీ నాయకులు శరగడం రాజశేఖర్, సర్వసిద్ధి ఉమామహేశ్వరావు, బి.రాజు రెడ్డి, యలమంచలి కనకేశ్వరావు, కాండ్రేగుల వెంకటేశ్వరరావు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'సంక్షేమం-సంతృప్తి'కి విశేష స్పందన



49వ వార్డు గ్రామసభలో పాల్గొన్న జీవీఎంసీ అధికారులు

మల్కాపురం/ సింధియా, జనవరి 2: పారిశ్రామిక ప్రాంతంలో జన్మభూమి కార్యక్రమాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ మేరకు 45 నుంచి 49 వార్డుల పరిధిలో గల అన్ని ప్రాంతాలలో స్క్రీన్‌లు కట్టి జన్మభూమి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన ప్రసంగాన్ని సభకు హాజరైన వారికి చూపించారు. తొలిరోజు సంక్షేమం సంతృప్తి అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనిపై ప్రజాభిప్రాయం సేకరించాలనే అంశంపై ముఖ్యమంత్రి చేసిన సూచనపై ప్రజల నుంచి విశేషమైన స్పందన లభించింది. పారిశ్రామిక ప్రాంతంలో అన్ని చోట్ల జరిగిన సభలకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ సభలకు హాజరైన అధికారులు ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం మరిన్ని వివరాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు, వార్డుల టీడీపీ అధ్యక్షులు, జన్మభూమి కమిటీ ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఏకేసీ కాలనీలో జీవీఎంసీ అధికారిణి ఏఈ(సివిల్) ఉషారాణి పర్యవేక్షణలో సభ నిర్వహించారు.

నేడు ఆర్పీపేటలో సదరం క్యాంప్

ఆర్పీపేట, జనవరి 2: జీవిఎంసీ 36వ వార్డు పరిధి కంచరపాలెం మెట్టు వద్ద గల ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో బుధవారం వికలాంగులకు ధ్రువీకరణ సర్టిఫికెట్లను మంజూరు చేయడానికి సదరం క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహించడానికి పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆదేశాలతో ఏర్పాట్లు చేసినట్టు 43వ వార్డు టీడీపీ అధ్యక్షుడు శరగడం రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ శిబిరంలో కేజీహెచ్ నుంచి వైద్య బృందం పాల్గొని వికలాంగులకు ధ్రువీకరణ సర్టిఫికెట్లు మంజూరు చేస్తారని తెలియజేశారు. పశ్చిమ నియోజక వర్గం పరిధిలో గల సదరం సర్టిఫికెట్లు పొందని వికలాంగులు హాజరై ధ్రువీకరణ పత్రాలను పొందాలని సూచించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం వరకు సదరం శిబిరం జరుగుతుందన్నారు. అర్హులందరూ వినియోగించుకోవాలని సూచించారు.

నగర మార్కెట్‌లోకి గుమ్మడికాయలు



జ్ఞానాపురం, జనవరి 2: నగర మార్కెట్‌లోకి గుమ్మడికాయలు వచ్చేశాయి. మంగళవారం అరకు పరిసర ప్రాంతాల నుంచి సుమారు అయిదు టన్నుల సరకు జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు దిగుమతి అయింది. వీటి ధర పది కిలోలు వంద రూపాయలుగా పలుకుతుంది. దీంతో చిల్లర వర్తకులు వీటిని జోరుగా కొనుగోలు చేశారు. వాస్తవానికి ఏడాది పొడవునా ఈ సరకు దిగుమతి అవుతుంది. సంక్రాంతి పండుగ సమీపించడంతో ముందుగా ఈ సరకును దిగుమతి చేసినట్టు వర్తకుడు ఆళ్ల రాజారావు తెలిపారు. ఇతర రోజుల్లో కేవలం హోటళ్ల నిర్వాహకులు, శుభకార్యాలు జరుపుకునే వారు మాత్రమే కొనుగోలు చేస్తుంటారు. దీనివల్ల కేవలం టన్ను సరకు మాత్రమే అవసరం పడుతున్నది. సంక్రాంతి పండుగ సమయాల్లో వీటి అమ్మకాలు జోరుగా సాగుతాయనే భావనతో అయిదు టన్నుల సరకును దిగుమతి చేశామని ఆయన తెలిపారు.



గోపాలపట్నం పాఠశాలలో సృజనవాణి కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న సంస్థ ప్రతినిధులు

సృజనవాణి సేవలు శ్లాఘనీయం

గోపాలపట్నం, జనవరి 2: సృజనవాణి సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు శ్లాఘనీయమని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రజనీదేవి అన్నారు. పాఠశాలలోని సృజనవాణి కేంద్రాన్ని మంగళవారం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రజనీదేవి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలు చేయించి విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న కార్యక్రమాల వలన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.

ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడానికి సేవాసంస్థలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సృజనవాణి ఆధ్వర్యంలో విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత వంటి పలు అంశాలపై నిరంతరం కృషిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



విద్యుత్ దీపాలతో అంకరించిన షాపింగ్‌మాల్‌లు

షాపింగ్‌మాల్‌లు కళకళ

గోపాలపట్నం,జనవరి 2: సంక్రాంతి పండుగ సమీపించడంతో గోపాలపట్నం ప్రధాన రహదారిలోని వ్యాపార సముదాయలకు పండుగ శోభ సంతరించకుంది. ఇప్పటికే ప్రధాన రహదారిలోని వ్యాపార సముదాయాలు విద్యుత్ దీపాలంకరణతో దేదీప్యమానంగా కాంతులీనుతున్నాయి. వ్యాపార సముదాయాలకు ఇప్పటికే కొనుగోలుదారుల తాకిడి పెరగడంతో ప్రధాన రహదారికి పండుగ కళ వచ్చింది.



కళాశాల విద్యార్థులకు యోగా శిక్షణ ఇస్తున్న గురు

షిప్‌యార్డు కళాశాలలో యోగా శిక్షణ

సింధియా, జనవరి 2 : జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో భాగంగా షిప్‌యార్డు జూనియర్ కళాశాలలో విద్యార్థులకు యోగా తరగతులు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మంగళవారం యోగా గురు అవిదేశ్‌చే విద్యార్థులకు యోగాలో మెలకువలపై నేర్పిన తరగతుల్లో ఆరోగ్య ఫలితాలను వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న వాతావరణ పరిస్థితులపై అవగాహనతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. జన్మభూమి-మావూరు కార్యక్రమాలు ఈ నెల 11 తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల్లో విద్యార్థులు, అధ్యాపకుల భాగస్వామ్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్టు వివరించారు.

గాజువాక
నియోజకవర్గం

క్యాలెండర్ ఆవిష్కరణ




పెదగంట్యాడ, జనవరి 2: ఉక్కు టీఎన్‌టీయూసీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను యూనియన్ నేతలు మంగళవారం ఆవిష్కరించారు. జయరాజ్, విశ్వారామ్మోహన్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరి ష్కరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పైడిరాజు, అప్పలరాజు, శంకర సాయిరామ్, మహాలక్ష్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు రికార్డు అమ్మకాలతో ఉద్యోగుల్లో ఉత్సాహం

ఆనందం వ్యక్తం చేస్తున్న అధికారులు, కార్మికులు

ఇదే ఊపుతో ముందుకు సాగుతామంటున్న సిబ్బంది

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 2: దేశీయ ఉక్కు పరిశ్రమల్లో నాణ్యమైన ఉక్కు ఉత్పత్తులకు మారుపేరుగా నిలిచిన విశాఖ స్టీల్‌ప్లాంట్ అనేక రికార్డులు నమోదు చేస్తూ ఉక్కురంగంలోనే దూసుకుపోతోంది. తాజాగా గత డిసెంబర్ నెలలో రూ.2046 కోట్ల విలువైన ఉక్కు అమ్మకాలు చేసి రికార్డు సాధించింది. అమ్మకాలలో రికార్డు సాధించడంతో ఉద్యోగులు మంచి జోష్‌లో ఉన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా ఒక్క నెలలో ఇంత మొత్తంలో అమ్మకాలు జరగడంతో ఉక్కు అధికారులు, కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇలా రికార్డు స్థాయిలో ఉక్కు ఉత్పత్తులు అమ్మకాలు జరిగేందుకు నాణ్యమైన ఉత్పత్తులే కారణమని ఉద్యోగులు పేర్కొంటున్నారు. మూడు మిలియన్ టన్నుల



ప్లాంట్‌లో ఉత్పత్తి జరుగుతున్న దృశ్యం

సామర్థ్యంతో ప్రారంభమైన విశాఖ స్టీల్ ప్లాంట్ నేడు 7.3మిలియన్ టన్నుల సామర్థ్యానికి చేరుకుంది. ఈసారి డిసెంబర్ నెలలో రూ.2046 కోట్ల ఉక్కు అమ్మకాలు చేసి విశాఖ స్టీల్‌ప్లాంట్ రికార్డు సాధించింది. ఇదే ఊపుతో ఉత్పత్తిని మరింత పెంచి అమ్మకాల్లో దేశ ఉక్కు పరిశ్రమల్లో టాప్‌గా నిలుస్తామని అధికారులు, ఉద్యోగులు పేర్కొంటున్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను సద్వినియోగం చేసుకుని, అధికారులు, కార్మికుల మధ్య సమన్వయంతో విధులు నిర్వహిస్తామని ఉద్యోగులు పేర్కొన్నారు. దేశీయ ఉక్కు రంగంలోనే అగ్రగామిగా నిలుస్తామని ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మరో రికార్డు కోసం ప్రయత్నిస్తాం



రికార్డు సాధించామన్న ఆనందంతో మరో రికార్డు సాధించాలనే ధ్యేయంతో ఎదురుచూస్తున్నాం. త్వరలోనే మరో రికార్డు సృష్టించాలని భావిస్తున్నాం. ఇందుకు తగిన విధంగా కష్టించి విధులు నిర్వహించి అధిక ఉత్పత్తి సాధిస్తాం. నాణ్యమైన ఉక్కు ఉత్పత్తుల వినియోగానికి ప్రజలు ముందుకు వస్తున్నారు. విశాఖ ఉక్కు నాణ్యతకు పేరు పొందింది.

టీఎస్‌వీ వరప్రసాద్,
యుటిలిటీస్ విభాగం ఉద్యోగి

ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతాం



ప్లాంట్ ప్రగతి కోసం నిత్యం కష్టపడి విధులు నిర్వహిస్తున్నాం. ఇప్పుడు రికార్డు స్థాయిలో అమ్మకాలు చేయడం ఆనందంగా ఉంది. భవిష్యత్‌లో రికార్డులను మరోసారి తిరగరాస్తాం. అధికారులు, ఉద్యోగుల సమష్టి కృషితోనే అధిక మొత్తంలో ఉత్పత్తి, అమ్మకం సాధ్యమయింది. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతాం.

కంచిపాటి సూర్యనారాయణ, డబ్ల్యూఆర్‌ఎం విభాగం ఉద్యోగి

సమష్టి కృషితోనే రికార్డు సాధ్యం



స్టీల్‌ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషితోనే రికార్డు స్థాయిలో ఉత్పత్తి, అమ్మకాలు సాధించగలిగాం. సీఎండీ పి.మధుసూదన్, ఇతర ఉన్నతాధికారులు అందించిన ప్రోత్సహం మరువలేనిది. అందరి సహకారంతో మరింత ముందుకు సాగుతాం. సమష్టిగా కృషి చేసి రికార్డులను తిరగరాస్తాం.

ఎం.రాజారావు, ఆర్ ఎస్ అండ్ ఆర్‌ఎస్ ఉద్యోగి

సంక్షిప్తం



దశమి కొండపై చెలరేగిన మంటలు

దశమికొండపై మంటలు

ఆందోళనలో పరిసరప్రాంత వాసులు

గాజువాకటౌన్, జనవరి 2: గాజువాక దశమికొండపై మంగళవారం సాయంత్రం మంటలు వ్యాపించాయి. దీంతో చుట్టుపక్కల ఇళ్లలోకి మంటలు వ్యాపించకుండా స్థానికులు జాగ్రత్తపడ్డారు. ఈక్రమంలో ఇళ్లవైపు మంటలు రాకుండా తుప్పలు తొలగించారు. బహిర్భూమికి వెళ్లినవ్యక్తులు కాల్చిన సిగరెట్టుపీకను పడేయడం వల్లే ఈమంటలు వ్యాపించిఉంటాయని పలువురు పేర్కొంటున్నారు. గాజువాక ప్రాంతంలో కొండలపై ఎప్పటికప్పుడు మంటలువ్యాపిస్తుంటాయని స్థానికులు చెబుతున్నారు. మంటలు వచ్చేసమయంలో చుట్టుపక్కల ఇళ్లవాసుల అప్రమత్తంగా ఉండడం వలన ఎటువంటి పెద్ద ప్రమాదం సంభవించలేదు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న బలిరెడ్డి నాగేశ్వరరావు

క్రికెట్ పోటీలు ప్రారంభం

అగనంపూడి, జనవరి 2: యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని టీడీపీ నాయకులు బలిరెడ్డి నాగేశ్వరావు అన్నారు. జీవీఎంసీ 56వవార్డు అగనంపూడి ఎర్రదిబ్బల ప్రాంగణంలో ఎవర్‌గ్రీన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2018 చాంపియన్‌షిప్ క్రికెట్ పోటీలను మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువకులు క్రీడల్లో మంచి ప్రావీణ్యం సంపాదించాలన్నారు. క్రీడల్లో రాణిస్తే మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. భవిష్యత్తులో అగనంపూడిలో అంతర్జాతీయ స్టేడియం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. యువకుల్లో స్నేహభావాలు పెంపొందే విధంగా క్రికెట్ పోటీలను ఏర్పాటు చేసిన ఎవర్‌గ్రీన్ యూత్ సభ్యులను ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ అధ్యక్షుడు దువ్వాడ రాంప్రసాద్, స్థానిక నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ, కడవల వెంకటరమణ, దొప్ప చినవెంకటరమణ, అండిబోయిన మంగరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుద్ధా మహలక్ష్మినాయుడు, ఎవర్‌గ్రీన్ యూత్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ రివైండింగ్ కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

ఆటోనగర్, జనవరి 2: పారిశ్రామిక ప్రాంత ఎలక్ట్రికల్ రివైండింగ్ వర్క్‌షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును కలిసి రివైండింగ్ విభాగంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే పల్లాకు పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. ఎన్నో ఏళ్లుగా ఎలక్ట్రికల్ వృత్తిని నమ్ముకుని ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ కుటుంబ భారాన్ని మోయలేకున్న పేద కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇప్పించి ఆదుకోవాలని కోరారు. అసోషియేషన్ సభ్యులు సభలు, సమావేశాలు నిర్వహించుకొనుటకు, సమస్యలను చర్చించుకొనుటకు అవసరమయిన సామాజిక భవనం నిర్మించుకునేందుకు స్థలం కేటాయించ వలసిందని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాగేంద్ర బాబు, కెఎస్ఎన్. సింగ్, శంకర్, నాగబాబు, విశ్వ నాధం తదితరులు ఉన్నారు.



ఎమెల్యేను కలిసిన ఎలక్ట్రికల్ రివైండింగ్ వర్క్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు



చంద్రన్న కానుకులను అందజేస్తున్న టీడీపీ నాయకులు నాగేశ్వరావు

సంక్షేమ పథకాల అమలులో టీడీపీ ఆదర్శం

పార్టీ నాయకుడు నాగేశ్వరరావు

అగనంపూడి, జనవరి 2: ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో టీడీపీ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని టీడీపీ వార్డు నాయకులు బలిరెడ్డి నాగేశ్వరావు అన్నారు. జీవీఎంసీ 56వ వార్డు అగనంపూడి డొంకాడలో మంగళవారంఏర్పాటు చేసిన సంక్రాంతి చంద్రన్న కానుకల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు ఆనందంగా చేసుకోవాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసరి త్రినాథ్, కడవల వెంకటరమణ, బలిరెడ్డి సత్యనారాయణ అండిబోయిన మంగరాజు, లోవరాజు, దొప్ప చినవెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ప్లాంట్ అభివృద్ధికి సహకారం అందిస్తాం

టీఎన్ఎస్‌డబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్‌బాబు

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 2: విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి టీడీపీ అనుబంధ కార్మిక యూనియన్ తెలుగునాడు స్టీల్ వర్కర్స్ యూనియన్ పూర్తి సహకారం అందిస్తుందని ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్‌బాబు స్టీల్ ప్లాంట్ ఈడీ (పీ అండ్ ఐఆర్) దేబాశిష్‌రేకు తెలిపారు. మంగళవారం ఈడీని కలిసి పలు విషయాలపై చర్చించారు. ఉక్కు ఉత్పత్తి గత రెండు నెలలుగా పెరిగిందని, ఈ ఉత్పత్తిని మరింత పెంచేందుకు కృషి చేయాలన్నారు. కార్మికులకు ప్రోత్సహాకాలు ఇవ్వాలని కోరారు. పలు సమస్యలపై ఈడీతో చర్చించారు. వీటిపై ఈడీ సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు.

కార్యక్రమంలో ఉప్పిలి రామకృష్ణ, నమ్మి సింహాద్రి, కొల్లి నాగేశ్వరరావు, బడే చిన్నారావు, వియ్యపు అప్పలనాయుడు, వర్రె అప్పారావు, కె.సత్యనారాయణ, గుమ్మడి నరేంద్రకుమార్, కన్నంరెడ్డి నూకరాజు, లోకేష్, చీపురుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఈడీ దేబాశిష్‌రేను కలిసిన టీఎన్ఎస్‌డబ్ల్యూయూ నేతలు

'జన్మభూమి కమిటీలో బీజేపీకి స్థానం కల్పించాలి'

గాజువాకటౌన్, జనవరి 2: జన్మభూమి కమిటీల్లో బీజేపీకి స్థానం కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. జన్మభూమి కమిటీల్లో స్థానం కల్పిస్తే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. గాజువాకలో బీజేపీ నాయకులకు స్థానం కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో గోలి శంకర్రావు, ఇంద్రసేనారెడ్డి, కృష్ణంరాజు, బాటా శ్రీను, శంకర్, ప్రేమకుమారి తదితరులు ఉన్నారు.

విశాఖ తూర్పు
నియోజకవర్గం

ఎంవీపీ కాలనీ - ఆరిలోవ - ఏయూ - ఆశీల్‌మెట్ట - బీచ్‌రోడ్ - పెదవాల్తేరు
మద్దిలపాలెం - విశాలాక్షినగర్ - వెంకోజీపాలెం - రామ్‌నగర్ - సిరిపురం

వీసీకి శుభాకాంక్షల వెల్లువ

ఎంవీపీకాలనీ,జనవరి 2: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావుకు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందించి అభినందించారు. దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి.కేశవరావు, రఘు విద్యాసంస్థల చైర్మన్ కలిదిండి రఘు తదితరులతో పాటు వర్సిటీ ఉద్యోగులు, అనుబంధ కళాశాలల ప్రతినిధులు, పరిశోధకులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

నేటితో ముగియనున్న డ్వాక్రాబజార్

ఎంవీపీకాలనీ,జనవరి 2: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న అఖిల భారత డ్వాక్రాబజార్ సరస్-2017 బుధవారంతో ముగుస్తుంది. గత నెల 22 నుంచి దేశం నలుమూలల నుంచి వచ్చిన స్వయం సహాయక బృందాలు తమ తమ ఉత్పత్తుల ప్రదర్శనతో నగర వాసులను ఆకట్టుకున్నాయి. మంగళవారం ఎగ్జిబిషన్ నగర వాసులతో కిటకిటలాడింది. సరస్ కళావేదికపై కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సినీ సంగీత విభావరి, శాస్త్రీయ నృత్యాలు, మిమిక్రీ తదితర కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

జన్మభూమిపై గ్రామాల్లో అవగాహన

భీమునిపట్నం, జనవరి 2: ప్రభుత్వం మంగళవారం నుంచి ప్రారంభించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంపై భీమిలి ప్రభుత్వ ఎస్‌వీఎల్‌ఎన్‌ఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు గొల్లలపాలెం, కృష్ణాకాలనీల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.గ్లోరిదయాకుమారి, లెక్చరర్లు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, అంగన్‌వాడీ టీచరు పీతల కొండమ్మ పాల్గొన్నారు.

అప్పన్న ఆలయంలో పౌర్ణమి ప్రదక్షిణలు


ఆలయ ప్రదక్షిణల్లో భక్తులు

సింహాచలం, జనవరి1: వరాహలక్ష్మీ నృసింహస్వామి ఆలయం చుట్టూ మంగళవారం పలువురు భక్తులు పౌర్ణమి ప్రదక్షిణలు చేశారు. వేకువజాము సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాత ఆరాధనల వేళ భక్తులను ఆలయ పౌర్ణమి ప్రదక్షిణలకు అనుమతించారు. ప్రదక్షిణల అనంతరం వేలాది మంది భక్తులు అప్పన్నస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

దేవదాయ,ధర్మాదాయ శాఖ ఆధీనంలో సప్త రుషీశ్వరాలయం

సాగర్‌నగర్, జనవరి 2: రుషికొండ సప్త రుషీశ్వరాలయాన్ని దేవదాయ,ధర్మాదాయ శాఖ మంగళవారం తమ ఆధీనంలోకి తీసుకుంది. ధూప, దీప నైవేద్యాలకు నోచుకోని ఈఆలయాన్ని సంకల సిద్ధి యోగి బాబ్జీ అభి వృద్ధిపరిచారని స్థానికులు తెలిపారు. రుషికొండ సర్వే నంబర్ 62/1, 62/2 లో మూడు ఎకరాల రెండు సెంట్ల భూమిలో వున్న ఆల యం, ప్రాంగణాన్ని ఆశాఖ ఆధీనంలోకి తీసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసింది. ఆలయంలో వున్న హుండీలకు సీల్ వేశారు.

యువజనోత్సవాలలో గాయత్రి విద్యార్థినుల ప్రతిభ

ఎంవీపీకాలనీ, జనవరి 2:ఎంవీపీకాలనీ గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రథమ సంవత్సరం బీఎస్సీ విద్యార్థినులు ఎన్‌ఎస్‌ఎస్ యువజనోత్సవాలలో ప్రతిభ చాటారు. జిల్లా స్థాయి యువజనోత్సవాలలో ప్రతిభ చాటి విశ్వవిద్యాలయం స్థాయి యువజనోత్సవంలో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. మంగళవారం ఆంధ్రవిశ్వవిద్యాలయం టీఎల్ఎన్ సభాహాలులో జరిగిన యువజనోత్సవంలో ఈ ముగ్గురూ ప్రతిభ చాటి మరోసారి బహుమతులందుకున్నారు. కళాశాల ఎన్ ఎస్ఎస్ పీవో పి. రోజా పర్యవేక్షణలో వీరు తమ ప్రతిభాపాటవాలను చాటి కళాశాల గౌరవాన్ని ఇనుమడింప చేశారు. ఈ సందర్భంగా వీరు 'ఆంధ్రజ్యోతి'తో తమ సంతోషాన్ని పంచుకున్నారు.


ముగ్గు వేస్తున్న పూర్ణిమాపాథక్

సంతోషంగా ఉంది



ముగ్గు వేయడం అంటే ఎంతో ఇష్టం. జిల్లా స్థాయి ఎన్‌ఎస్‌ఎస్ యువజనోత్సవంలో ఇష్టంగా రంగోళి పోటీలో పాల్గొన్నాను. ప్రథమబహుమతి లభించడంతోపాటు వర్సిటీ స్థాయిలో విశాఖ, విజయనగరం జిల్లాల విద్యార్థులతో పోటీపడే అవకాశం లభించింది.

మరోసారి అందంగా, ఆకర్షణీయంగా ముగ్గు వేశాను. మరోసారి ప్రథమ బహుమతి లభించింది. రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత కూడా లభించింది. నాకు చాలా సంతోషంగా ఉంది.

-పూర్ణిమాపాథక్

వయొలిన్‌లో ద్వితీయస్థానం వచ్చింది..



ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా స్థాయి యువజనోత్సవంలో నేను ఎంతో ఇష్టంతో నేర్చుకున్న వయొలిన్ ప్లే చేశాను.

ద్వితీయ స్థానం లభించింది. వర్సిటీ స్థాయి పోటీలో కూడా మరోసారి ద్వితీయ బహుమతి లభించింది.

ఇది నాకు మరింత స్ఫూర్తినిచ్చింది.

-ఎన్.శ్రీవలి

పాల్గొనడమే ఆనందం



జిల్లాస్థాయి ఎన్‌ఎస్‌ఎస్ యువజనోత్సవాలలో పాల్గొనడమే ఆనందమనిపించింది. సోలో సింగింగ్ పోటీలో పాల్గొన్నాను. వెన్నెల, వెన్నెల అనే లలిత గీతం పాడాను.

ప్రథమ బహుమతి లభించింది. వర్సిటీ స్థాయి యువజనోత్సవంలో పాల్గొనే అవకాశం వచ్చింది. ఏయూలో వర్సిటీ స్థాయిలో మరోసారి సోలో సింగింగ్‌లో ప్రథమ బహుమతి లభించింది. రాష్ట్ర స్థాయి యువజనోత్సవంలో పాల్గొనే అవకాశం వ చ్చింది. అక్కడ కూడా ప్రథమబహుమతి తెచ్చుకునేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తాను.

-కె.యామినీ శ్రావ్య

భక్తి,శ్రద్ధలతో గంగమ్మ తల్లి ఉత్సవం

భీమునిపట్నం, జనవరి 2: ఎగువపేట గ్రామాభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి ఉత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. మత్స్యకారుల ఆరాధ్యదేవత పోలమాంబ అమ్మవారి సతకంపట్టు వద్ద పూజలు చేసి మత్స్యకార మహిళలు పసుపు, కుంకుమ, పాలు కలిపిన మిశ్రమంతో కూడిన కలశాలతో ఊరేగింపు చేశారు. ఆ సంఘం అధ్యక్షుడు గంటా నూకరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్సింగరావు, కార్యదర్శి వాసుపల్లి కొండబాబు, గ్రామపెద్ద వాసుపల్లి గరగయ్య ఆధ్వర్యంలో ఈ ఉత్సవం జరిగింది. సన్నాయిమేళాలతో కలశాలను మహిళలు తోడ్కొని పట్టణ పురవీధుల మీదుగా తీరంలో వున్న పోలమాంబ ఆలయానికి చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు చేసిన తర్వాత సముద్రంలో కలశాదిషేకం చేశారు. సునామీ, హుద్‌హుద్ లాంటి ప్రకృతి విపత్తులతో తమ బతుకులకు ఏ విధమైన విఘాతం ఏర్పడకుండా సముద్రంలో మత్స్యసంపద అధికంగా ఉత్పత్తిజరిగి, వేటకు వెళ్లిన ప్రతి మత్స్యకారుడికి వలనిండా వేట సంపదతో తీరంచేరేలా దయచూపువమ్మ...గంగమ్మ తల్లి అని వేడుకున్నారు. కార్యక్రమంలో మత్స్యకార నాయకులు వాసుపల్లి గరగయ్య, మారుపల్లి అప్పన్న, మూగి నూకరాజు, వాసుపల్లి చిట్టిబాబు, గంటా ఎల్లయ్య, అల్లిపిల్లి అప్పన్న, అల్లిపిల్లి గురువులు, పుక్కళ్ల అమ్మోరు, వాసుపల్లి మహేష్, శీరం గురుమూర్తి, చింతకాయల రాజు, పుక్కళ్ల అమర్, వాసుపల్లి కొండ, కారి రాము, వాసుపల్లి ఎల్లాజీ, మత్స్యకార మహిళలు పాల్గొన్నారు.


కలశాలతో ఊరేగింపుగా బయలుదేరిన మత్స్యకార మహిళలు

గ్రామకంఠంపై హక్కులను పునరుద్ధరించాలి

సింహాచలం, జనవరి2: పంచగ్రామాలలో ఒకటైన అడివివరం గ్రామ ప్రజలకు గ్రామకంఠంపై గతంలో మాదిరిగా హక్కులను పునరుద్ధరించాలని కోరుతూ విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు పార్టీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ సారథ్యంలో నేతలు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. గ్రామకంఠంపై దేవస్థానానికి రెవెన్యూ అధికారులు పట్టా ఇవ్వడంతో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్‌కు వివరించామని నేతలు తెలిపారు. సమస్య పట్ల కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలో ఉన్నతాధికారులతో కూడిన కమిటీని నియమించి సమస్య పరిష్కారానికి చొరవచూపుతామని హామీ ఇచ్చారని నేతలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీడీపీ 72వ వార్డు అధ్యక్షుడు పి.వి. నరసింహం, నగర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి లండ శ్రీను తదితరులు ఉన్నారు.

దక్షిణ మండల క్రికెట్ పోటీలకు గీతం జట్టు ఎంపిక

సాగర్‌నగర్, జనవరి 2: దక్షిణాది రాష్ట్రాలలోని విశ్వవిద్యాలయాలకు 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న దక్షిణ మండల అంతర విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలలో పాల్గొనే గీతం జట్టును ఎంపిక చేసినట్లు గీతం స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు.

ఎం.అయాష్, బిచంద్రశేఖర్, పి.రోహిత్ వికాస్, పి.గణేష్, వి.హిమాంశురావు, డీఎస్‌వి న్‌కళ్యాణ్, ఎం.ఎన్‌నేతాజీరెడ్డి, కె.అభిజీత్, ఎస్‌విఎస్ గంగాధర్, పి.విజయసాగర్, ఆర్.కె. గుణచంద్ర, డి.సోమిందర్‌రెడ్డి, ఎన్.డి.కుమార్ రెడ్డి, పి.నవీన్‌కుమార్, జి.బి.శాయి ప్రసాంత్‌లు జట్టుసభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

ఘనంగా పౌర్ణమి పూజలు

» భక్తులతో పోటెత్తిన ఆలయాలు
» వైభవంగా వ్రతాలు, హోమాలు

వన్‌టౌన్, జనవరి 2: విశాఖ పాతనగరంలోని పలు ఆలయాల్లో మంగళవారం పౌర్ణమి పూజలు వైభవంగా జరిగాయి. ఇసుకకొండ రమా సహిత సత్యనారాయణ స్వామివారి దేవస్థానం, కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం, పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానం, మెయిన్‌రోడ్డు ఆంజనేయస్వామివారి దేవస్థానాల్లో పౌర్ణమి పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ పూజల్లో పాల్గొన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆయా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఘనంగా చండీయాగం

పూర్ణామార్కెట్‌లోని శ్రీదుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా చండీయాగాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు జరిపారు.

ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో..

వన్‌టౌన్‌లోని శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో పౌర్ణమి పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీచక్రనవవర్ణార్చన లక్ష్మీహోమాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా జరిపారు. అలాగే ఆలయంలో అమ్మవారికి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో పంచామృతాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈవో ఎస్.జ్యోతిమాధవి అన్ని ఏర్పాట్లు చేశారు.

ఇసుకకొండపై..

ఇసుకకొండ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో మంగళవారం పౌర్ణమి పూజలు ఘనంగా జరిగాయి.

విద్యుత్ సరఫరాలో అంతరాయం... సరఫరాలో లోపాలు...సమస్యలకు చేయాల్సిన ఫోన్ నంబర్
టోల్ ఫ్రీ : 18004255333

విశాఖ దక్షిణం నియోజకవర్గం

వన్‌టౌన్ - జగదాంబ సెంటర్ - జ్ఞానాపురం - డాబాగార్డెన్స్
అల్లిపురం - పూర్ణామార్కెట్ - మహారాణిపేట

ఘనంగా సీమంతాలు

వన్‌టౌన్, జనవరి 2: వన్‌టౌన్‌లోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మంగళవారం గర్భిణులకు సీమంతాలు ఘనంగా చేశారు. ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి వారికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి పాల్గొన్నారు.



హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

పూడికతో నిండిన డ్రైనేజీలు

దొండపర్తి దరి భాగ్యవారి వీధి వెనుక ఉన్న డ్రైనేజీ పూడికతో నిండిపోయింది. అనేక వీధుల డ్రైనేజీల నుంచి వచ్చిన మురుగు ఇందులో కలుస్తుంది. ఈ డ్రైనేజీలోకి వచ్చిన మురుగు ఎప్పటికప్పుడు సాఫీగా దిగువకు పోయేందుకు వీలులేకుండా పూడిక చేరడం వల్ల అది నిలిచి ఉంటుంది. నెలల తరబడి ఇలా మురుగు నిలిచి ఉండడం వల్ల దీని నుంచి విపరీతమైన దుర్వాసన వెలువడుతున్నది. దోమలు విపరీతంగా వృద్ధి చెంది స్థానికులు దోమకాట్లకు గురవుతున్నారు. దీనిపై జీవీఎంసీ ప్రజారోగ్య శాఖ అధికారులకు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశాం. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- వై.శైలజ, దొండపర్తి

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

దడపుట్టించే జంక్షన్

- **డాబాగార్డెన్స్, సరస్వతి థియేటర్ జంక్షన్లలో పని చేయని ట్రాఫిక్ సిగ్నల్స్**
- **వాహనచోదకులకు తప్పని అవస్థలు**



పని చేయని సిగ్నల్ లైట్లు



పాత సరస్వతి థియేటర్ జంక్షన్ వద్ద ఇష్టానుసారంగా వెళుతున్న వాహనాలు

డాబాగార్డెన్స్, డిసెంబర్ 2: జీవీఎంసీ పరిధి 27వ వార్డులోని డాబాగార్డెన్స్, పాత సరస్వతి థియేటర్ జంక్షన్ల మీదుగా నిత్యం వేలాది మంది వాహనచోదకులు, పాదచారులు రాకపోకలు సాగిస్తుంటారు. ఎంతో రద్దీగా ఉండే డాబాగార్డెన్స్ జంక్షన్‌లో ట్రాఫిక్ పోలీసులు కనిపించరు. దీంతో వాహనచోదకులు నాలుగువైపులా ఇష్టానుసారంగా వెళుతుంటారు. దీని వలన తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. డాబాగార్డెన్స్ జంక్షన్ దాటే సమయంలో వాహనదారులు, పాదచారులు తికమకపడుతున్నారు. పాత సరస్వతి థియేటర్ జంక్షన్ కూడా ఇదే మాదిరిగా తయారైంది. అసలు సిగ్నల్ లైట్లు పనిచేయడం లేదు. దీంతో రాత్రి వేళల్లో ఈ జంక్షన్ల మీదుగా ప్రయాణాలు సాగించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటుగా లీలామహల్ థియేటర్‌కు వెళ్లే వాహనాలు, జగదాంబ సెంటర్‌కు వెళ్లేవారు నిత్యం వేలాది సంఖ్యలో ఉంటారు. మరోవైపు ఎల్ఐసీ బిల్డింగ్‌కు వెళ్లే వాహనాలతో నిత్యం రద్దీ నెలకొంటుంది. ఈ రెండు ముఖ్యమైన జంక్షన్లలో ట్రాఫిక్ పోలీసులను నియమించడంతో పాటు ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేసేలా చూడాలని వాహనచోదకులు కోరుతున్నారు.

పని చేయని ట్రాఫిక్ సిగ్నల్స్

డాబాగార్డెన్స్ జంక్షన్‌లో ఏ మాత్రం ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయడం లేదు. రాత్రి వేళలో ఇటుగా వెళ్లే సమయంలో నాలుగు వైపులా గమనించి వెళ్లాల్సి వస్తోంది. ట్రాఫిక్ పోలీసులు లేకపోవడం, సిగ్నల్స్ పనిచేయకపోవడంతో ఎవరి ఇష్టమొచ్చినట్టు వారు రాకపోకలు సాగిస్తున్నారు.

- విక్రమ్, వాహనదారుడు



ట్రాఫిక్ నియంత్రణ లేదు

పాత సరస్వతి థియేటర్ జంక్షన్‌లో సిగ్నల్ వ్యవస్థ పనిచేయడం లేదు. నాలుగువైపులా రాకపోకలు సాగించే ఇంతటి రద్దీ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణ లేకుండాపోయింది. నాలుగు వైపులా వాహనాలు వేగంగా వస్తుండడంతో ఎలా వెళ్లాలో అర్థంకావడం లేదు.

- రమణరావు, వాహనదారుడు





ఎంపీ హరిబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆళ్ల కూర్మారావు

ఎంపీ హరిబాబుకు శుభాకాంక్షలు

జ్ఞానాపురం, జనవరి 2: విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబుకు శ్రీ కైలాస్ కనస్ట్రక్షన్స్ అధినేత, జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ వ్యాపారి ఆళ్ల కూర్మారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం, 2018 డైరీని అందజేశారు. కూర్మారావుతో పాటు కొంత మంది వర్తకులు ఉన్నారు.

రైల్వే హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అల్లిపురం, జనవరి 2: రైల్వే స్టేషన్ సమీపాన ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల (రైల్వే హైస్కూల్) 1983-84 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు మంగళవారం స్కూల్ ఆవరణలో సమావేశమయ్యారు. ఆత్మీయంగా పలకరించుకున్నారు. పాఠశాల అభివృద్ధికి సాయమందించాలని నిర్ణయించుకున్నారు.

దీక్ష చేస్తున్న శ్రావణి నుంచి వివరాల సేకరణ

- **విచారణ జరిపిన ఎస్ఐ**

దొండపర్తి, జనవరి 2: రైల్వే న్యూకాలనీలో అత్తవారింట్లో దీక్ష చేస్తున్న శ్రావణిని ఫోర్త్ టౌన్ ఎస్ఐ కె.సురేష్ మంగళవారం కలిసి విచారణ జరిపారు. చుట్టుపక్కల వారి నుంచి కూడా వివరాలు సేకరించారు. తన భర్త ఎం.వెంకటేశ్వరరావు ఇంటి నుంచి బయటకు గెంటేశారని గత నెల 21వ తేదీ నుంచి ఆమె తన అత్తవారింట్లో దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆమె ఎక్కడికి వెళ్లకుండా ఆ ఇంట్లోనే ఉన్నారు. టిఫిన్, భోజనం బయట నుంచే రప్పించుకుని తింటున్నట్టు ఆమె చెప్పారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

ఎమ్మెల్యే వాసుపల్లికి శుభాకాంక్షలు

జ్ఞానాపురం, జనవరి 2: ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు జ్ఞానాపురం హోల్ సేల్ కూరగాయల మార్కెట్ వర్తక సంక్షేమ సంఘ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఉదయం వీరంతా ఆయనను కలిసి పుష్పగుచ్చాలు, స్వీట్లు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కోరుబిల్లి ప్రసాద్, విల్లూరి పరమేశ్వరరావు, కొణతాల వీర్రాజు తదితరులున్నారు. 30వ వార్డు తరపున టీడీపీ నాయకులు నాగమంత్రి ఝాన్సీరాణి, లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు ప్రసాదరావు, జీవీఎంసీ నీటి సరఫరా విభాగం సహాయక ఇంజనీర్ వాసుపల్లి సత్యనారాయణ ఉన్నారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న హోల్‌సేల్ వర్తక సంఘ ప్రతినిధులు



అవార్డు అందుకుంటున్న డాక్టర్ వినయ

డాక్టర్ వినయకు అవార్డు ప్రదానం

మహారాణిపేట, జనవరి 2: ఆంధ్ర వైద్యకళాశాల ఎనస్థీషియా విభాగం వైద్యురాలు డాక్టర్ జి.వినయకు డాక్టర్ డి.పార్వతి, గోపాల్‌రావు మెమోరియల్ గోల్డ్ మెడల్ అవార్డు లభించింది. ఆంధ్ర వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ సుధాకర్ ఈ అవార్డును ఆమెకు అందజేశారు. ఎనస్థీషియాలజీ విభాగంలో అత్యధిక మార్కులు సాధించినందుకు ఆమెకు ఈ అవార్డు వచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తుది శ్వాస వరకూ మత్స్యకారులకు సేవ

- **దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుపల్లి

ఆశీల్‌మెట్ట, జనవరి 2: ప్రాణం ఉన్నంత వరకు మత్స్యకారులకు సేవ చేస్తానని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ ఎదురు గాంధీ విగ్రహం వద్ద మత్స్యకారుల రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ గత ఏడాది నవంబరు 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేరుస్తానని ప్రకటించారని తెలిపారు. ఈ విషయమై తాను రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రతో కూడా చర్చించానని చెప్పారు. తమ పార్టీ నాయకులు మాట ఇచ్చారని పేర్కొన్నారు. ఆ మాట ప్రకారం మత్స్యకారులకు న్యాయం జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. వీటిపై మంత్రి గంటా శ్రీనివాసరావుతో కూడా చర్చించానని, బుధవారం ఉదయం మంత్రి గంటా శిబిరానికి రానున్నారని చెప్పారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి కన్వీనర్ మూగి శ్రీరామ్మూర్తి కోరారు. అనంతరం పీసీ అప్పారావు మాట్లాడుతూ తాము చేస్తున్న న్యాయ పోరాటానికి అనేక మంది మద్దతు తెలుపుతున్నారన్నారు. కార్యక్రమంలో కోట నేతాజీ, బుద్ధా నీలకంఠం, తెప్పల శాంతారాం, పి.రాజశేఖర్ పాల్గొన్నారు.

పైడిమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు

జ్ఞానాపురం, జనవరి 2: స్థానిక ఎంఎస్ఎం కాలనీలోని పైడిమాంబ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అర్చనలు, అభిషేకాలు జరిపారు. ప్రసాద వితరణ చేశారు. అలాగే ఆర్‌పీ పేట దోబీఘాట్ కాలనీల్లోని అమ్మవార్లకు ఇదే రీతిలో పూజలు, అభిషేకాలు జరిపారు. మంగళవారం అమ్మవారికి ప్రీతికరమైనరోజు కావడంతో పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విశాఖ ఉత్తరం నియోజకవర్గం

అక్కయ్యపాలెం - కంచరపాలెం - సీతమ్మధార - మద్దిలపాలెం - రైల్వే న్యూ కాలనీ - సీతంపేట - తాటిచెట్లపాలెం - మురళీనగర్ - మాధవధార

పింఛన్ల పంపిణీ

తాటిచెట్లపాలెం, జనవరి 2 : నగర పరిధి 34వ వార్డు వాసుదేవనగర్ కమ్యూనిటీ హాలులో మంగళవారం వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. జీవీఎంసీ టాక్స్ కలెక్టర్ ఆర్.సి.డబ్ల్యు. జాన్, నాగరాజు, గొలగాని సౌజన్య పాల్గొన్నారు.



పింఛను రాజకీయం

- 1వ తేదీన కాదు.. 3న రావాలంటూ అధికారుల ఆదేశం
- సభా కార్యక్రమానికి జనం కోసం ఇదో వ్యూహం
- బీజేపీ స్థానిక నేతల ఒత్తిడికి తలొగ్గిన యూసీడీ సిబ్బంది
- అధికారుల తీరుపై పింఛనుదారుల అసంతృప్తి



యూసీడీ సిబ్బందిని నిలదీస్తున్న పింఛనుదారులు

మురళీనగర్, జనవరి 2 : కొందరు నేతల అత్యుత్సాహం, అధికారుల అస్పష్ట విధానాల వల్ల పింఛనుదారులు ఇబ్బందులు పడుతున్నారు. జీవీఎంసీ 38వ వార్డుకు చెందిన కొందరు వికలాంగులు సోమవారం పింఛన్ కోసం రాగా, వారికి 3వ తేదీన పింఛన్ ఇస్తామంటూ యూసీడీ సిబ్బంది తెలిపారు. దీంతో ప్రతి నెలా 1వ తేదీన ఇచ్చే పింఛన్ ఈ నెల ఎందుకు ఆలస్యంగా ఇస్తున్నారని పింఛనుదారులు అడిగినా పట్టించుకునే నాథుడే లేదు. ఈ నేపథ్యంలో విషయాన్ని స్థానిక విలేఖరులకు పింఛనుదారులు తెలిపారు. ఈ విషయమై యూసీడీ సిబ్బందిని ఆరా తీయగా బీజేపీ స్థానిక నేతలు పింఛను 1వ తేదీన కాకుండా 3వ తేదీన ఇమ్మంటున్నారని, అందువల్లే రెండు రోజులు ఆలస్యంగా ఇవ్వనున్నట్టు తెలిపారు. పింఛన్లను 3వ తేదీన అందజేస్తే ఆ రోజు స్థానికంగా నిర్వహించనున్న కార్యక్రమానికి జనం నిండుగా ఉంటారనే ఉద్దేశంతో బీజేపీ నేతలు ఈ విధంగా అధికారులపై ఒత్తిడి చేసినట్టు తెలిసింది. అయితే, ఆ రోజు నిర్వహించనున్న కార్యక్రమానికి విధిగా రమ్మంటూ వస్తామని, కానీ పింఛన్లతో ముడిపెట్టడం ఏమిటని పింఛనుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ఎంతో దూరం నుంచి పింఛన్ కోసం వస్తామని, ఈ విధంగా పింఛన్ ఆపడం తగదని అంటున్నారు.

కాగా, విషయం బయటకు పొక్కడంతో అధికారులు స్పందించి వికలాంగులకు యథావిధిగా 1వ తేదీన పింఛన్లు అందజేశారు. అయితే, తమ రాజకీయ ప్రయోజనాల కోసం తమను ఈ విధంగా ఇబ్బందికి గురి చేయడం తగదని పింఛనుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఆరు బయటే పింఛన్ల పంపిణీ

జీవీఎంసీకి చెందిన స్థానిక సామాజిక భవనాన్ని కొందరు పెద్దలు తమ ఆధీనంలోకి తీసుకుని ఇష్టానుసారంగా ఉపయోగిస్తుండడంతో పింఛన్ల పంపిణీకి సరైన స్థలం లేకుండా పోతున్నది. దీంతో ఆరు బయటే పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. సామాజిక నిర్వహణ బాధ్యతను యూసీడీ అధికారులు పూర్తిగా విస్మరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం పింఛన్లు ఇచ్చే సమయంలోనైనా సామాజిక భవనాలను వినియోగించాలని పలువురు కోరుతున్నారు.

పదో రోజుకు చేరిన మహిళల నిరసన

కంచరపాలెం, జనవరి 2: స్థానిక ఇందిరానగర్-5లో మద్యం దుకాణం ఏర్పాటును వ్యతిరేకిస్తూ మహిళలు చేపట్టిన నిరసన మంగళవారానికి పదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా మహిళలంతా చెవిలో పువ్వులు పెట్టుకుని అధికారులు, ప్రభుత్వం తీరును నిరసన తెలిపారు. మద్యం దుకాణం ఏర్పాటును ప్రభుత్వంతక్షణమే విరమించాలని డిమాండ్ చేశారు. తమ ఆవేదన ఎవరూ అర్థం చేసుకోకపోవడం అన్యాయం అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తమ గోడు వినాలని కోరారు. మహిళలకు పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ మద్దతు తెలిపి అభినందనలు తెలియజేశారు.



చెవిలో పువ్వులను పెట్టుకుని నిరసన తెలుపుతున్న మహిళలు

సమస్యల పరిష్కారానికికే జన్మభూమి-మావూరు



పాల్గొన్న మహిళలు

తాటిచెట్లపాలెం : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్న జీవీఎంసీ అదనపు కమిషనర్ (జనరల్) జీవీవీఎస్ మూర్తి అన్నారు. మంగళవారం కైలాసపురం డీఎల్‌బీ గ్రౌండ్స్‌లో జన్మభూమి కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో 34, 35 శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శివకుమార్, సీతారాం బీజేపీ 34వ వార్డు అధ్యక్షుడు కొప్పిశెట్టి శంకరరావు, నేతలు గొలగాని సౌజన్య, సి.వోలు దీప, వరలక్ష్మి, పలువురు అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413



రక్షణ లేని విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్

పొంచివున్న ప్రమాదం

మురళీనగర్ : సెక్టర్ -9 వైశాఖీ స్పోర్ట్స్ పార్కు ఆనుకుని రహదారిలో విద్యుత్ ఫ్యూజ్ బాక్స్ రక్షణ ఏర్పాట్లు లేకుండా ఉంది. ఈ రహదారి నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో అనేక మంది నిత్యం వాకింగ్ చేస్తుంటారు. పార్కు కావడంతో చిన్నారులు ఆటలు ఆడుకుంటారు. అటువంటి సమయంలో అటుగా వెళితే తెరుచుకున్న ఫ్యూజ్ బాక్సుతో ప్రమాదం జరిగే అవకాశం ఉంది.ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణకల్పించాల్సిన ఈపీడీసీఎల్ అధికారులు తమకు పట్టనట్టు ఉండడంతో ఇటువంటివి అనేక వార్డుల్లో దర్శనమిస్తున్నాయి. అటువంటి వాటిని గుర్తించి వాటికి రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన



విశాఖపట్నం, జనవరి 2: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అష్టదళాలు కలిగిన 108 స్వర్ణ పుష్పాలతో పూజ నిర్వహించారు. ఈ పూజలో ఆరుగురు ఉభయదాతలు పాల్గొన్నారు.

మహిళకు గాయాలు

తాటిచెట్లపాలెం, జనవరి 2 : సంజీవయ్యకాలనీలో మంగళవారం ఉదయం ఆటో ప్రమాదంలో మహిళకు గాయాలయ్యాయి. గాయపడిన కృష్ణవేణి అనే మహిళను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



ఎంపీ హరిబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆళ్ల కూర్మారావు

ఎంపీ హరిబాబుకు శుభాకాంక్షలు

విశాఖపట్నం : విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబుకు శ్రీ కైలాస్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత, జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ వ్యాపారి ఆళ్ల కూర్మారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం, 2018 డైరీని అందజేశారు. కూర్మారావుతో పాటు కొంత మంది వర్తకులు ఉన్నారు.

రోడ్డుపైనే వాహనాల మరమ్మతులు

- స్థానికులకు తప్పని ఇబ్బందులు

అక్కయ్యపాలెం, డిసెంబర్ 2 : ముస్లిం తాటిచెట్లపాలెంలోని సర్వీసు రోడ్డులో ఆటోలు, స్కూటర్లు, బైక్‌లకు మరమ్మతులు చేయడం వలన తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ రకాల వాహనాలకు మెకానిక్‌లు రోడ్డుపైనే రిపేర్లు చేయడంతో నడవలేకపోతున్నామంటున్నారు. నిత్యం ఈ రోడ్డులో రాకపోకలు సాగించలేక అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. రోడ్డుపై అడ్డంగా వాహనాలు నిలిపివేసి మరమ్మతులు చేయడంతో వాటిని తప్పించుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని చెబుతున్నారు. వీరికి పలుమార్లు చెప్పినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొంటున్నారు. అలాగే రోడ్డుపై వాహనాలకు రిపేర్లు చేయకుండా అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నగర మార్కెట్‌లోకి గుమ్మడికాయలు



విశాఖపట్నం, జనవరి 2: నగర మార్కెట్‌లోకి గుమ్మడికాయలు వచ్చేశాయి. మంగళవారం అరకు పరిసర ప్రాంతాల నుంచి సుమారు అయిదు టన్నుల సరకు జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు దిగుమతి అయింది. వీటి ధర పది కిలోలు వంద రూపాయలుగా పలుకుతుంది. దీంతో చిల్లర వర్తకులు వీటిని జోరుగా కొనుగోలు చేశారు. వాస్తవానికి ఏడాది పొడవునా ఈ సరకు దిగుమతి అవుతుంది. సంక్రాంతి పండుగ సమీపించడంతో ముందుగా ఈ సరకును దిగుమతి చేసినట్టు వర్తకుడు ఆళ్ల రాజారావు తెలిపారు. ఇతర రోజుల్లో కేవలం హోటళ్ల నిర్వాహకులు, శుభకార్యాలు జరుపుకునే వారు మాత్రమే కొనుగోలు చేస్తుంటారు.